ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

11-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 11 పేజీలు: 12 వెల: 8.00

పార్లమెంటు ఉభయసభలు నిరవధిక వాయిదా 2లో

తిరుమలలో ఓ మఠం అక్రమ నిర్మాణాలపై విచారణ! 3లో

# ఎన్నికలకు ముందే సిఎఎ అమలుచేస్తాం: అమిత్‌షా



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పౌరసత్వ సవరణ చట్టంను ఈ ఏడాది జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందే అమలు చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తెలిపారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటిమికి 400 సీట్లు వస్తాయిని కేంద్ర మంత్రి అమిత్‌షా అన్నారు. సిఎఎను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ప్రధాని మోడీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమి మూడోసారి అధికారం లోకి వస్తుందని బిజెపి అగ్రనేత, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ధీమా వ్యక్తంచేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందే పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. మన ముస్లిం సోదరుల్ని సిఎఎకి వ్యతిరేకంగా తప్పుదోవ పట్టిస్తున్నారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్థాన్‌లో హింసను ఎదుర్కొని భారత్‌కు వచ్చిన వారికి పౌరసత్వం ఇవ్వడమే సిఎఎ ఉద్దేశం. ఏ ఒక్కరి భారత పౌరసత్వాన్ని లాక్కోవడం కోసం కాదు'అని ఈటీ నౌ గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో అమత్‌షా స్పష్టం చేశారు. సిఎఎ అమలుకు ముందు దానికి సంబంధించిన నిబంధనలను జారీ చేస్తామన్నారు. ఇక, లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి 370 సీట్లు గెలుచుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తంచేశారు. మే ఆర్టికల్ 370ని రద్దు చేశాం. అందుకే దేశ ప్రజలు బిజెపి 370 సీట్లు.. మొత్తంగా ఎన్డీయేకు 400సీట్లు ఇచ్చి ఆశీర్వదిస్తారని నమ్ముతున్నాను' అని అమిత్‌షా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో గ్లోబల్ బిజినెస్ సమ్మిట్ 2024లో ఈ మేరకు మాట్లాడారు. రాష్ట్రీయ లోక్‌దళ్, శిరోమణి ఆకాలీదళ్ వంటి ప్రాంతీయ పార్టీలు ఏన్డీయేలో చేరతాయా? అని ప్రశ్నించగా..'మేం ఫ్యామిలీ ప్లానింగ్‌ను నమ్ముతాం. కానీ రాజకీయాల్లో కాదు' అని సమాధానమిచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి కూడా అమిత్‌షా స్పందించారు. 1947లో దేశ విభజనకు కారణమైన ఆపార్టీ నేతకు ఈ తరహా యాత్రతో ముందుకు వెళ్లే అర్హతలేదని విమర్శించారు.

## సవాళ్లను ఛేదించి.. అభివృద్ధిని సాధించి..



### సాహస నిర్ణయాలతో సాగిన 17వ లోక్‌సభ

### 18వ లోక్‌సభలోనూ మరిన్ని కీలక నిర్ణయాలు

### బడ్జెట్ సమావేశాల చివరిరోజు ప్రధాని మోడీ ప్రసంగం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పదేళ్లపాలనలో ఎన్నో సవాళ్లు ఎదురయినా ప్రజాభీష్టమైన పాలన అందించామని, గడచిన ఐదేళ్లలో అద్భుత ఫలితాలు సాధించామని కరోనా వంటి అనేక ఆటంకాలు వచ్చినా దేశంలో అభివృద్ధి మాత్రం ఆగలేదని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 17వ లోక్‌సభ బడ్జెట్‌సమావేశాల చివరిరోజున మోడీ కీలక ఉపన్యాసం చేసారు. ట్రిపుల్ తలాక్, అధికరణం 370 రద్దు వంటి అతిపెద్ద సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోగలిగామని గుర్తుచేసారు. 17వ లోక్‌సభలో తమ ప్రభుత్వం ఈ ఐదేళ్లలో సంస్కరించు, పనితనం పెంచు, పరివర్తనం చూపించు అన్న మూడు సూత్రాల ఆధారంగానే నడిచిందని అనేక సంస్కరణలు చేసామని, ఎన్నో గేమ్‌ఛేంజర్స్ వంటి నిర్ణయాలు అమలుచేసామని మోడీ అన్నారు. 17వ లోక్‌సభలో నేటితరం కోరుకున్నవన్నీ అమలుకు వచ్చాయని, భావితరం కూడా 17వ లోక్‌సభ చరిత్రాత్మక నిర్ణయాలను విస్మరించబోదని అన్నారు. దేశం ఒక మార్పుదిశగా పయనిస్తోందని, ట్రిపుల్ తలాక్‌రద్దుతోపాటు 370వ అధికరణం రద్దు, ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ జి20 సదస్సు నిర్వహణ వంటివి చేపట్టి దేశప్రతిష్టను మరింతపెంచామని అన్నారు. డేటా పరిరక్షణ బిల్లు, ఉగ్రవాదం నిర్మూలనకు కఠిన చట్టాలు, బ్రిటిష్ కాలం నాటి కాలం చెల్లిన బూజుపట్టిన చట్టాలరద్దు, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటివి ఎన్నో సాధించుకోగలిగామని అన్నారు. అలాగే 17వ లోక్‌సభ కాలంలోనే కొత్తపార్లమెంటుభవనం నిర్మించుకున్నామని, పార్లమెంటు లైబ్రరీని ప్రజల

>>2

## అసంఘటిత మహిళా శ్రామిక భద్రతకు ప్రాధాన్యం

- వారి ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి
- 36 నెలలలోపు చిన్నారులకు 'బాలామృతం'
- యేటా రూ. 1861.11 కోట్లతో పౌష్టికాహారం: సిఎం జగన్



**విజయవాడ, ఫిబ్రవరి10. ప్రభాతవార్త ప్రతినిధి :** వ్యవసాయరంగం,.ఇతర అసంఘటిత కార్మిక రంగాల్లో పనిచేసే మహిళా శ్రామికుల ఆరోగ్యానికి, భద్రతకు. ఇతర ప్రయోజనాలనికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నట్లు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వారికి నిర్దేశిత కాలవ్యవధిలో అన్ని వైద్యపరీక్షల నిర్వహణతో పాటు, వ్యక్తిగత బీమా వంటి సదుపాయాలు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. శ్రామిక రంగాల్లో ఉండే మహిళలకు ఎటువంటి భద్రత కల్పిస్తున్నారనే అంశంపై నిరంతర పర్యవేక్షణ ఉంటుం దన్నారు. రాష్ట్రంలోని గ్రామీణ, అర్బన్ ప్రాంత పేద వర్గాలకు చెందిన స్త్రీల్లో రక్తహీనత్తో పాటుగా సర్వేకల్ క్యాన్సర్ ఎక్కువగా కన్పిస్తోంది. ఈ ఆరోగ్యసమస్యలను నియంత్రణకు సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా అన్ని విధాలుగా వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ అధికార యంత్రాంగం, కార్మికశాఖలు చర్యలు చేపట్టాయి. ఆరోగ్యశాఖ కీలకంగా పిల్లల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. వ్యవసాయమహిళా కార్మికులు గర్భిణీలుగా ఉన్నప్పుడు వారికి ఆరోగ్యసంరక్షణ, ఇతరంశాలపై ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు తగిన పరీక్షలు, మార్గనిర్దేశనంతో పాటు మందులు అందిస్తారు. ఐసిడిఎస్ నుంచి పౌష్టికాహారం అందుతుంది. వారికి మంచి కాన్పుతో పాటు ఆరోగ్యవంతమైన పిల్లలు పుట్టే విధంగా చర్యలు తీసుకుంటారు. వారిలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణంగా వున్న పౌష్టికాహారలోపాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టింది. వైద ్యఆరోగ్యశాఖ అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. పిపి-1.,పిపి-2 ప్రారంభిస్తూ ఇంగ్లీషు మీడియంలో గట్టి పునాదివేసే విధంగా అంగన్ వాడీల్లో మార్పు తీసుకుని వచ్చామన్నారు.

వైఎస్సార్ సంపూర్ణపోషణ పథకం, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు. మొత_ంగా ఏటా రూ.1863.11కోట్లు వ్యయంతో పౌష్టికాహారం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత ్వం రూ.500కోట్లు కూడా వ్యయం చేయలేదని పునరుద్ఘాటించారు. గతంలో బాలింతలు, చూలింతల విషయంలోగాని, నవజాత శిశువుల ఆరోగ్య విషయంలోగాని ఎటువంటి ప్రమాణాలు పాటించలేదన్నారు. ఆ ప్రభుత్వాలు అనుసరించిన విధానాలు కారణంగా బాలింతలు, చూలింతలు, నవజాత శిశువుల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా, ప్రాణాంతక పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. తమ ప్రభుత్వం పిల్లలకు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందించడాన్ని కీలక లక్ష్యంగా తీసుకుందన్నారు. రక్తహీనత, పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న గర్భిణీలు, బాలింతలు 6 నుండి 72 నెలలలోపు పిల్లలకు పౌష్టికాహారాం అందిస్తామని, చదువు, ఆలోచనల్లో బలహీనులుగా ఉండకూడదనే ఈ పథకాలు తీసుకువచ్చామన్నారు. గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల పాటు వేడిపాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్డు అందజేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారురాలిపై నెలకు రు.1,100 చొప్పున మొత్తం రు.87.12కోట్లు ఖర్చుచేయనున్నామన్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రు.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6నుండి 36 నెలలోపు ఉన్న చిన్నారులకు టేక్‌హోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరిపై నెలకు రు.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36 లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రు.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80 లక్షల

>>2

## హామీల అమలులో జగన్ సర్కార్ విఫలం



శనివారం నాతవరం మండలం ములగపూడిలో జరిగిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్ షర్మిల

### ప్రత్యేక హోదాకోసం ఎంపిలు ఎందుకు రాజీనామా చేయరు?

### జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులకు మోసం: పిసిసి చీఫ్ షర్మిల

**నర్సీపట్నం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కాం గ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘాటుగా విమర్శించారు. శనివారం నాతవరం మండలం ములగ పూడి గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన షర్మిల మాట్లాడుతూ ప్రత్యేక హోదా కోసం ఎంపీలు ఎందుకు రాజీనామాలు చేయలేదని ప్రశ్నించారు. ప్రత్యేక హోదా తీసుకురాకుండా ఐదేళ్లుగా రాష్ట్రంలోని 25 మంది ఎంపీలు గాడిదలు కాసారా అని మాట తప్పను... మడం తప్పను అంటూ అధికారంలోకి వచ్చిన మీరు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నాక ఇచ్చిన హామీని గాలి కొదిలేశారని విమర్శించారు. ప్రతీ ఏటా జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. మెగా డిఎస్సీ అని దగా డిఎస్సీ చేశారని ఆమె ఆరోపించారు. డిఎస్సీ నోటిఫికేషన్ రెండునెలల్లో ఎన్నికలు ఉండగా ఇప్పుడిస్తారాఅని ప్రశ్నించారు. మధ్యం అనేది లేకుండా చేసి ఓట్లు అడుగుతా అన్న జగన్మోహన్ రెడ్డి సర్కారీ మద్యం అమ్ముతుందన్నారు. వాళ్లు పెట్టిన రేటుకే మందు కొనాలి.. వాళ్లు బూమ్ బూమ్ అమ్మితే అదే కొనాలి... స్పెషల్ స్టేటస్ అమ్మితే అదే కొనాలి అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో అమ్ముతున్న బ్రాండ్లు తాగి 25 శాతం మంది లివర్ చెడిపోయి చనిపోతున్నారన్నారు. నా పుట్టింటికి అన్యాయం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్‌లో అడుగు పెట్టానన్నారు. భూములు కబ్జా చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రెండు సార్లు వైఎస్సార్ కు సీఎం పదవి ఇచ్చిందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు బిజెపికి లొంగిపోయాయని ఎద్దేవా చేశారు. ఒక ఎంపీ, ఎమ్మెల్యే లేకపోయినా ఏపిలో బిజెపి రాజ్యం చలాయిస్తుందన్నారు. టిడిపి, వైఎస్సార్సీ పార్టీలతో బిజెపి ట్రయాంగిల్ లవ్ స్టోరీ నడుపుతుందన్నారు. చంద్రబాబు జగన్ బిజెపి కాళ్లు పట్టుకుని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

పోలవరం కావాలన్న, కాంగ్రెస్ గెలిపించాలన్నారు. ఇది మా రాజధాని అని చెప్పుకోవడానికి ఒక ఊరుఉందన్నారు. ఎన్నికల్లో పంచే డబ్బులు తీసుకోండి అది మీడబ్బే... కానీ రాష్ట్రభవిష్యత్తును కోరుకునే కాంగ్రెస్‌కు ఓటు వేయాలన్నారు. మనం చేయి చేయి కలిపితే ఇదంతా సాధ్యం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, మాజీ కేంద్ర మంత్రులు జెడి సేలం, ఎం.పల్లంరాజు, అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్, పిసిసి రాష్ట్ర కార్యదర్శి రుత్తల శ్రీరామూర్తి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యాక్షులు మీసాల సుబ్బన్న, వేగి దివాకర్, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పొత్తులపై ఇంకా ఆలోచిస్తున్నాం..



### దక్షిణాదిలో నిర్ణయాత్మక శక్తిగా మారిన బిజెపి: అమిత్‌షా


**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపితో సహా దక్షిణాది రాష్ట్రాల్లో పొత్తులపై భారతీయ జనతపార్టీ ఒక అవగాహనకు రాలేదని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా స్పష్టం చేసారు. ఆ రాష్ట్రాల్లో నమ్మదగిన విశ్వసనీయమైన మిత్రుల కోసం తమ పార్టీ ఎదురు చూస్తుందన్నారు.

ఆంధ్ర వంటి రాష్ట్రాలో ఇప్పుడు కొన్ని పార్టీలు తమతో పొత్తు కోరుతు న్నాయన్నారు. గత అనుభవాల దృష్ట్యా తమ పార్టీ ఆయా పార్టీలతో పొత్తు గురించి ఆలో చిస్తుందన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో అత్యధికంగా తమపార్టీ బలీయంగా ఉందని తెలిపారు. తాము ఈ రాష్ట్రాలో ఒంటరిగా

>>2

## లేపాక్షి శిల్పకళ అద్భుతం.. అమోఘం!

### - సుప్రీం కోర్టు న్యాయమూర్తులు



లేపాక్షి ఆలయ విశిష్టతను తెలుసుకుంటున్న న్యాయమూర్తులు

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి శిల్పకళ మహా అద్భుతం అని సుప్రీం కోర్టు న్యాయమూర్తులు వెంకటనారాయణభట్టి, అసనుద్దీన్ అమానుల్లా పేర్కొన్నారు. శనివారం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అనంతపురం నగర సమీపంలోని లేపాక్షి దుర్గా ఆలయాన్ని వారు సందర్శించారు. లేపాక్షికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు పర్యాటక గెస్ట్ హౌస్‌లో ఎస్‌పి మాధవరెడ్డితోపాటు పోలీసులు ఘనస్వాగతం పలికారు. ఆ తర్వాత ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు శ్రీనివాస్‌కుమార్, రఘులు వారికి పూర్ణకుంభం స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని చవిత వినాయకుడు, అసంపూర్తి కళ్యాణమండపం, నాట్యమండపంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు చరిత్ర వేలాడే స్తంభం గర్భగుడిలోని ఉత్తమ జాతి పురుషుడు, స్త్రీచరిత్రను తెలుసుకున్నారు. అనంతరం

>>2





శనివారం కావలి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో దెబ్బతిన్న ట్రావెల్స్ బస్సు

## కావలి జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం

### రెండు లారీలు నుజ్జునుజ్జు

### ఓ ట్రావెల్ బస్సు ధ్వంసం

### ఏడుగురు మృతి, 30 మందికి తీవ్ర గాయాలు

**కావలి (నెల్లూరు) ఫిబ్రరి 10 ప్రభాతవార్త:** కావలి సమీపంలోని ముసునూరు జాతీయరహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది మృతి చెందారు. 30 మంది ప్రయాణీకులు తీవ్రగాయాలపాలయ్యారు. జాతీయరహదారి రక్తసిక్తమైంది. గాఢనిద్రలోఉన్న ప్రయాణీకులు కొంతమంది తిరిగిరాని లోకాలకు తరలివెళ్లారు. ఈ ఘోర రోడ్డుప్రమాద సంఘటనవివరాలిలా ఉన్నాయి. నెల్లూరు జిల్లాలోని కావలి జాతీయ

>>2

## ప్రభుత్వ వ్యతిరేక ఓటులో చీలిక రానివ్వం

### జనసేన నేతలు సంయమనంతో ఉండాలి: పార్టీ అధినేత పవన్



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగానే తన అడుగులు ముందుకు పడతాయని జనసేన అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు. ఈ విషయంలో పార్టీ క్యాడర్ ఆలోచన విధానాలను పరిగణనలోకి తీసుకుంటానన్నారు. జనసేన కార్యాలయం నుంచి పవన్ మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో కీలక వ్యాఖ్యలు చేసారు. రాష్ట్రంలో అధికార పార్టీపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. ఈ వ్యతిరేక ఓటులో చీలిక రాకూడదనే విపక్షాలన్ని కలిసి ఎన్నికల్లో ముందుకు వెళ్తున్నాయన్నారు. ఇందులో లక్ష్యం ఒక్కటే జగన్ ప్రభుత్వాన్ని, వైకాంగ్రెస్‌ను రాష్ట్రంలో కనుచూపు మేరలో లేకుండా తరమికొట్టడమన్నారు. జనహితం, రాష్ట్ర సమగ్రాభివృద్ధికే జనసేన ప్రథమ ప్రాధాన్యం ఇస్తుందన్నారు. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పష్టం చేసారు.

రాష్ట్ర ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకొని పొత్తుల దిశగా ముందుకు వెళ్తున్నామన్నారు. ప్రస్తుతం పొత్తులకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయన్నారు. ఈ దశలో పార్టీ నాయకులు భావోద్వేగాలతో ఎలాంటి వ్యాఖ్యలు చెయవద్దని హితవు పలికారు. జనసేన విధానాలకు భిన్నమైన అభిప్రాయాలు ప్రచారం చేయవద్దన్నారు. ఇటు వంటి ప్రకటనలతో రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించవద్దన్నారు.

>>2



## జనసేన పార్టీకి సిద్ధాంతాలు లేవు

### - మంత్రి వేణుగోపాల్

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పవన్ కల్యాణ్ ఆశంయం ఎవరికీ తెలియదని మంత్రి వేణుగోపాలకృష్ణ ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కాసేపు బిజెపితో పొత్తు అంటారు అది నికరమో కాదో తెలియదన్నారు. ఆయన మాత్రం నిరంతరం టిడిపితో కలిసి తిరుగుతారు. పవన్‌పెట్టిన పార్టీలో ఆశయం ఎక్కడా కనిపించడంలేదని ఫైర్ అయ్యారు మంత్రి వేణుగోపాలకృష్ణ. కాపు నేత ముద్రగడ కుటుంబాన్ని తీవ్రంగా హింసించిన చంద్రబాబుతోనే ఇప్పుడు పవన్ కలిసి వెళ్తున్నారు.

>>2



శనివారం పార్లమెంటు ప్రాంగణంలోని గురుద్వారా వద్ద మొక్క నాటుతున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

# భద్రతకు ప్రాధాన్యం

>> మంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగుడ్డు సరఫరా చేస్తారు. టేక్‌హోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జ పిండి అందిస్తారు. దినికొరకు ప్రభుత్వం ఒక్కొక్కరిపై నెలకు రు.850 చొప్పున మొత్తం రు.591.60కోట్లు ఖర్చుచేయనుంది.ఈ అంశాల న్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెరుగుదలం ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు. ఎక్కు వ ఖర్చయినా పర్వాలేదు, తినడానికి ఆసక్తికరంగా మెను ఉండాలన్నారు.ప్రతి లబ్ధిదారునికి గతంలో రూ.రెండు వందలు కూడా ఖర్చుచేసిన పరిస్థితులేదన్నారు. ఆయితే తమ ప్రభుత్వం రూ.1100 ఖర్చు చేస్తూన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడాలంటే తల్లుల.పిల్లల ఆరోగ్యం బాగుండాలన్నారు. తల్లులు,పిల్లల పౌష్టికాహారం అందించే సంక్షేమ కార్యక్రమాల అలసత్వం ఉండకూడదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ని బాలింతలు, మాలింతలు, నవజాత శిశువుల్లో రక్తహీనత ప్రధాన సమస్యగా ఉందన్నారు.ఈ నేపథ్యంలో వారికి మంచి పౌష్టి కాహారం అందచేయాల్సిన బాధ్యతను అధికారులు కచ్చితంగా గుర్తించాలన్నారు. వైఎస్సార్ సంపూర్ణపోషణప్లస్,వైఎస్సార్‌సంపూర్ణ పోషణ పథకాలు ద్వారా వారికి ప్రయోజనాన్ని కల్పించడంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. వారికి నిర్దేశించిన పౌష్టికాహారం, గుడ్లు అన్నీ వారి చేతికి అందాలన్నారు.బాలింతలు,మాలింతల్లో రక్తహీనత కీలక సమస్యగా ఉందన్నారు.ఈ సమస్యలను అధిగమించడానికే మనం ఈ పథకాలను తీసుకుని వచ్చామన్నారు.ఈ పథకాల నిర్వాహణ విషయంలో జిల్లా కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లు,స్త్రీ.శిశుసంక్షేమ శాఖాధికారులు నిరంతర పర్యవేక్షణ కలిగివుండాలన్నారు.గ్రామ సచివాలయ ఉద్యోగులు,వాలంటీర్లు పథకం అమలు తీరుపై నిత్య నివేదికలను ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు పంపించాలన్నారు. రాష్ట్రంలో తగిన పోషకాహారలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం



శనివారం రాజ్యసభలో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్

# అద్భుతం.. అమోఘం!

>> దుర్గాదేవి, వీరభద్ర స్వాములు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ మర్యాదలతో ఆలయ కమిటీ చైర్మన్ రమానందన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి నరసింహామూర్తి, సుప్రీం కోర్టు న్యాయమూర్తులకు మెమెంటోలను అందజేసి సత్కరించారు. వీరితోపాటు హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ న్యాయమూర్తి దుర్గా ప్రసాద్‌రావు, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ మాధవరెడ్డి, అదనపు జిల్లా జడ్జి శైలజ, సీనియర్ సివిల్ జడ్జి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జ్ రాజ్యలక్ష్మి, అడ్వకేట్లు రాజశేఖర్, ప్రసాద్‌రెడ్డి, సదాశివరెడ్డి, ఫణిభూషణ్, డిఎస్‌పి కన్జక్షన్, సిఐ ఈరన్న, ఎస్సై గోపి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని సాధించి..

>> సందర్భనార్హం అనుమతించామన్నారు. ప్రతి ఒక్కరూ కొత్తభవనం కావాలనే చెప్పారని, అయితే నిర్ణయాలు తీసుకోలేదన్నారు. అందువల్లనే ధైర్యంగా నిర్ణయం తీసుకుని పూర్తిగా అమలుచేయడంవల్లనే కొత్తపార్లమెంటు భవనం వచ్చిందని మోదీ అన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా హిజాబుల్లో 17వేల మందికి ప్రత్యేక గుర్తింపుకార్డులు ఇవ్వామని,అంతేకాకుండా పద్మ అవార్డులతో వారిలో కొందరిని సత్కరించుకోగలిగామన్నారు. కోవిడ్ మహమ్మారిని ఉదహరిస్తూ మోదీ గడచిన వదేళ్లలో ఈశతాబ్దంలోనే అతిపెద్ద సంక్షోభం కోవిడ్‌రూపంలో వచ్చిందని, అయినా కూడా సంక్షోభంనుంచి అధిగమించామన్నారు. జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేకహోదా ఇచ్చే అధికరణం రద్దుచేసేదు ఆరాష్ట్రప్రజలు స్వేచ్ఛగాజీవిస్తున్నా న్నారు. కాశ్మీర్‌ప్రజలు సామాజిక న్యాయానికి దూరం అయిపోయారని, మా ప్రభుత్వం తీసు కున్న నిర్ణయాలవల్ల వారికి సైతం సామాజిక న్యాయం అందుతున్నదన్నారు. 17వ లోక్‌సభలో 97శాతం ఉత్పాదకత చేకూరిందని ఇపుడు లోక్‌సభ ముగింపుదశకు వచ్చామని, 18వ లోక్‌సభలో కూడా నూటికి నూరుశాతం ఉత్పాదకత సాధించుకోగలమని మోదీ ధీమా ప్రకటించారు. కోవిడ్ సంక్షోభంలో మన ఎంపీలు తమ భత్యాల్లో 30శాతం కోత విధించుకుని సంఘీభావం ప్రకటించా రని, శతాబ్దంలోనే వచ్చిన సంక్షోభం నుంచి బయటపడేందుకు మన ఎంపీలు సమిష్టి కృషి చేసారన్నారు. సభా కార్యక్రమాల్లో నిరసనలు ఎదురయినా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంతో సంయమనంతో అధిగమించారని అన్నారు. పార్లమెంటు క్యాంటిన్‌లో కూడా ప్రతినిధులందరికీ సబ్సిడీ ఆహారాన్ని అందించగలిగామన్నారు. అంతకుముందు బిజెపి ఎంపి సత్యపాల్‌సింగ్ రామ్ మందిర నిర్మాణం, ప్రాణప్రతిష్ఠలకు సంబంధించి చర్చకు తీర్మానాన్నిప్రవేశపెట్టారు. రాముడు ఉన్నచోటే హిందూమతం ఉందని, ధర్మాన్నిరక్షించే వారిని దేవుడు రక్షిస్తారని, దుష్టబుద్ధితో వ్యవహరించేవారికి ఆభగవంతుడి శిక్ష తప్పదని అన్నారు. శతాధిక వర్ష పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి నేటి దుస్థితి దయనీయంగా మారిందని సత్యపాల్ అన్నారు. నిరంతరం శ్రీరాముని విగ్రహప్రతిష్ఠాపనను వ్యతిరేకించారని ఆయన గుర్తుచేసారు.

# తెలంగాణ బడ్జెట్‌లో 6 గ్యారెంటీలకు ప్రాధాన్యం

## రూ. 2,75,891 కోట్లతో ఓటాన్ అకౌంట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** భారీ ఆర్థిక వృద్ధి క్షీణత నమోదైనప్పటికీ వెరుపకుండా ఆరు గ్యారంటీల అమలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ రూ. 2,75,891కోట్ల అంచనాలకు పరిమితమైంది. సంపూర్ణ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఆరు గ్యారెంటీలకు అనుగుణ్య ప్రాధాన్యాన్నిస్తూ నిధులను కేటాయించింది, శనివారం శాసనసభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 2024 24 ఓటాన్ అకౌంట్ బడ్జెట్ అంచనాలను అందుకుండా చరిత్రలో ఏ ప్రభుత్వం గత బడ్జెట్‌లకంటే ఊహకందని రీతిలో బడ్జెట్ సైజ్ భారీగా తగ్గించుకుని రియలిస్టిక్ పంథాలో ప్రవేశ పెట్టింది. రెవెన్యూ వ్యయం రూ. 2,01,178 కోట్లుగా, మూలధన వ్యయం రూ. 29,669 కోట్లతో ప్రవేశ పెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రస్తుత ఏడాది బడ్జెట్‌కంటే రూ. 15వేలకోట్ల తగ్గుదల సంతరించుకున్నది. ఈ బడ్జెట్‌లో కాంగ్రెస్ ఎన్నికల హామీగా ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం రూ. 2.75 లక్షలకోట్లలో 19శాతం అంటే నిధులుగా రూ. 53196 కోట్లను ఆరు గ్యారెంటీలకే ప్రతిపాదించింది. ఇక వ్యవసాయతోబాట్, గ్రామీణాభివృద్ధికి రూ. 40,080కోట్లతో, వ్యవసాయానికి రూ. 19746 కోట్లతో ప్రాధాన్య తనిస్తూనా, నీటి పారుదల శాఖకు రూ. 28024 కోట్లను కేటాయించింది. ఈ బడ్జెట్ రూ. 4424 కోట్ల మిగులును ప్రతిఫలిస్తుండగా, ద్రవ్యలోటు రూ. 53227కోట్లను సంతరించుకుంది. ఎప్పటి వలెనే అప్పులు, సొంత వనరులు, పన్నుల రాబడులు, పన్నేతర ఆదాయాలపై భారీ ఆశలు పెట్టుకుని ఓటాన్ బడ్జెట్‌పై ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, యువ వికాసం, గృహ జ్యోతి, రూ.500లకు సిలిండర్అందజేత పథకా లకు నిధులను కేటాయించి చిత్తశుద్ధిని చాటుకున్నది.

**తగ్గిన ఆర్థిక వృద్ధి...**

2023 24 ఆర్థిక ఏడాదిలో తెలంగాణ రాష్ట్ర స్థూల ఉత్పత్తి ప్రస్తుత ధరలతో పోలిస్తే రూ. 13,02,371 కోట్ల నుంచి రూ. 14,49,708 కోట్లకు పెరిగిందని అంచనావేశారు. దీంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధి 14.7శాతంనుంచి 11.3శాతానికి తగ్గింది. ఈ నేపథ్యంలో రియలిస్టిక్ బడ్జెట్‌కు ప్రభుత్వం పెద్దపీట వేసింది.

**రాబడ..పోకడ...**

ఆర్థిక వృద్ధిరేటు తగ్గినప్పటికీ రెవెన్యూ రాబడు లను రూ. 2,05,601కోట్లుగా ప్రతిపాదించింది. అయితే గత ప్రభుత్వ తరహాలో ఇబ్బడి ముబ్బడిగా కాగితాలపై అసాధ్యమైన కేంద్ర పన్నుల వాటా నిధులను ఆశించలేదు. గత ప్రభుత్వం ఏడాదిలో రూ. 41వేల కోట్లను ప్రతిపాదించిన కేంద్ర పన్నుల వాటాను తాజా బడ్జెట్‌లో కేవలం రూ. 25,639కోట్లకు ప్రతిపాదించారు. దీంతో ప్రస్తుత ఏడాది రూ. 2.90 లక్షల కోట్లలో ఈ ఒక్క పద్దులోనే రూ. 20వేల కోట్ల మేర తగ్గదల నమోదు చేశారు. ఇక తాజా బడ్జెట్‌లో పన్నుల ఆదాయం రూ. 1,38,228కోట్లలో ఎంత మేర పన్నుల పెంపు అనేది పూర్తిస్థాయి బడ్జెట్‌లో వెల్లడికానుంది.

# సిద్ధాంతాలు లేవు

>> చంద్రబాబు ఏనాడు రాష్ట్రంలో సంపద సృష్టించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజల కొనగోలు శక్తి పెరిగిందని రిజర్వ్ బ్యాంకు మాజీ గవర్నర్ సుబ్బారావు చెప్పారని గుర్తుచేశారు. ఇక పవన్ కల్యాణ్ ఆశతో పార్టీ పెట్టారో ఆశయం కోసం పెట్టారో తేల్చి చెప్పాలని డిమాండ్ చేశారు. ఆశయాలతో వచ్చిన పార్టీలనే ప్రజలు నమ్ముతారని హితవుపలికారు. మంచి ఆశయాలతో ప్రారంభమైన ఎన్టీఆర్ పార్టీని చంద్రబాబు నాశనం చేశారని ఫైర్ అయిన ఆయన కాపు సామాజిక వర్గాన్ని ఆదుకోవాలనే ఆశయంతో చిరంజీవి పార్టీ ప్రారంభించారు. రాజ్యసభ దక్కించుకోవాలని ఆశతో పార్టీని కాంగ్రెస్‌లో కలిపేశారని దుయ్య బట్టారు. ఇక తండ్రి ఆశయాల కోసం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ ప్రారంభిం చారు. ఆరోగ్యశ్రీ ఫీజు రీయింబర్స్‌మెంట్ పెన్షన్ తండ్రి ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని విస్తృతం చేసి చూపించారు సిఎం జగన్‌అని ప్రశంసలుకురిపించారు. రాష్ట్రంలో పేద రికం 16శాతంనుండి 4 శాతానికి తగ్గిందన్నారు.

# చీలిక రానివ్వం

>> అభిప్రాయాలు, సందేహాలు ఐమైనా ఉంటే జనసేన పార్టీ రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ దృష్టికి తీసుకుని రావాలని సూచించారు. తద్వారా కార్యకర్తలు ఆలోచనలు పార్టీకి చేరుతాయన్నారు. పొత్తులపై ప్రకటనలు చేసే వారి నుంచి వివరణ తీసుకోవాలని పార్టీ నాయకులను ఆదేశించాన న్నారు. పార్టీలో ప్రతి కార్యకర్త మనోభావాన్ని అంతర్గత సమావేశాల్లో చెప్పండి.గౌరవిస్తాం, బయట మాట్లాడితే చర్యలుంటాయ న్నారు.

**SINGAM KUIL WHITE SATURDAY**
DrawDate on:10/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 472381
2nd Prize Rs.7000/- 02158
3rd Prize Rs.3500/-
00939 07094 13404 29878 37459
47280 69462 72218 72428 80042
4th Prize Rs.200/-
1031 1219 2227 2462 2622 3357 6843
7355 7484 9051
5th Prize Rs.100/-
0189 0313 2343 4188 4711 5739 5883
7726 8627 9160
6th Prize Rs.50/-
0090 2026 3215 4747 6230 7562 8695
0151 2062 3329 4864 6259 7723 8797
0327 2214 3345 4960 6478 7930 8921
0601 2247 3385 5089 6525 7956 8954
0647 2259 3457 5183 6556 8004 9105
0950 2277 3785 5223 6582 8086 9152
1093 2350 3880 5456 6694 8093 9271
1158 2410 3888 5493 6729 8160 9667
1376 2422 4058 5561 6773 8244 9742
1524 2553 4130 5591 6897 8300 9778
1613 2625 4158 5688 6919 8364
1619 2678 4175 5793 6972 8374
1632 3084 4195 6121 7150 8437
1830 3085 4566 6126 7313 8484
1977 3135 4685 6134 7536 8599

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 687242
2nd Prize Rs.7000/- 05064
3rd Prize Rs.3500/-
09853 18733 27456 31697 38404
42143 73165 82214 89246 89588
4th Prize Rs.200/-
0423 1339 2157 2649 4090 4328 5581
5682 8234 9380
5th Prize Rs.100/-
0333 1083 4078 4277 5847 6267 6892
7447 9560 9821
6th Prize Rs.50/-
0003 1566 3187 4652 5610 7155 9015
0288 1695 3240 4658 5674 7200 9080
0731 1751 3309 4688 6007 7331 9161
0753 1925 3465 4800 6015 7486 9198
0754 1941 3475 4947 6057 7526 9311
0816 2036 3498 5259 6077 7565 9333
0887 2203 3546 5272 6166 7676 9530
1116 2295 3801 5295 6233 8269 9603
1156 2567 4051 5319 6242 8295 9822
1161 2815 4137 5335 6360 8410 9842
1172 2890 4151 5366 6513 8459
1285 2932 4212 5408 6663 8556
1350 2939 4219 5463 6698 8572
1395 2990 4615 5476 6838 8956
1401 3002 4645 5553 7099 9002

**ROSA DEAR DIAMOND SATURDAY**
DrawDate on:10/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 995143
2nd Prize Rs.7000/- 09475
3rd Prize Rs.3500/-
06654 23612 30071 39130 43222
46883 54382 62075 79280 84208
4th Prize Rs.200/-
1971 2017 5729 7197 7227 7658 8532
9214 9477 9668
5th Prize Rs.100/-
2642 4300 4736 5770 5912 5962 6142
6645 8654 8979
6th Prize Rs.50/-
0042 1603 3031 4495 6104 7586 8874
0073 1695 3121 4518 6154 7671 8983
0194 1874 3129 4703 6174 7792 9125
0233 1922 3248 5005 6359 7919 9131
0245 2004 3497 5055 6376 7981 9224
0262 2045 3620 5127 6438 8040 9291
0567 2119 3895 5165 6489 8066 9367
0626 2525 3901 5370 6529 8121 9413
0641 2531 3918 5546 6559 8312 9415
0747 2564 3993 5568 6728 8332 9541
0879 2593 4330 5632 6806 8350
1008 2647 4360 5643 6940 8635
1345 2679 4422 5849 7004 8688
1420 2854 4457 5895 7007 8827
1497 2953 4484 6065 7246 8831

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 568268
2nd Prize Rs.7000/- 66320
3rd Prize Rs.3500/-
00304 07543 08957 09622 11710
26137 35173 39269 57725 78356
4th Prize Rs.200/-
0118 0300 0764 2556 2562 3327 7064
7127 8939 8993
5th Prize Rs.100/-
0701 1381 2240 2455 4502 4630 7176
8203 8991 9241
6th Prize Rs.50/-
0061 1320 2767 4325 5707 7010 9163
0149 1396 2926 4350 5879 7019 9237
0232 1595 2940 4364 5926 7143 9332
0351 1714 2951 4429 5945 7274 9341
0390 1780 3045 4571 6069 7600 9447
0487 1998 3137 4656 6108 7654 9542
0536 2075 3329 4725 6277 7669 9640
0713 2301 3334 4753 6561 7878 9772
0733 2337 3403 4935 6595 8122 9886
0754 2358 3543 4949 6614 8402 9927
0793 2489 3654 5319 6641 8557
0866 2542 3950 5325 6713 8607
1065 2589 3957 5447 6812 8869
1109 2652 4011 5587 6869 9097
1112 2758 4203 5670 6954 9102

**THANGAM VAIRAM SKILL SATURDAY**
DrawDate on:10/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 229300
2nd Prize Rs.7000/- 75218
3rd Prize Rs.3500/-
04986 05007 05493 11926 34823
42594 84689 92280 92833 98628
4th Prize Rs.200/-
0721 1528 1720 1795 1848 3643 5625
6797 7937 8865
5th Prize Rs.100/-
2338 3262 4198 4934 5047 5632 6561
6600 7662 8131
6th Prize Rs.50/-
0003 1731 2822 4678 6275 7449 8781
0235 1872 2916 4759 6385 7455 8784
0371 1931 3138 4889 6437 7473 8792
0452 1964 3344 4945 6489 7567 9061
0515 2005 3516 5022 6496 7644 9111
0523 2183 3537 5036 6685 7840 9164
0552 2245 3662 5077 6748 8013 9175
0649 2288 3673 5252 6819 8142 9351
0810 2398 4052 5310 6952 8301 9501
0961 2434 4092 5427 6960 8349 9617
1092 2531 4193 5457 7161 8396
1132 2540 4271 5565 7235 8521
1567 2680 4403 5633 7250 8570
1628 2686 4507 5817 7399 8601
1693 2726 4562 6234 7442 8726

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 315893
2nd Prize Rs.7000/- 29710
3rd Prize Rs.3500/-
11243 18419 21587 52505 53131
54955 65147 69834 71029 80147
4th Prize Rs.200/-
0761 1703 1907 2520 3043 4027 4505
5200 5974 7386
5th Prize Rs.100/-
0514 2659 4271 4797 6965 7591 7695
9179 9221 9492
6th Prize Rs.50/-
0008 0854 2319 3451 5583 7319 8805
0044 0904 2381 3586 5783 7396 9099
0136 0955 2426 3780 5998 7438 9132
0150 0992 2465 3783 6393 7496 9202
0165 1066 2496 4010 6476 7669 9388
0223 1227 2547 4100 6619 7687 9609
0288 1357 2791 4346 6627 7704 9720
0295 1412 2855 4964 6659 7922 9756
0296 1531 2869 4976 6717 8044 9822
0313 1702 3077 5088 6768 8104 9978
0332 1926 3205 5169 6770 8329
0354 1939 3251 5265 6928 8360
0642 2041 3262 5297 6963 8375
0668 2042 3321 5448 7002 8517
0719 2178 3387 5459 7241 8547

**NALLANERAM MANI SKILL SATURDAY**
DrawDate on:10/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 157262
2nd Prize Rs.7000/- 02530
3rd Prize Rs.3500/-
00090 24237 27100 35410 43738
60455 65824 71399 87830 98008
4th Prize Rs.200/-
0541 1726 1995 3408 4029 5861 5951
7428 7898 9161
5th Prize Rs.100/-
2082 2200 2368 2573 2980 3805 4745
5304 6783 7279
6th Prize Rs.50/-
0096 1490 3122 4341 5119 7220 8535
0171 1579 3214 4401 5193 7341 8602
0261 1675 3257 4403 5225 7363 8792
0276 1724 3277 4445 5314 7471 8938
0354 1766 3460 4465 5554 7564 9322
0376 1839 3478 4487 5818 7618 9362
0406 2176 3649 4669 6092 7772 9478
0412 2275 3803 4791 6156 7783 9547
0482 2345 3826 4816 6570 7880 9695
0587 2439 3948 4830 6617 7920 9944
0714 2447 4144 4867 6672 7928
0931 2751 4264 4919 6726 8095
1055 2928 4292 4955 6769 8130
1248 3076 4316 5001 6810 8172
1249 3115 4324 5007 6887 8492

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 761945
2nd Prize Rs.7000/- 92238
3rd Prize Rs.3500/-
09360 16182 16288 17439 31705
77603 77628 80498 88443 96892
4th Prize Rs.200/-
0004 1372 1542 2196 3539 4442 6083
7870 8206 9428
5th Prize Rs.100/-
0701 0775 2935 3436 4312 4935 5853
7178 7516 7656
6th Prize Rs.50/-
0008 1155 3328 4439 5959 7674 8522
0072 1178 3382 4533 6077 7730 8585
0138 1269 3546 4829 6270 7794 8662
0232 1572 3636 4838 6310 7817 8871
0242 1747 3674 4848 6338 7857 9153
0254 1773 3800 5203 6436 8003 9159
0361 1818 3868 5273 6519 8036 9304
0484 2329 3969 5343 6804 8043 9338
0495 2627 4143 5522 6845 8178 9476
0613 2728 4181 5624 6972 8212 9933
0863 2970 4242 5629 7148 8242
0978 3050 4273 5691 7173 8266
0990 3092 4315 5721 7277 8321
1037 3197 4318 5730 7333 8329
1045 3285 4372 5903 7664 8508

**KUMARAN VISHNU WAVE SATURDAY**
DrawDate on:10/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 824436
2nd Prize Rs.7000/- 42575
3rd Prize Rs.3500/-
05901 24181 26538 48383 66182
74457 79927 80201 88170 89455
4th Prize Rs.200/-
0436 1816 2153 2617 3166 3697 4913
6589 9308 9758
5th Prize Rs.100/-
0661 1037 1156 3209 4604 5423 7530
8109 8358 9815
6th Prize Rs.50/-
0034 1493 3546 4402 5640 7710 9148
0045 1497 3551 4423 5959 7735 9436
0120 1507 3637 4432 6140 8003 9468
0121 1654 3644 4463 6463 8008 9469
0431 1673 3652 4519 6475 8074 9561
0517 1964 3683 4521 6604 8474 9616
0523 1966 3710 4595 6613 8520 9707
0556 2208 3752 4647 6759 8526 9772
0652 2360 3919 4706 6912 8571 9879
1067 2802 3960 4851 7126 8585 9914
1194 2967 4118 4906 7147 8678
1205 3171 4205 4999 7153 8907
1232 3281 4223 5093 7391 9075
1286 3299 4243 5612 7394 9085
1464 3334 4348 5621 7576 9087

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 763407
2nd Prize Rs.7000/- 52956
3rd Prize Rs.3500/-
28523 47989 53122 55124 55180
65081 76083 80866 96695 97376
4th Prize Rs.200/-
0478 0651 1643 2372 2434 2588 2926
4146 4171 9771
5th Prize Rs.100/-
2033 2381 2443 3221 3670 4900 6176
7393 8464 9221
6th Prize Rs.50/-
0069 1042 2521 4284 5640 7276 9041
0084 1097 2621 4328 5976 7548 9130
0338 1248 2844 4571 5995 7627 9279
0355 1339 2943 4584 6198 7660 9296
0450 1357 3252 4666 6277 7817 9428
0562 1363 3416 4735 6418 7839 9495
0563 1520 3423 4874 6599 7979 9713
0602 1547 3433 4952 6649 7995 9766
0613 1684 3471 5174 6704 8119 9791
0755 1901 3476 5254 6950 8127 9799
0783 1969 3644 5290 6970 8138
0788 1973 3870 5414 6995 8450
0873 2170 3936 5441 7018 8512
0929 2377 4073 5450 7074 8758
0950 2513 4139 5608 7238 8946

**SWARNALAXMI LION GOLD SATURDAY**
DrawDate on:10/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 351433
2nd Prize Rs.7000/- 62738
3rd Prize Rs.3500/-
16334 27537 38641 49290 51613
62350 73210 73794 84969 95389
4th Prize Rs.200/-
1221 1632 3447 3617 4429 4933 5284
7884 8021 8291
5th Prize Rs.100/-
0619 1048 1318 3150 3521 4392 5796
5875 6457 8284
6th Prize Rs.50/-
0010 1320 2769 3868 5639 7833 9531
0020 1468 3090 3894 5643 7957 9570
0372 1600 3119 3948 5956 8093 9597
0387 1662 3179 3979 5998 8123 9618
0431 1681 3250 4011 6169 8184 9662
0599 1688 3256 4048 6264 8525 9709
0683 1986 3329 4237 6275 8613 9743
0735 1999 3348 4806 6386 8663 9804
0823 2064 3365 4814 6687 9049 9805
0848 2094 3385 4902 6718 9087 9862
0871 2171 3470 5038 6892 9094
0990 2220 3547 5046 6893 9303
1015 2366 3693 5175 7013 9371
1034 2397 3708 5562 7104 9478
1170 2442 3825 5567 7513 9522

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 859137
2nd Prize Rs.7000/- 72639
3rd Prize Rs.3500/-
15612 26359 37479 48732 59853
61621 72812 83823 94291 94878
4th Prize Rs.200/-
2595 3374 4492 4744 4749 5682 6806
6983 7428 9796
5th Prize Rs.100/-
0007 1661 1753 2286 2387 4013 5258
5638 8474 9468
6th Prize Rs.50/-
0182 2192 3651 5371 6537 7891 9694
0217 2215 3679 5541 6671 7925 9772
0226 2247 3708 5559 6673 7934 9784
0317 2327 3726 5652 6759 8044 9800
0766 2634 4002 5804 7000 8046 9812
0855 2731 4127 5993 7019 8117 9836
0986 2890 4224 6115 7173 8875 9926
1011 2994 4295 6262 7189 8907 9927
1063 3029 4706 6352 7353 8951 9987
1427 3080 4739 6374 7383 9052 9991
1776 3140 4941 6437 7583 9114
1958 3450 4976 6443 7711 9407
1999 3460 5064 6489 7762 9451
2173 3536 5160 6521 7788 9493
2188 3559 5360 6534 7870 9691

## పార్లమెంటు ఉభయ సభలు

# నిరవధిక వాయిదా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. లోక్‌సభ రాజ్య సభలను నిరవధిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్‌జోషి సమావేశం అనంతరం మీడియాతోమాట్లాడుతూ ఈ సమావేశాల్లో 221 బిల్లులు ఆమోదం పొందాయని, స్వల్ప అంతరాయాలు మినహా సభలు సజావుగా ముగిసాయన్నారు. ప్రధానిమోడీ నేతృత్వంలోఈఐదేళ్ల కాలం ఎంతో సజావుగా నడిచిందని, చరిత్రాత్మక బిల్లులు ఆమోదించామన్నారు. 17వ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఈసభలో కొనసాగడం చరిత్రలో మరిచిపోలేని కాలమని పేర్కొన్నారు. కొత్తపార్లమెంటు భవనం ప్రారంభించుకో గలిగామని, కొత్త సభ్యులంతా కూడా కొత్త పార్లమెంటు భవనానికి వచ్చారని, పాతతరం నేతలందరూ పాతభవనంలోనే గడిపారని గుర్తుచేసారు. కీలకమైన ప్రతిష్ఠాత్మక బిల్లులు ఆమోదించామని, మరో వెయ్యేళ్లకాలం పాటు చరిత్రలో స్మరించుకునేవిధంగా అయోధ్య రామ మందిరం గుర్తుండిపోతుందని మోడీ హయాంలోనే సాధించుకోగలిగామని ప్రహ్లాద్ జోషి చెప్పారు. మరికొద్దిరోజుల్లో లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ వెలువడనున్న నేపథ్యంలో ఈ ఐదేళ్లకాలంలో ఎన్నో విశిష్ట కార్యక్రమాలు కీలకనిర్ణయాలు తీసుకోగలిగామని, ఈ ఐదేళ్ల కాలంలో ఇదే చివరి లోక్‌సభ అవుతుందని, వచ్చే 18వ లోక్‌సభలో కూడా ఎన్డీయే కూటమిని ప్రజలు ఆశీర్వదిస్తారని కేంద్రమంత్రి ధీమా వ్యక్తంచేసారు.

# ఆలోచిస్తున్నాం..

>>పోటీ చేస్తామన్నారు.అక్కడ కొన్ని రాష్ట్రాలో తమ పార్టీ ఆధ్వర్యంలోని ఎన్డీఏ కూటమి అత్యంత సామర్థ్యవంతంగా ఎదురులేని స్థితిలో ఉందన్నారు. అక్కడ తమ కూటమి ఎప్పటి మాదిరిగానే విజయం దిశలో ఉంటుందన్నారు.దక్షిణాది రాష్ట్రాల్లోను ప్రధాని మోడీ సమ్మోహిత శక్తి గణనీయంగా ఉందన్నారు.ఆ రాష్ట్రాలో ఇప్పుడు తమ పార్టీ నిర్ణయాత్మక శక్తిగా ఉందన్నారు.ఈ రాష్ట్రాలో తమ పార్టీ ఒంటరిగా పోటీ చేసిన గణనీయ విజయాన్ని సాధించే అవకాశాలు లేకపోలేదన్నారు. టిడిపితో ఆంధ్రాలో పొత్తు, చంద్రబాబు ఇటీవల ఆయనతో కలిసిన అంశాలను మీడియా దగ్గర ప్రత్యేకించి ప్రస్తావించలేదు.

ఈ క్రమంలో టిడిపి బిజెపితో పొత్తుపై ఆశలు పెట్టుకునే ఉందని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నా, అమిత్‌షా వ్యాఖ్యలు మరో ఉన్నాయి.

# ఘోర ప్రమాదం

>> రహదారిపై శనివారం తెల్లవారుజామున 2.30 గంటల సమీపంలో మూడు వాహనాలు ఢీకొన్న సంఘటనలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృత్యువాత పడ్డారు. 30 మంది పైచిలుకు ప్రయాణీకులు క్షతగాత్రులయ్యారు. కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి కాళహస్తికి వెళుతున్న పశువుల లారీని వెనుకనుంచి వస్తున్న ఐరన్‌తీగల లోడు లారి ఢీకొట్టింది. దీంతో లారీ అదుపు తప్పి డివైడర్‌ను దాటి చెన్నయ్ నుంచి హైదరాబాద్‌కు వెళుతున్న కావేరి ట్రావెల్ బస్సు ను ఢీకొట్టింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 7 మంది చనిపోయారు. రెండు లారీలు, బస్సు నుజ్జునుజ్జు అయ్యాయి. హాహాకారాలతో ఆ ప్రాంతం శోక సముద్రమైంది. ట్రాఫిక్ జామ్ అయ్యింది. పశువుల లోడులారి తిరగబడిపోయింది. పశువులు కూడా కొన్ని మృత్యువాతపడ్డాయి. ఐరన్ తీగల చుట్టలు రోడ్డుమీద పడిపోయాయి. చిమ్మచీకట్లో కొంత మంది ట్రావెల్‌బస్సు అద్దాలుపగలగొట్టుకుని బయటపడి ప్రాణాలను కాపాడుకున్నారు. కొంత మంది అక్కడినుంచే మెరుగైనచికిత్స కోసం వెళ్లిపోయారు. కావలి, నెల్లూరు, ఒంగోలు వైద్య శాలలకు మెరుగైన వైద్యం కోసం ప్రయాణీకులను తరలించారు.

**రోడ్డు ప్రమాదంలోని మృతులు వీరే...**

ఈ ప్రమాదంలో చెన్నయ్ కాంచీపురానికి చెందిన బస్సు డ్రైవర్ మునుస్వామి తంబిరాన్ (36), పశువుల లారీ క్లీనర్ పోలీసు పటేల్ దీపక్ (29), ఐరన్ తీగలలోడు లారీ డ్రైవర్ సోంటి వేణు (23), కృష్ణాజిల్లా ఏసుపురం నాగాయలంక గ్రామానికి చెందిన ప్రయాణీకుడు కొప్పోడి తమ్మిస్వామి (30), హైదరాబాద్‌కు చెందిన అటల్ రూప (30), నర్సాపురంకు చెందిన అంజు సురేష్ (33), గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందారు. వీరిలో ఇద్దరు అక్కడికక్కడే చనిపోయారు. మరో ఐదు మంది వైద్యశాలలకు తరలిస్తుండగా చనిపోయారు. కావేరి ట్రావెల్ బస్సులో ఇద్దరు డ్రైవర్లు క్లీనర్‌తో సహా 45 మంది ప్రయాణిస్తు న్నారు. పశువుల లారీలో ముగ్గురు, ఐరన్ తీగలలోడులారీలో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు డ్రైవర్లు, నలుగురు ప్యాసింజర్లు మృతిచెందారు. బంధువుల రాకపోకలతో కావలి వైద్యశాలలో రోదనలమయమైంది. సంఘటన ప్రదేశానికి జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్పీ సౌజన్య, జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ శీనానాయక్, కావలి డిఎస్పీ వెంకటరమణ, ట్రాన్స్‌పోర్ట్ అధికారులు, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, కావలి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి కావ్య క్రిష్ణారెడ్డి, రూరల్ సిఐ శ్రీనివాస గౌడ్, పోలీసు సిబ్బంది సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి చర్యలు చేపట్టారు.

**మూడు గంటల పాటు స్తంభించిన ట్రాఫిక్....**

కావలి సమీపంలోని ముసునూరు జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దాదాపు మూడు గంటలపాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. జాతీయ రహదారికి ఇరువైపులా వాహనాలు రోడ్డు మీద నిలబడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. అధికారులు భారీ క్రేన్ల సహాయంతో ప్రమాదంలో చిక్కుకున్న మూడు వాహనాలను పక్కన పెట్టించారు. దీంతో వాహనాల రాకపోకలకు సుగమమైంది.

## వారం - వర్జ్యం

తేది : 11-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
శు.విదియ రా.9.09, శతభిష సా.5.38
వ.రా.11.19-12.44
దు.సా.4.39-5.25 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.7.00-8.00
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** సంఘంలో హోదా, పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు పెంచుకుంటారు.

**వృషభం :** దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలకు గాను పరిష్కార మార్గం లభిస్తుంది. ఋణాలను తీరుస్తారు.

**మిథునం :** సహోదర వర్గంతో స్వల్పమైన స్పర్ధలు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం :** మిత్రుల ద్వారా ఉపయుక్తమైన సమాచారం తెలుసుకుంటారు.

**సింహం:** ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**కన్య :** విద్యాపరంగా నూతన కోర్సులను అభ్యసించే విషయంపై దృష్టిని కేంద్రీకరిస్తారు.

**తుల :** సిద్ధాంతాలకు కట్టుబడే వ్యక్తిగా మంచి పేరును సంపాదిస్తారు.

**వృశ్చికం :** రాజకీయ పారిశ్రామిక రంగాల వారికి విదేశీ పర్యటనలు వుంటాయి. నూతన అవకాశాలు.

**ధనుస్సు :** ఉద్యోగులకు హోదాలు లభిస్తాయి. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**మకరం :** షేర్లు భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. వాహన యోగం.

**కుంభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. కళాకారులను ప్రోత్సహిస్తారు

**మీనం :** వీసా పాస్‌పోర్ట్ వంటి అంశాలు ఒకింత పురోభివృద్ధిలో ఉంటాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



## ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము టిడిపికి లేదు

### - మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో సీఎం జగన్‌ను ఎదుర్కొనే దమ్ము, ధైర్యం టీడీపీకి లేదని మాజీ మంత్రి.వైకాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పేర్నినాని వ్యాఖ్యానించారు. ఒకప్పుడు ప్రధాని నరేంద్రమోడీ దోసెడుమట్టి,చెంబుడు నీరు ఇచ్చి ఏపీని మోసం చేసారని టీడీపీ ఆరోపంచిందన్నారు. కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసిన చంద్రబాబు ఇప్పుడు ఎన్నికల్లో ఒంటిరిగా నిలబడేశక్తి లేక పవన్‌ను,బీజేపీని తీసుకొస్తున్నారని ఎద్దేవా చేశారు.ఏపీకి బిజేపీ ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక హోదా ఇచ్చిందా, పోలవరం పూర్తి చేసిందా,కడప సీల్ట్ ప్లాంట్ కట్టిందా,రైల్వే జోన్ ఇచ్చిందా?అని ప్రశ్నించారు. అమరావతి కోసం దోసెడుమట్టి, చెంబుడునీరు ఇచ్చారని కేంద్రప్రభుత్వంపై టీడీపీనే చేసిన విమర్శలు గుర్తున్నాయన్నారు. .రాష్ట్రానికి చేసిన పాపాలకు చంద్రబాబు,బీజేపీ క్షమాపణలు చెపుతారా అని ప్రశ్నించారు.లేదా సిగ్గు,ఎగ్గు లేకుండా జనం మధ్యకు వస్తారా అని అన్నారు.అధికారం కోసం చంద్రబాబు ఏ గడ్డైనా కరుస్తారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. భార్యాపిల్లలు లేని వ్యక్తి మోదీ అని చంద్రబాబు తిట్టారన్నారు. ఇప్పుడు ఆయనతో కలిసి పోటీ చేయడపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలను నమ్మించడానికి ఢిల్లీ వెళ్ళి ఫెక్ సర్వే చేయించుకున్నారన్నారు.



## పద్మావతిఅమ్మవారికి లక్ష్మీకాసుల హారం

**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన పద్మావతిఅమ్మవారికి విదేశీ భక్తులు లక్ష్మీకాసుల హారాన్ని బహుకరించారు. శనివారం మధ్యాహ్నం యుఎస్‌లో స్థిరపడిన హైదరాబాద్‌కు చెందిన అశ్వినీపుష్పాల కుటుంబం తిరుచానూరుకు చేరుకున్నారు. పద్మావతి అమ్మవారికి తయారుచేయించిన 120 గ్రాముల బంగారు లక్ష్మీకాసుల హారం 9.22 లక్షల రూపాయలు విలువైనది అమ్మ వారికి సమర్పించారు. ఆలయంలో డిప్యూటీ ఇఒ రాజ గోపాల్, సూపరింటెండెంట్ శేషగిరి, ఆలయ అధికారులకు దాతలు ఈ కాసుల హారం అందజేసి అమ్మవారి కుంకుమార్చనలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం

### సమాజ ఆరోగ్య ప్రాథమిక సూత్రాలను గుర్తించాలి

### వైద్యఆరోగ్యప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు




**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** పర్యావరణ పరిరక్షణతోనే ప్రజారోగ్యం ముడిపడి వుందని వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముద్దాతిరుమల కృష్ణబాబు స్పష్టం చేశారు. విజయవాడలోని సమావేశ మందిరంలో నిర్వహించిన మల్టీ స్టేక్ హోల్డర్స్ సెన్సిటైజేషన్ వర్క్ షాప్ ఫర్ ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ ఫర్ ఆంధ్రప్రదేశ్ వర్క్ షాప్ లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన కీలక ప్రసంగాన్ని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్క్ షాప్ కు హాజరైన వారి ఆలోచనా విధానాలు, నైపుణ్యాల కలయిక, సహకార బహుళ రంగాల విధానం ద్వారా మనం ఎదుర్కొంటున్న సంక్లిష్ట ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడంలో భాగస్వాయనయ నిబద్ధతను ప్రతిబింబిస్తోందన్నారు. సమాజ ఆరోగ్య యొక్క ప్రాథమిక సూత్రాలను గుర్తించడం చాలా అవసరమన్నారు. ఈ విధానం మానవ, జంతువు ఆరోగ్య మరియు పర్యావరణం యొక్క పరస్పర అనుసంధానాన్ని నొక్కి చెబుతోందన్నారు. విభాగాలు మరియు ఆయా రంగాలలో సమన్వయంతో కూడిన చర్య యొక్క అవసరాన్ని నొక్కి చెబుతుందన్నారు. ఒన్ హెల్త్‌ని అవగాహన చేసుకోవటం ద్వారా మన జనాభా యొక్క ఆరోగ్య మన పర్యావరణ వ్యవస్థలు మరియు వాటిలో నివసించే జంతువుల శ్రేయస్సుతో ముడిపడి ఉందన్న విషయం మనకు అర్ధమవుతుందన్నారు. అనేక ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఆంధ్రప్రదేశ్ కూడా సాంప్రదాయ సరిహద్దులను దాటి అనేక ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొంటోందన్నారు. జంతు సంబంధిత వ్యాధుల నుండి యాంటీమైక్రోబయల్ రెసిస్టెన్స్ వరకు మరియు పర్యావరణ కాలుష్యం నుండి ఆహార భద్రత వరకూ మన సవాళ్ల పరిధి చాలా విస్తృతమైనదని ఆయన స్పష్టం చేశారు. ఒన్ హెల్త్ ద్వారా ఈ సవాళ్లను అర్థం చేసుకోవడం మరియు పరిష్కరించడం ద్వారా నివారణ గుర్తించడం మరియు ప్రతి స్పందన కోసం మరింత ప్రభావ వంతమైన వ్యూహాలను అభివృద్ధి చేయవచ్చునని ఆయన అభిప్రాయపడ్డారు. సహకార మరియు సమన్వయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి జూనోసిస్ కమిటీలను ఏరానపటు చేయడానికి నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటోందని ఆయన చెప్పారు. ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం పశుసంవర్థక పర్యావరణం మరియు వాతావరణ మార్పులు అటవీ మరియు వన్యప్రాణులు, మత్స్య మరియు ఆక్వాకల్చర్ పంచాయితీ రాజ్ మరియు మున్సిపల్ కార్పొరేషన్‌తో సహా కీలక శాఖల ప్రతినిధులతో కూడిన ఈ కమిటీలు ఒన్ హెల్త్ విధానానికి మూలస్తంభంగా పనిచేస్తాయన్నారు. విభిన్న దృక్కోణాలు మరియు నూపుణ్యాన్ని ఒకచోట చేర్చడం ద్వారా, విస్తరిస్తున్న ఆరోగ్య ప్రమాదాలను బాగా గుర్తించగలమని నివారణా విధానాలకు ప్రాధాన్యతనిచ్చి వాటిని పరిష్కరించుకోగలమని అన్నారు. ఆరోగ్య ప్రమాదాల యొక్క డైనమిక్ స్వభావం చురకైన మరియు అనుకూల ప్రతిస్పందనను కోరుతుందని ఆయన గుర్తు చేశారు.

ఇటీవలి కాలంలో నిపా వైరస్ మరియు గ్లాండర్స్ వంటి జంతు సంబంధిత వ్యాధుల వ్యాపినత ఇతర ఆరోగ్య ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వుండటం మరియు ప్రతిస్పందించడం యొక్క ప్రాముఖ్యతను మనకు గుర్తు చేస్తోందన్నారు. కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ యొక్క సిఫార్సులను ప్రభావితం చేయడం ద్వారా మరియు తమ ప్రాధాన్యతలను నిరంతరం తిరిగి అంచనా వేయడం ద్వారా తమ ప్రతిస్పందన ప్రయత్నాలు బలంగా మరియు ప్రభావవంతంగా ఉన్నాయనే విషయన్ని తాము నిర్ధారించుకోగలుగుతున్నామన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఒన్ హెల్త్ యాక్షన్ ప్లాన్ కేవలం డాక్యుమెంట్ మాత్రమే కాదని ఆయన స్పష్టం చేశారు. ఇది పరిస్థితిని మరింత మెరుగుపర్చటానికి మరియు తమ సమూహాల శ్రేయస్సును మెరుగుపరచడానికి ఒక బ్లూప్రింట్ గా ఉపయోగపడుతుందని ఆయన

## తిరుమలలో మఠం అక్రమనిర్మాణాలపై విచారణ !

### - హైకోర్టుఅడ్వకేట్ కమిషనర్ తనిఖీలు

### - అయిదంతస్తులు నిర్మిస్తుండటంపై హైకోర్టులో ఫిర్యాదు



**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమలకొండపై నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులు,మఠాల నిర్వాహకులు భవనాలను నిర్మించడం నిషేధం, అలాంటిది ఓ మఠానికి తిరుమలతిరుపతి దేవస్థానం గత పాలకమండలి, అధికారులు ఏకంగా నిబంధనలకు విరుద్ధంగా స్థలాన్ని కేటాయించి, ఇదివరకు ఉన్న మఠం భవనానికి అనుబంధంగా ఐదంతస్తులభవన నిర్మాణానికి అనుమతివ్వడం ప్రజాసంఘాలు, ప్రతిపక్ష పార్టీలు భగ్గుమన్నాయి. అధికారపార్టీకి చెందిన స్వామిగా చలామణి అవుతున్న ఆయనకు చెందిన ఈ మఠం విస్తరణకు టిటిడి స్థలాన్ని ఇవ్వడం, ఆపై చట్టవిరుద్ధంగా అనుమతులివ్వడంపై గతంలోనే ఈ విషయంపై ఆందోళన వ్యక్తమయ్యాయి. అయితే ఇప్పటివరకు ఐదంతస్తుల భవనం నిర్మాణం కూడా చకచకా పూర్తయ్యింది. టిటిడి దీనిపై చూసీచూడనట్లు ఉండటంతో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఆదేశాలతో నిర్మాణపనులు కూడా ఆగాయి. ఈ నేపథ్యంలో తిరుమలలో ఉన్న ఇతర మఠాల కంటే ఏకంగా ఓ మఠానికి ప్రాధాన్యతనిస్తూ నిబంధనలు ఉల్లంఘించడంపై శనివారం హైకోర్టు అడ్వకేట్ కమిషనర్ వివేకానందవిరూపాక్షి తిరుమలకు చేరుకున్నారు. ఆ మఠం అక్రమనిర్మాణాలపై టిటిడి రెవెన్యూవిభాగం అధికారులతో కలసి మఠం పరిసరాల్లో ఉన్న స్థలాన్ని, మరో మఠానికి చెందిన స్థలం కూడా ఆక్రమించుకున్నారనే ఆరోపణలపై ఆ స్థలాన్ని తనిఖీ చేశారు. పూర్తిగా మఠంకు సంబంధించిన వివరాలు సేకరించారు. ఈ వివరాలన్నీ హైకోర్టు అడ్వకేట్‌కు నివేదించనున్నారు. ఓ మఠం అక్రమనిర్మాణాలపై హైకోర్టులో 14వతేదీ విచారణ జరగనున్న నేపథ్యంలో శనివారం కమిషనర్ రావడం, ఇక్కడ పరిశీలించడం ఇప్పుడు సంచలనంగా మారింది. తిరుమలలో ప్రతిపక్షపార్టీలతో బాటు అమ్‌ఆద్మీకి చెందిన పార్టీ నేతలు కూడా అడ్వకేట్ కమిషనర్‌ను కలసి వివరాలు వెల్లడించారు. ఇప్పుడు తిరుమలలో ఏ మఠానికి లేనంత ప్రాధాన్యత ఓ మఠంకు కేటాయించడం, అందులోనూ అధికారపార్టీ నేతలకు ఆ స్వామి అంటకాగుతుండటం మరీ చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై తిరుమలలోని మఠం నిర్వాహకులు మాత్రం ఈ స్థలం కొనుగోలుచేశామని ,అందులోనే నిర్మాణాలు చేపట్టామని చెబుతున్నారు. మరీ 14వతేదీ హైకోర్టులో ఈ కేసు విషయంగా ఏమి తేలనుందనేది వేచిచూడాల్సిందేనని అమ్ ఆద్మీపార్టీ నేతలు చెబుతున్నారు.

## తిరుపతి లోక్‌సభ ఉపఎన్నికల దొంగ ఓట్ల వ్యవహారంలో మరొకరు సస్పెన్షన్

**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:రుపతి** లోక్‌సభ ఉప ఎన్నికల సందర్భంగా దొంగ ఓట్ల వ్యవహారం ఇప్పటికి అధికారులను టెన్షన్‌కు గురిచేస్తోంది.ఎన్నికల కమీషన్ ఆదేశాలకు అనుగుణంగా పలువురు అధికారు సస్పెండ్ అయ్యారు.మరొకరు తాజా సస్పెండ్ అయ్యారు. బయటి వ్యక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి తిరుపతిలో ఓటేశారంటూ విపక్షాలు ఆరోపించాయి. ఈవ్యవహారంలో ఇప్పటికే అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషాను సస్పెండ్ చేశారు. తాజాగా మరో అధికారిపై వేటు పడింది. విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్ చంద్ర మౌళీశ్వరరెడ్డి నేడు సస్పెండ్ అయ్యారు. 2021లో తిరుపతి ఉప ఎన్నికలు జరిగిన సమయంలో చంద్రమౌళీశ్వరరెడ్డి తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ గా ఉన్నారు. ఆతర్వాత ఆయన విజయవాడ మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు.

# తిరుమల సమాచారం

## నగరసంకీర్తనంతో పురందరదాసు ఆరాధన మహోత్సవాల ముగింపు



**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు శ్రీవేంకటేశ్వరస్వామి ప్రియభక్తుడు పురందరదాసు ఆరాధన మహోత్సవాలు నగరసంకీర్తనతో శని వారం ముగిశాయి. మూడురోజులపాటు జరి గిన పురందరదాసు ఆరాధనమహోత్సవాల్లో శనివారం ఉదయం ఆస్థానమండపంలో సుప్ర భాతం, సామూహిక భజన, నగం సంకీర్తనం, హరిదాస రంజని కళాకారులతో సంగీత కార్యక్రమం నిర్వహించారు. టిటిడి దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థాచార్యులు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడుకు చెందిన దాస సాహిత్య భజన మండళ్ళ సభ్యులు పాల్గొన్నారు.

## టిటిడిలో పనిచేయడం పూర్వజన్మసుకృతం

### - బదలీ అయిన జెఇఒ సదాభార్గవి




**తిరుమల,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేయడం పూర్వజన్మ సుకృతమని టిటిడి జెఇఒగా సుదీర్ఘకాలం పనిచేసి బదిలీఅయిన సదాభార్గవి తెలిపారు. దాదాపు నాలుగేళ్ళపాటు సమర్ధవంతంగా విదులు నిర్వహించానన్నారు. టిటిడిలో ఆరోగ్యం,విద్య విభాగాలతో బాటు ఇతర విభాగాలను ఆమె చక్కగా నిర్వహించారు. టిటిడిలో మొదటి మహిళ ఐఎఎస్ అధికారిణిగా సదాభార్గవి తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. ఇంతకాలం తనకు అన్ని విధాలా సహకరించిన ఉన్నతాధికారులు, ఉద్యోగులు, వివిధ విభాగాల అధికారులకు ఆమె దన్యవాదాలు తెలిపారు. విద్యాసంస్థలను, ఆస్పత్రులను చక్కగా అభివృద్ధిలోకి తీసుకెళ్ళారని పలువురు కొనియాడారు. టిటిడి నుండి బదిలీపై వెళ్ళిన సదాభార్గవికి తిరుపతిలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్ఒ నరసింహకిశోర్, సంక్షేమ విభాగం డిప్యూటీ ఇఒ స్నేహలత, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమ తదితరులు జెఈఒ సదాభార్గవి సేవలను, టిటిడికి అందించిన సమర్థవంతమైన బాధ్యతలు గురించి కొనియాడారు. సదాభార్గవిని ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికారు.

# న్యాయ వాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి

### న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి పని చేయాలి

### సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

**అనంతపురం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త బ్యూరో** న్యాయవాద వృత్తిని నైతిక విలువలతో కొనసాగించాలి. కక్షిదారులకు న్యాయం అందించే విషయంలో న్యాయవాదులకు, న్యాయ మూర్తులకు సమాన పాత్ర ఉంటుంది. న్యాయ వాదులు, న్యాయమూర్తులు వేరువేరు కాదని ఇద్దరూ కలిసి పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా పిలుపునిచ్చారు. అనంతపురం నగరంలోని జెఎన్టఇయు ఎన్టీఆర్ ఆడిటోరియంలో శనివారం వర్క్‌షాప్ ఫర్ యంగ్ అడ్వకేట్స్ కార్యక్రమం నిర్వహించారు.




సదస్సులో మాట్లాడుతున్న సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఆశానుద్దీన్ అమానుల్లా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా, గౌరవ అతిథులుగా న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, న్యూఢిల్లీ సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ఎస్‌విఎన్ భట్టి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులుగా హై కోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జడ్జిలు జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి, జస్టిస్ వి.దుర్గా ప్రసాద్‌రావు, జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, జస్టిస్ డాక్టర్ కె.మన్మధరావు, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ బి.శ్యామసుందర్, చెన్నై బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా వైస్ చైర్మన్ అండ్ అడ్వకేట్ ఎస్.ప్రభాకర్, ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ చైర్మన్ ఘంటా రామారావు, ఏపి స్టేట్ బార్‌కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.రామజగదీశ్వరరావు, అనంతపురం జిల్లా అండ్ సెషన్స్ జడ్జి జి.శ్రీనివాస్, బార్ అసోషియేషన్ ప్రెసిడెంట్ కె.విశ్వనాథ్‌రెడ్డి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ ఏ.రామిరెడ్డి, సీనియర్ అడ్వకేట్ గురు ప్రసాద్, సీనియర్, యువ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ అశానుద్దీన్ అమానుల్లా ఇంపార్టెన్స్ ఆఫ్ ఎథిక్స్ ఇన్ లీగల్ ప్రొఫెషన్ అనే అంశంపై ప్రసంగించారు. గత రెండు, మూడు దశాబ్దాల కిందట న్యాయవాదులే ప్రజా ప్రతినిధులుగా, కీలకమైన రంగాల్లో రాణించేవారని, కారణం న్యాయవాద వృత్తిపట్ల ప్రజలకు ఉన్న గౌరవం, నమ్మకం అలాంటిదని, తాజాగా యువ న్యాయవాదులు ఆ తరహా నైతిక విలువలు పెంపొందించుకోవాలని కోరారు. సామాజిక స్పృహతో పాటు నైతిక విలువలు పెంపొందించుకుంటేనే న్యాయవాదులు వృత్తిలో రాణిస్తారన్నారు. సమాజంలో అత్యంత విలువైన, సమాజ సేవకు దోహదపడే న్యాయవాద వృత్తిలో నైతిక విలువలు పాటించడం ముక్యమన్నారు. వృత్తిలో అత్యున్నతంగా ఎదగడానికి ఎలాంటి సత్వర మార్గాలు లేవని, అవి కేవలం తాత్కాలికంగా మాత్రమే ఉపశమనం కలుగుతుందని, సుదీర్ఘకాలం పాటు అంకితభావంతో కృషి చేస్తేనే విజయం సాధ్దిస్తుందన్నారు. అంతిమంగా ఉత్తమ న్యావాదిగా గుర్తింపు దక్కితేనే వృత్తిలో సఫలీకృతమైనట్లు భావించాలన్నారు. మనకు కక్షిదారుడు (క్లైయింట్) ముఖ్యం కావచ్చు, కానీ మనం వాదిస్తున్న కేసు కచ్చితమైనదా..? కాదా..? అనే అంశం మనకు మాత్రమే తెలుస్తుందన్నారు. న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడుకున్న పని అని, కేసులోతుల్లోని వివరాలు తెలుసుకునేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులకు పలు ప్రశ్నలు వేస్తుంటారని, ప్రశ్నలు వేసిన కారణంగా కోర్టు తమకు వ్యతిరేకంగా ఉందని న్యాయవాదులు భావించకూడదన్నారు. ఇరువైపులా వాదనలు విన్న న్యాయమూర్తులు, తీర్పులిచ్చే విషయంలో తీవ్ర ఒత్తిడికి గురువుతుంటారని పేర్కొన్నారు. తమ తీర్పుల ద్వారా కక్షిదారులకు అన్యాయం జరగకూడదని భావిస్తుంటారని తెలిపారు. తీర్పు చెప్పడం తేలికైన విషయం కాదని వ్యాఖ్యానించారు.

**న్యాయవాదులకు కట్-కాఫీ-పేస్ట్ వద్దు-జస్టిస్ ప్రశాంత్‌కుమార్ :**

న్యూఢిల్లీ, సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా జడ్జి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ఎఫెక్టివ్ కోర్టురూమ్ అడ్వొకసీ అనే అంశంపై మాట్లాడుతూ.. సమర్ధవంతమైన న్యాయవాదం దక్కాలంటే చట్టం దృష్టిలో అందరూ సమానమేనని భావనతో న్యాయవాదులు వృత్తిని ఆరంభించాల న్నారు. కేసు గురించి న్యాయమూర్తిని కేవలం 4 నుంచి 5 నిమిషాల్లోనే ఒప్పించగలన్నారు. ప్రస్తుత కాలంలో న్యాయవాదులు కట్, కాపీ, పేస్ట్ విధానం వినియోగిస్తున్నారని, ఈ విధానంతో సబ్జెక్టు పట్ల నిష్ణాతులు కాలేరని, కృత్రిమ మేదస్సు వినియోగించకుండా అంకితభావంతో కృషి చేయాలన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై శిక్షణ

**విజయవాడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల నిర్వహణపై రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు చెందిన ఇవీఎంల నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు రాష్ట్ర సచివాలయంలో శిక్షణా కార్యక్రమం జరిగింది.బీహార్ గోవా రాష్ట్రాలతో పాటు లడక్ లక్షద్వీప్ పుదుచ్చేరి చండీఘర్ కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులు ఆన్ లైన్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిచబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఆద్వర్యంలో నిర్వహించబడిన ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు సి ఇ ఓ ఎమ్ ఎన్ అధికారుల బృందం పాల్గొని ఇ వి ఎం ల నిర్వహణపై నోడల్ అధికారులకు సాంకేతిక సహాయకులకు సమగ్రమైన అవగాహన కల్పించారు. ఇ వి ఎం ల నిర్వహణలో ఎటువంటి సాధారణ సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైనా వాటిని తక్షణమే ఏ విధంగా ఎదుర్కోవాలనే అంశాలను ఈ శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఎన్నికలకు ముందు, తదుపరి ఇ వి ఎం లను ఏ విధంగా భద్రపర్చాలి ఎన్నికల సమయంలో వాటిని ఏ విధంగా తరలించాలి, ఇ వి ఎం ల మొదటి స్థాయి తనిఖా కమిషనింగ్ తోపాటు మొదటి, రెండవ రాండమైజేషన్ ఏ విధంగా చేయాలి, పనిచేయని ఇ వి ఎం లను ఏ విధంగా మరమ్మత్తు చేయాలి ఎన్నికల రోజు ఓట్ల లెక్కింపు రోజు వాటిని ఏ విధంగా వినియోగించాలి అనే పలు అంశాలపై శిక్షణ నివ్వడం జరిగింది. హైద్రాబాదు ఇ సి ఐ ఎల్ కు చెందిన సీనియర్ డి జి ఎం ఎ పి రాజు టెక్నికల్ మేనేజర్ ఎం శంకర్ ఇంజనీరు సి జి ఆధిత్య తదితరులతో పాటు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయపు పలువురు అధికారులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఢిల్లీలో చంద్రబాబు అమిత్‌షాను కలువలేదు

### నందమూరి లక్ష్మీపార్వతి



**విజయవాడ,ఫిబ్రవరి10,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాను కలవలేదని ఆంధ్రప్రదేశ్ తెలుగు,సంస్కృతి అకాడమి చైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆరోపించారు. ఆమె విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ ..టీడీపీ నుంచి చంద్రబాబు కార్యకర్తలే తరిమేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ,జనసేన పార్టీల మధ్య ఇప్పటికీ సయోధ్య లేదని వ్యాఖ్యానించారు.పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దారి తప్పిన బాణం అంటూ విమర్శించారు.చంద్రబాబు అంటేనే అవినీతి, అక్రమాలకు చిరునామా.ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ఇప్పుడు ఎలా ఉంది?చంద్రబాబు దుర్మార్గాలను టీడీపీ కార్యకర్తలు గ్రహించాలి.టీడీపీలో నుండి కార్యకర్తలే చంద్రబాబును తరిమేయాలి.బీజేపీ అధికారంలోకి వస్తుందని మోదీ పార్లమెంట లో చెప్పగానే చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు.గంటసేపు ఢిల్లీలో చంద్రబాబు కనపడలేదు.వెంటనే ఒకఫేక్ సర్వే బయటకు వచ్చింది.అలాంటి వ్యవహారాలు చేయటంలో చంద్రబాబు దిట్ట.ఎన్టీఆర్‌కీ,ఆయన పిల్లలకీ మధ్య చిచ్చు పెట్టిన వ్యక్తి చంద్రబాబు.ఇప్పుడు జగన్ కుటుంబంలోనూ చిచ్చు పెట్టాడు.జగన్ లాంటి వ్యక్తిని మళ్ళీ సీఎం చేసుకోవాలి.ఢిల్లీ వెళ్లిన చంద్రబాబు అమిత్‌షాను కలవలేదు.. కలిస్తే ఆఫోటో చూపించాలి.

చంద్రబాబు అందరికీ ఒంగి ఒంగి నమస్కారాలు పెడుతున్నారు. చంద్రబాబుకు గెలుపు మీద ఆశలు లేవు.అందుకే అన్ని సీట్లనూ బీజేపీకి ఇచ్చేందుకు సిద్ధపడ్డారు.టీడీపీకి ఈఎన్నికలతో ఎండింగ్ కార్డు పడుతుంది.షర్మిల దారి తప్పిన బాణం..చంద్రబాబు ఇచ్చిన స్క్రిప్టు చదవటమే షర్మిల పని అన్నారు.

## తిరుపతిలో ఓటరు ఎపిక్ కార్డుల తయారీలో రాజకీయనేతల పేర్లు బయటకు రావాలి

### తెలుగు యువత నిరసన



**తిరుపతి,ఫిబ్రవరి 10ప్రభాతవార్తప్రతినిధి** దేశంలోనే ఎక్కడా,ఎన్నడూ జరగని విధంగా తిరుపతినగరంలో 2021లో జరిగిన ఎంపి ఉప ఎన్నికల్లో ఎఫిక్ కార్డులు తయారు చేసి దొంగ ఓటర్లు సృష్టించి ఓట్లు వేయించడంలో ఉన్న రాజకీయ నేతల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో విధులు నిర్వహించిన అప్పటి కమిషనర్ ఐడి లాగిన్‌తో ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఎఫిక్‌కార్డులు బోగస్‌వి సృష్టించి దొంగ ఓటర్లు నమోదు చేయించారన్నారు. ఈ ఆరోపణలతో ఎన్నికల కమిషన్ ఇప్పటికే అప్పటి ఈఆర్ఒ ,కమిషనర్ గిరీషాను, తాజాగా ఉప కమిషనర్ చంద్రమౌళీశ్వరరెడ్డిని సస్పెండ్ చేయడంతో రాజకీయ నాయకుల పేర్లు బయటకు రావాలని తెలుగుయువత నాయకులు గగ్గోలుపెట్టారు. శనివారం ఈ వ్యవహారంపై పాత నగరపాలకసంస్థ కార్యాలయం వద్ద తెలుగుయువత రాష్ట్ర అధికారప్రతినిధి కంకణాల రజినీకాంత్‌నాయుడు, తెలుగుయువత కార్యదర్శి ఆర్‌పి శ్రీనివాసులు, సందీప్,ఖాజాషేక్, గాలిపవన్, ప్రశాంత్, ప్రసన్న,గోపి తదితరులు ప్లకార్డులు చేతబట్టి నిరసన తెలిపారు. దొంగ ఓటర్లను తయారుచేసి ఓట్లు వేయించిన వైసిపి నేతలు ఎవరనేది ఎన్నికల కమిషన్ వెలుగులోకి తేవాలని కోరారు. ఇప్పటికే ఈ వ్యవహారంపై సస్పెండ్‌కు గురైన గిరీషా, చంద్రమౌళీశ్వర్‌రెడ్డిలను కేంద్రఎన్నికలసంఘం, రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌లను విచారణ చేయాలన్నారు.

## భార్యా బిడ్డలను చంపిన రామకృష్ణ ఆత్మహత్య


### యాడికిలో జరిగిన ఘటన

**యాడికి(తాడిపత్రి), ఫిబ్రవరి10, ప్రభాతవార్త:** 'నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నన్ను క్షమించు చంద్రావతి' అంటూ చేతిపై చివరి రాతలు రాసుకొని రైలు కిందపడి బలవన్మరణం పొందాడు యాడికిలో భార్య, బిడ్డలను చంపిన హంతకుడు రామకృష్ణ. అంతర్జాల జూదమనే వ్యసనానికి బానిసై, ఆర్థిక ఒత్తిళ్ల తాళలేక భార్య, బిడ్డను చంపి తాను కూడా బలవన్మరణానికి పాల్పడటంతో వారి పెద్దకూతురు శానిత కృష్ణ సర్వం కోల్పోయి అనాథలా మిగిలింది. చరవాణిలో ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడుతూ చేసిన కష్టమంతా అందులోనే కోల్పోతుంటే చూడలేక ఆవేదన వ్యక్తం చేసిన భార్య చంద్రావతిని చంపి, అభం శుభం తెలియని 9 నెలల చైత్రిక కృష్ణపై 10 కిలోల బియ్యం బస్తా ఉంచి ఊపిరి తీసిన రామకృష్ణ మానసిక స్థితి ఎంత దౌర్భల్యంగా మారిందోనని బంధువులు శుక్రవారం ఆవేదన వ్యక్తం చేశారు. హతులు చంద్రావతి, చైత్రిక కృష్ణల మృతదేహాలను చూసిన తర్వాత రామకృష్ణ బంధువుల్లో ఒకరు అతను కూడా ఎక్కడో చోట చనిపోయి ఉంటాడని శుక్రవారమే వ్యాఖ్యానించడం గమనార్హం. భార్య, బిడ్డల మృతదేహాలకు శవపరీక్ష కూడా పూర్తి కాకనే రామకృష్ణ కూడా తాడిపత్రి మండలం పెద్దపొలమడ వద్ద రైలుకింద పడి బలవన్మరణం పొందాడు. ఆత్మహత్యకు పాల్పడుతూ చేతిపై "నేను కూడా శాశ్వతంగా లేకుండా పోతున్నాను. నిన్ను కాపాడుకోలేక పోయాను. నన్ను క్షమించు చంద్రావతి " అంటూ రాసుకొని రైలుకింద పడ్డాడు. సమా చారం అందుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తల్లి, చెల్లి ఎందుకు చని పోయారో తెలి యని అయోమయంలో ఉన్న పెద్దకూతురు శానిత కృష్ణ ఇప్పుడు తండ్రిని కూడా కోల్పోయి అనాథగా మిగిలింది. ఒక వ్యక్తి వ్యసనానికి మూడు ప్రాణాలు బలయ్యాయని స్థానికులు చర్చించుకోవడం కనిపించింది.



రామకృష్ణ (ఫైల్‌ఫొటో)

కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విన్యాసాలు మాని ఆ ప్రాజెక్టును ఏ రూపంలో ఉపయోగించుకోవాలో నిర్ణయం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. రానున్న వేసవిలో కాళేశ్వరం మరమ్మతులు పూర్తి చేయాలి. నైరుతి రుతుపవాలు మొదలైతే ఇంకా ప్రాజెక్టు దెబ్బతినే అవకాశం ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో ప్రధానబ్యారేజి మేడిగడ్డ భవితవ్యం ఆప్రాన్ పొడవుపెంచితే అందులో నీటిని నిలుపుకోవడానికి వీలవుతుందని సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్ పూనే నిపుణులు అభిప్రాయపడుతున్నారు. తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు సాంకేతికపరమైన లోపాలను సవరించడానికి సిడబ్ల్యుపిఆర్ఎస్ పూనే ఇంజనీర్లను సంప్రదించారు. నీటి వేగం సెకన్‌కు 3.6మీటర్లు మించి ఉండకూడదు కానీ మేడిగడ్డలో నీటి వేగంలో మార్పు



ఉన్నట్లు పూనే అధికారులు గుర్తించినారు. నీటి వేగంకు అనుగుణంగా మేడిగడ్డ వద్ద ఆప్రాన్ పొడవు 50నుంచి 60అడుగల వరకు పెంచితే నీటిని నిల్వచేయడానికి అదే విధంగా బ్యారేజి కట్టడం దెబ్బతినకుండా ఉండటానికి వీలవుతుందని సిడబ్ల్యు పిఆర్‌సి నివేదికలో పేర్కొనట్లు విశ్వసనీయంగా తెలిసింది. అదేవిధంగా టిఎస్ఇఆర్ఎస్ నిపుణులు కూడా సుందిళ్ళ అన్నారం బ్యారేజి ఆప్రాన్ పొడవు 40నుంచి 50 వరకు పెంచాలని భావిస్తున్నారు. వరద వచ్చినప్పుడు గేట్లుఎత్తితే ఆప్రాన్ దాటినీళ్ల పడటంవల్లప్రాజెక్టుపై భారంపడుతుందని దానిని సవరించాలంటే ఆప్రాన్ పొడవుపెంచాలని సిడబ్ల్యుపి ఆర్‌సి నివేదికలోపేర్కొన్నట్లు తెలిసింది. నీటిమట్టం ఎక్కువగా ఉన్నప్పుడు ఎనర్జిడిస్‌పేషన్ అరెంజ్‌మెంట్ బ్యారేజి దిగువన సిల్లింగ్ బేజిన్‌పొడవు వెడల్పు నమూనాలు నీటివేగంకు అనుగుణంగా డిజైన్‌చేయాలని నిపుణులు నివేదించారు.

# కాళేశ్వరం భవిష్యత్‌పై కొనసాగుతున్న అనిశ్చితి

భాగ్యనగర్ భాస్కర్ కుమార్

కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భవితవ్యంపై నీలినీడలు ఆవరించాయి. మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజి 21 అక్టోబర్ 2023న పెద్దశబ్దంతో కుంగిపోవడంతో జలాశయంలో నిల్వ ఉన్న10.33టిఎంసిల నీటిని కిందికి విడుదల చేసి ఖాళీ చేశారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగిన కొద్దిరోజులకే అన్నారం సరస్వతి బ్యారేజికి బుంగపడింది. కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టు ఉపయోగంలోకి వస్తుందా లేక వృధా అవుతుందా అని రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో అనిశ్చితి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ వైఫల్యంను అక్రమాలను వెలుగులోకి తెచ్చేందుకు సిట్టింగ్ జడ్జీతో విచారణ జరుపుతామని ప్రకటించింది. సుప్రీంకోర్టును కూడా సిట్టింగ్ జడ్జీని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది. జడ్జీని కేటాయించడం తమకు సాధ్యం కాదని రిటైర్డు జడ్జీతో విచారణ చేసుకోవాలని సుప్రీంకోర్టు రాష్ట్రప్రభుత్వంకు ఇటీవలే తెలిపింది. మరోవైపు రాష్ట్రప్రభుత్వం జనవరి 9న విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు కూడా ఆదేశించింది. విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాజీవ్‌రతన్ ఇటీవలే మధ్యంతర నివేదిక కూడా అందించారు. కాఫర్ డ్యామ్ తొలగించకపోవడం కూడా నీటి ప్రవాహం వేగంలో మార్పుల కారణంగా సెకాంట్‌ఫైలింగ్ విధానం నుంచి కూడా నీటిప్రవాహం కారణంగా లీకేజి ఏర్పడిందని దీనికి కారణం కాంట్రాక్టుసంస్థ నిర్లక్ష్యం, నీటిపారుదల శాఖ అధికారుల బాధ్యతారాహిత్యం కలిసి మేడిగడ్డ బ్యారేజీ వైఫల్యంకు కారణం అయిందని పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టులో అంతర్భాగమైన మేడిగడ్డ బ్యారేజి విషయంలో ఇఎన్‌సి అధికారులు నిబంధనలు ఉల్లంఘించారని బ్యారేజి పనులు పూర్తికాకపోయినా పలుమార్లు పలు తేదీలు వేసి వర్క్‌కంపీట్ సర్టిఫికెట్ ఇచ్చారని కాంట్రాక్టర్ బ్యాంకు గ్యారెంటీలను కూడా విడుదల చేశారని విజిలెన్స్‌అధికారులు నివేదికలో పేర్కొన్నారు. మేడిగడ్డ బ్యారేజిలో చాలావరకు నిబంధనలకు విరుద్ధంగా సబ్‌కాంట్రాక్టర్ చేత కట్టించబడ్డాయి. ముఖ్యంగా ఇప్పుడు కుంగుబాటుకు గురైన ఎడవబ్లాక్ దాని ఇరువైపుల ఉన్న ఆరవబ్లాక్, ఏనిమిదవ బ్లాక్ సబ్‌కాంట్రాక్టర్ కట్టినట్లు విజిలెన్స్ అధికారలు నిగ్గుతేల్చు నివేదిక ఇచ్చారు. కాగ్ నివేదిక కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ఆర్థికంగా లాభదాయకం కాదని ఒకవేళ 2024-25 ఆర్థిక సంవత్సరం మేడిగడ్డ మరమ్మతులు పూర్తిచేసినా దాని అప్పుకిస్తి,వడ్డీ, నిర్వహణ ఖర్చుల కింద 25,109,41 కోట్లు వ్యయం చేయాల్సి వుంటుందని కాగ్ నివేదిక పేర్కొంది. కాగ్ నివేదిక ప్రకారం కాళేశ్వరం రిడిజైన్ ఖర్చులు నాలుగు వందల శాతం పెరిగింది. ప్రారంభంలో ప్రాజెక్టు వడ్డీభారం ప్రాజెక్టు వ్యయంలో పదిశాతం రూ.8191కోట్లుగా అంచనా వేశారని అయితే ఖర్చులు విపరీతం



గా పెరగడంతో ప్రస్తుతం రూ.15000కోట్లకు పెరిగిందని నివేదిక జతపరిచింది. కాళేశ్వరం ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ అత్యధిక వడ్డీకి తక్షణ అవసరాల కోసం 539.56 కోట్లరూపాయలు రుణంగా తీసుకొందని దీనివల్ల అత్యధికంగా రూ.8.51 కోట్ల రూపాయలు తప్పించుకోలేని భారం రాష్ట్రప్రజల మెడకు పడింది. ప్రపంచంలోనే భారీ లిఫ్ట్‌ఇరిగేషన్ ప్రాజెక్టును గోదావరి నదిపై కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూపాలపల్లి జిల్లాలో నిర్మించారు. కాళేశ్వరం విద్యుత్ వ్యయం 4,148 కోట్లు అని అంచనా వేయగా,వాస్తవానికి విద్యుత్ వ్యయం 9,400 కోట్లకు పెరిగింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రత్యామ్నాయ మార్గాలను గుర్తించకుండా రీ ఇంజనీరింగ్ చేయడంతో ప్రాజెక్టు వ్యయం 81000 కోట్లకు పెరిగిందని కాగ్ పేర్కొంది. ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రతిపాదించిన ప్రాజెక్టు 16.4లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చేదని అయితే దానితో పోల్చితే కొత్త ప్రాజెక్టు 24.96లక్షలకు నీరు అందించే అవకాశం ఉండేదని ఐతే దాని ఖర్చు 1.2 లక్షల కోట్లు మించి ఉందని అని ఆయన అన్నారు. కాళేశ్వరంపై కంట్రోల్ అండ్ ఆడిట్ జనరల్ రాష్ట్రానికి నివేదిక అందించింది. శాసనసభలో, మండలిలో ప్రవేశపెట్టేందుకు వీలుగా నివేదిక ఇచ్చినట్లు కాగ్ పేర్కొంది. కాళేశ్వరం ప్రాజెక్టు ప్రణాళిక,పనులు, అంచనా వ్యయం, అనుమతులు, ఆర్థికవనరులు, సమీకరణ, కాగ్ ఆడిట్ నివేదిక అభ్యంతరాలు లేవనెత్తింది. కాళేశ్వరం పనులు పురోగతి, అంచనా వ్యయాలు,డిజైన్ భూసేకరణ, టెండరింగ్ విధానంపై పూర్తిగా ఆడిట్‌చేశారు. ప్రాజెక్టుపై కాగ్ ఇచ్చిన నివేదిక శాసనసభ,మండలిలో ప్రభుత్వం నివేదించనుంది. మేడిగడ్డ ప్రాజెక్టు బీటలవారి కుంగిపోవడానికి సెకాంట్‌ఫైల్ విధానమే కారణమని ఇంజనీర్ నిపుణులు అంటున్నారు.సెకాంట్‌ఫైల్ విధానంతో దేశంలోనే తొలిసారి కాళేశ్వరంలిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మించారు. ఈసంస్థ కట్టిన ఎల్అండ్ టి కూడా సెకాంట్‌ఫైల్ విధానంపై అనుభవరాహిత్యం ఉండటంతో తెలంగాణ సమాజానికి ఒక గుదిబండగా మారింది.సెకాంట్ ఫైల్డ్ వాల్ అనేది నేల కోతకు గురికాకుండా అదేవిధంగా నీరుచొచ్చుకొని రాకుండానిరోధిస్తూ ప్రైమరీఫీమేల్ ఫైల్స్, సెకండరీ మేల్ ఫైల్స్ రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయడం జరుగుతుంది. స్టీల్‌తో చేసిన బార్‌కేజ్‌లు డబ్ల్యు,హెచ్ లేదా ఐ బీమ్ విభాగాలతో మూడు నుంచి ఐదు అంగుళాల వరకు పెనవే సుకోని వుంటాయి. సెకాంట్ ఫైలింగ్ విధానం ఇంతవరకు భారతీయ ఇంజనీర్లకు కూడా అనుభవం లేదు. సెకాంట్‌ఫైలింగ్ విధానం సరిగా అమలు చేయకపోవడతో నీరుచొచ్చుకుపోయి రాఫ్ట్‌ల కింద ఇసుక కొట్టుకుపోయి పునాదులు బలహీనపడటానికి కారణం కావొచ్చని ఇంజనీరింగ్ నిపుణులు అంటున్నారు. మెటిరియల్ వాడకంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదనే వాదనను నిపుణులు కొట్టిపారేస్తున్నారు. ఎం25 కాంక్రిట్ వాడారాని ఇంత కంటే గొప్ప మెటిరియల్ ఉండదని అయితే సెకాంట్‌ఫైలింగ్ విధానమే వల్లనే ప్రతి బ్లాక్ నుంచి ఇసుక కొట్టుకుకొని పోడంతో రాఫ్ట్‌పౌండేషన్ అప్పర్ ఆప్రాన్ డౌన్ ఆప్రాన్ రెండు మీటర్లు, నాలుగు మీటర్లు మందంతో ఉన్నా కూడా దానిపై గేట్లబరువు ఇతరలోడ్ పెరగడం కూడా మేడిగడ్డ 7వబ్లాక్‌లోని 19,20,21 పియర్స్ కుంగుబాటుకు కారణమైంది. 8బ్లాక్‌లు 87 పియర్స్‌తో నిర్మించిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని మేడిగడ్డ ప్రాజెక్టులో 5,6 బ్లాక్‌ల నుంచి కూడా అత్యంత బరువైన దిమ్మెలు కూడా వందమీటర్ల దూరం వరకు కొట్టుకుని పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. సెకాంట్‌ఫైలింగ్ విధానంలోని లోపాలను వెల్లడించాలంటే అంతర్జాతీయ ఇంజనీరు నిపుణుల సహకారం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌లోని లక్ష్మీ,సరస్వతి, పార్వతి బ్యారేజీల డిజైనింగ్, నిర్మాణం, నిర్వహణ లోపభూయిష్టంగా వుండటంవల్లే గత మూడు సంవత్సరాలుగా అనేక సమస్యలు తలెత్తుతూనే ఉన్నాయి.పియర్స్ దిమ్మలు పగుళ్ల వారుతున్నా అధికారులు కనీసం తనిఖీ చేసుకోలేదు. దీనితో జాతీయ డ్యామ్ సేఫ్టీ ఆథార్టీ మేడిగడ్డలో నీటిని నిల్వచేయ వద్దని చెప్పడంతో అందులోంచి నీటిని విడుదల చేశారు. నేషనల్ డ్యామ్‌సేఫ్టీ ఆథార్టీ అడిగిన సమాచారం ఇవ్వకుండా తాత్సారం చేయడం కూడా పలు అనుమానాలుకు తావుఇస్తున్నది. ఇటీవలవిజిలెన్స్ డైరెక్టర్ రాజీవ్ రతన్ మేడిగడ్డ సందర్శించి రాజీవ్ రతన్ బృందం రెండు రోజులుగా మహదేవ్‌పూర్‌లో తనిఖీ చేసి నివేదికను కూడా సిద్ధం చేశారు. హార్డ్‌డిస్క్‌లు,ఫైళ్లు ఇంకా ఎక్కడ దాచినారనే విషయంలో పక్కా సమాచారం ఆయన సేకరించారు. కాళేశ్వరం నుంచి అధికారుల బృందం మేడిగడ్డ బ్యారేజి వరకు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఏడో బ్లాక్‌లో దెబ్బతిన్న పియర్స్‌ను కూడా రాజీవ్‌రతన్ బృందం పరిశీలించింది.మేడిగడ్డప్రాజెక్టు మరమ్మతులు చేసే ముందు అంతర్జాతీయ నిపుణలతో విచారణచేయిస్తేనే దాని మరమ్మతులు చేయడానికి నిర్ణయం తీసుకోవాలి. సెకాంట్‌ఫైలింగ్ విధానంపై అనుభవంలేని సంస్థ నిర్మించిన ఈ ప్రాజెక్టుకు ఇదే సమస్య మరికొన్ని రోజుల్లో ఇతర బ్లాక్‌లకు విస్తరించే అవకాశం లేకపోలేదు. కేంద్రజలశక్తి సంస్థ కేంద్ర జలసంఘం కమిటీ నిపుణులు విదేశీ సాంకేతిక నిపుణుల సహకారం తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనావుంది.కాళేశ్వరం లాంటి నిరర్థక ఆస్తులు పెంచుకుంటూ తెలంగాణ ప్రజలకు భారం చేయడం మా విధానం కాదంటూ కొత్త ప్రభుత్వం ఓట్ అన్ అకౌంట్ బడ్జెట్లో పేర్కొంది. ●

---

మహారాష్ట్ర

# చీలికే ఏలిక!

ఎ.వి.వి ప్రసాద్

ఒకపార్టీపై పూర్తి అధికారం దానిని స్థాపించిన వారిదా? చీలిక తెచ్చినవారికా? ఇటీవలి కొన్ని పరిణామాలను పరిశీలిస్తే ఇదే ధర్మ సందేహం కలుగుతుంది. గతవారం ఎన్సీపిపై అధికారం అజిత్ పవార్‌దే నంటూ ఇసి తీర్పు చెప్పింది.దానికి కొద్ది రోజుల ముందు శివసేనపై పూర్తి అధికారం ఏక్‌నాథ్ షిండేకే అంటూ ఇసియే మరో తీర్పు చెప్పింది. అంటే, రెండు ఉదంతాలలోను చీలిక వర్గానికే ప్రాధాన్యం లభించింది. శివసేనలో చీలిక తెచ్చి, తమ గ్రూపుతో బిజెపితో చేయి కలిపిన షిండే ముఖ్యమంత్రికాగా, ఎన్సీపిలో చీలిక తెచ్చి తమ గ్రూపుతో కలిసి బిజెపి ప్రభుత్వంలో చేరిన అజిత్ పవార్ డిప్యూటీ ముఖ్యమంత్రిఅయ్యారు. షిండే శివసేనలో ఉన్నా, అజిత్ ఎన్సీపిలో ఉన్నా ఇప్పట్లో వారికి ఆ అధికారం అవకాశాలు వచ్చి ఉండేవి కావు. కానీ పార్టీల్లో చీలిక తేవడంతో సమీకరణాలు మారిపోయాయి. అధికారాలు చేతికి అందాయి. చీలిక వర్గానికి ప్రాధాన్యత ఏర్పడడానికి కారణం వారికి 'బలగం' పెద్దది కావడమే. పార్టీని స్థాపించి, ఇంతకాలం దాన్ని నడిపించి, కొన్ని సందర్భాల్లో అధికారంలోకి కూడా తెచ్చిన వారికి ఇక ఆ పార్టీపై అధికారం లేదు, వారు తమ వర్గానికి మరో పేరు పెట్టుకోవాలని సూచిస్తే అది ఎంతవరకుసబబు? అనే ప్రశ్న కూడా ఉత్పన్నమవుతుంది. కొన్ని దశాబ్దాల క్రితం శివసేనపార్టీని ఏర్పాటు చేసి దేశ రాజకీయాలలో చక్రం తిప్పిన నేత బాల్ థాకరే. ఆయన ఉన్నంత వరకు ఆ పార్టీ ఎంతో పటిష్టంగా నడిచింది. తర్వాత ఆయన కుమారుడు ఉద్ధవ్ కూడా పడుతూ లేస్తూ మొత్తానికి పార్టీని నడిపించారు. తగినంత మెజారిటీ లేకపోయినా బిజెపితో జతకట్టి అధికారంలోకి వచ్చారు. అయితే అది స్వల్పకాలమే అయింది. ఉద్ధవ్‌కు తగినంత బలం లేదని తెలియడంతో పార్టీలో చీలిక తేవడానికి చాలా ప్రయత్నాలే జరిగాయి. చివరికి షిండే నాయకత్వంలో ఓ బలమైన వర్గం బయటకు రావడం,బిజెపితో చేతులు కలిపిప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగాయి.గతయేడాది జులైలో ఎన్సీపిలోని మెజారిటీ ఎమ్మెల్యేలతో అజిత్‌పవార్ వేరుకుంపటి పెట్టి, ఆ వెంటనే శివసేన (షిండే),బిజెపి ప్రభుత్వంలో చేరి డిప్యూటీ సిఎం బాధ్యతలు చేపట్టారు. ఆయనతోపాటు మరో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు కూడా మంత్రి పదవులు లభించాయి. దానితో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హతవేటు వేయాలని ఎన్సీపి శరద్‌పవార్ వర్గం ఫిర్యాదు చేసింది. అయితే సంఖ్యాబలం తమకే అధికంగా ఉన్నందున తమ వర్గమే అసలైన ఎన్సీపి అని అజిత్ పవార్ క్లెయిమ్ చేశారు. అప్పటి నుంచి యేడాది పాటు సాగిన పోరు గత మంగళవారం (6,ఫిబ్రవరి) ఒక కొలిక్కివచ్చింది. అజిత్‌పవార్ వర్గమే



అజిత్‌పవార్

అసలైన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీఅని కేంద్రఎన్నికల సంఘం ప్రకటించింది. ఆ పార్టీ ఎన్నికల గుర్తు 'గడియారం' కూడా అజిత్ వర్గానికే కేటాయిస్తూ ఇసి తీర్పు చెప్పింది. తనదే అసలైన ఎన్సీపి అంటూ అజిత్‌పవార్ దాఖలు చేసిన పిటిషన్‌పై గత ఆరు నెలల్లో 10సార్లు విచారణ జరిపిన ఇసి చివరికి శరద్‌పవార్‌ను పక్కన పెడుతూ అజిత్‌కే అందలం అందించింది. రాజ్యసభ సీట్లకు ఎన్నికలు సమీపిస్తుండడంతోశరద్‌పవార్ వర్గానికి 'నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీ -శరద్‌చంద్ర పవార్' పేరును ఖరారు చేసింది. పార్టీ గుర్తుగా పవార్ గ్రూపు,'మర్రి చెట్టు'ను కోరింది. ఇప్పుడు ఈ పేరు, గుర్తుతోనే పవార్ ఎన్సీపి రాజ్యసభ ఎన్నికలకు, తర్వాత లోక్‌సభ ఎన్నికలకు వెళ్లవలసి ఉంటుంది.ఎన్నికలకు వ్యవధి అతి తక్కువగా ఉండడంతో కొత్తపేరు, కొత్త గుర్తుతోపవార్ గ్రూపు ఎన్నికలను ఎంతవరకు ఎదుర్కొనగలుగుతుంది? సందేహమే. ఈపరిణామంపై సుప్రీం కోర్టుకు వెళ్తామని శరద్‌పవార్ కుమార్తె సుప్రియా సూలే ప్రకటించారుగానీ, దానివల్ల వెంటనేవారికి అనుకూలమైన ఫలితం లభించకపోవచ్చు. ఈ లోగా రాజ్యసభ, లోక్‌సభ ఎన్నికలు పూర్తయిపోతాయి. ఆ తర్వాత విషయం పలుచబడుతుంది. క్రమంగా అజిత్‌పవార్ వర్గమే అసలైన ఎన్సీపిగా ప్రజలలో కూడా బలపడుతుంది. మరి శరద్ పవార్ పరిస్థితి?దేశ రాజకీయాలలో'స్ట్రాంగ్‌మాన్'గా పేరు తెచ్చుకొన్న పవార్ కాంగ్రెస్‌లో చక్రం తిప్పి ప్రధాని పదవికూడా అధిష్ఠిస్తారనుకొన్నారు. కానీ అప్పట్లో పార్టీకి సోనియా గాంధీ నాయకత్వం వహించడాన్ని తిరస్కరిస్తూ పార్టీ నుంచి సస్పెండ్ కూడా అయ్యారు. ఆ తర్వాత మరో ఇద్దరు అసమ్మతి నేతలు పిఎ సంగ్మా, తారిఖ్ అన్వర్‌తో కలిసి నేషనలిస్ట్ కాంగ్రెస్‌పార్టీని స్థాపించారు.పాతికేళ్ల క్రితం అదో సంచలనం. ఇప్పుడు ఆయన స్థాపించిన పార్టీ ఆయనకు కాకుండా పోవడం ఇదో సంచలనం. అటు శివసేన, ఇటు ఎన్సీపి ఇలా వాటిస్థాపకులకు దక్కకుండా పోవడం వెనుక బిజెపి హస్తం ఉన్నదనే ఆరోపణలూ ఉన్నాయి. లోక్‌సభకు ఎన్నికలు సమీపిస్తున్న వేళ శివసేనలోని ఆధిక్యవర్గం,ఎన్సీపిలోని ఆధిక్యవర్గం బిజెపితో చేతులు కలపడంతో సమీకరణాలు మారవచ్చు. మొత్తం మీద బిజెపికి మద్దతునిచ్చే పార్టీలు,సీట్లు దీనివల్ల బాగా పెరగవచ్చు. ఫలితాలు మారవచ్చు. కానీ అసలు శివసేన, అసలు ఎన్సీపి ఇప్పట్లో కోలుకోలేకపోవచ్చు. శరద్‌పవార్ ఎన్సీపిలో సుప్రియాసూలే, జయంత్ పాటిల్ వంటి కొందరు ముఖ్యనేతలు ఉన్నా వారుతిరిగి పార్టీని పూర్వస్థితికి తేలేకపోవచ్చు. శాసనసభలో కనిపించే బలాబలాలతో పార్టీల చరిత్రలే మారిపోతున్నాయి. శివసేన, ఎన్సీపి పరిణామాల నేపథ్యంలో ప్రాంతీయ పార్టీలు తమ నియమావళి, అంతర్గత ప్రజాస్వామ్యం విషయంలో మరింత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం కనిపిస్తోంది. ఆ రెండిటికి ప్రాధాన్యం తగ్గడం వల్లనే ఆ రెండు ప్రాంతీయ పార్టీలకు ఇటువంటి విషాదకర పరిస్థితి ఏర్పడింది. అందుకే ఈ పరిణామాల నుంచి మిగిలిన ప్రాంతీయ పార్టీలు గుణపాఠాలను నేర్చుకోవలసి ఉంది. చీలిక వర్గాలు ప్రధాన పార్టీలుగా మారిన పరిణామం ఎన్నికలలో ఎటువంటి ఫలితాలనిస్తుందో చూడాలి. ఈ ప్రయోగాలు విఫలమైతే సమీకరణాలు మళ్లీ మారిపోవచ్చు. ●

---

పాకిస్థాన్

# సంకీర్ణం వైపే మళ్లీ పాక్ అడుగులు!

గన్ని మోహన్

ఒకవైపు ఉగ్రవాదం, మరోవైపు ఆర్థిక సంక్షోభం, రాజకీయ అస్థిరత అన్ని రంగాల్లోను ఘోరంగా దెబ్బ తిన్న పాకిస్థాన్‌లో ఈవారం జరిగిన ఎన్నికలు ఇప్పుడు ప్రపంచ దేశాల దృష్టిమళ్లించాయి. అవినీతి, అవకతవకలతో పదవీచ్యుతిపొందిన క్రికెటర్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైలునుంచే రాజకీయాలు నడుపుతున్న సంగతి తెలిసిందే.మరోపక్క చిన్నచితకా పార్టీలన్నీ కూటమిగా ఆవిర్భవించి ఏర్పాటుచేసిన సంకీర్ణ ప్రభుత్వంలో మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్ సోదరుడు షెహబాజ్ షరీఫ్‌ప్రధానిగా వ్యవహరిస్తున్నారు. ఆయన హయాంలోనే వచ్చిన ఈ ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణం దిశగానే నడుస్తున్నది. ఏపార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. సకాలంలో జరిగిన ఎన్నికలతో సుస్థిర ప్రభుత్వం ఏర్పడితే పాకిస్థాన్‌ను వెంటాడుతున్న అనిశ్చితి మొత్తం తొలగిపోతుందని ప్రపంచస్థాయి నిపుణులందరూ పేర్కొంటున్న తరుణంలో ప్రస్తుతంనవాజ్‌షరీఫ్, పాకిస్థాన్ పీపుల్స్‌పార్టీ ఇతర మరో రెండు మూడు పార్టీలు కలిపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అప్పుడే సిద్ధమయ్యాయి. మరోపక్క ఇమ్రాన్‌ఖాన్ పార్టీ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీచేయడంతో వారుసైతం ఎన్నికల్లో గణనీయంగా గెలుస్తున్నారు. ఈనేపథ్యంలో ఎవరికి వారే మాదే మెజార్టీ, మేమే ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం అని ఘంటాపథంగా చెపుతున్నా పాక్ రాజకీయ పరిస్థితులు చూస్తుంటే మళ్లీ సంకీర్ణం దిశగానే అడుగులు పడుతున్నాయి. 265స్థానాలకు జరిగిన పోలింగ్‌లో 245స్థానాలకు లెక్కింపు పూర్తిచేసారు. వాటిలోనే ఇమ్రాన్ అభ్యర్థులు స్వతంత్రులుగా పోటీచేసినవారే 98 మంది గెలిచారని వారు చెప్పుకుంటున్నారు. అలాగే నవాజ్ పార్టీ 69స్థానాలు, పాక్ మాజీ ప్రధాని బేనజీర్ భుట్టో స్థాపించిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 51 స్థానాల్లో గెలిచినట్లు ప్రకటించుకున్నాయి. మిగిలిన స్థానాలు చిన్నపార్టీలు,ఇతర స్వతంత్ర అభ్యర్థులు గెలిచినట్లు సమాచారం. ఓపక్క ఎన్నికలు జరుగుతున్నా మరోపక్క మిలిటెంట్ దాడులు కూడాపెరిగిపోయాయి. పోలింగ్‌రోజుననే విధ్వంసం జరిగింది. దీనితోప్రభుత్వం ఏర్పాటుచేసే సత్తా మాకే ఉందంటూ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ తన లాహోర్ నివాసం నుంచి పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మరోపక్క చిన్నపార్టీలన్నీ కలిసిరావాలని, దేశాన్ని సుడిగుండం నుంచి బయటపడేయాలంటే మళ్లీ మనమే ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవాలంటూ పిలుపునిచ్చారు.గాయపడిన దేశం కోలుకునేలా అందరూ కలిసిరావాలని ఆయన ఇతరపార్టీల నేతలకు సూచిస్తున్నారు.వారం రోజుల్లోనే మూడుసార్లు శిక్షపడి ఎన్నికల్లో పోటీకి అనర్హతవేటు పడిన ఇమ్రాన్‌పార్టీ కూడా తమ అభ్యర్థులను స్వతంత్రులుగా బరిలోకి దించింది.వారుసైతం



నవాజ్‌షరీఫ్

మెజార్టీస్థానాల్లో గెలుస్తూ నవాజ్‌పార్టీకి పోటీగా నిలిచారు.నాలుగేళ్లపాటు రాజకీయ శరణార్థిగానే లండన్‌లో ఉండిపోయిన నవాజ్‌షరీఫ్ ఎట్టకేలకు తన సోదరుడు ప్రధాని కావడంతో పాకిస్థాన్‌కు రాగలిగారు.క్రియాశీలక రాజకీయాల్లో పాల్గొంటున్నారు. ఇప్పుడు మళ్లీప్రధాని పదవిని చేపట్టే లక్ష్యంతో ఉన్న నవాజ్ చిన్నపార్టీలతో అప్పుడే మంతనాలు ప్రారంభించారు. మరోపక్క ఇమ్రాన్‌ఖాన్ మద్దతుదారులంతా సమావేశమై జైలులో ఉన్న ఇమ్రాన్‌ను కలిసి ఆయన నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ రాజకీయాలు గంటగంటకూ మారిపోతున్నాయి.ఎన్నికలు పూర్తయి ఎన్నికల కమిషన్ అధికారిక సంఖ్యను ప్రకటించాక మాత్రమే ప్రభుత్వం ఏర్పాటు అంశం తెరపైకి రావాల్సినప్పటికీ ఇప్పటినుంచే నవాజ్, ఇమ్రాన్ మద్దతుదారులు ఎవరికివారు పార్టీలతో సంప్రదింపులు జరుపుతున్నారు. దీన్ని బట్టిచూస్తే ఏపార్టీ అధికారంలోకి వచ్చినా సంకీర్ణప్రభుత్వమే పాక్‌లో మళ్లీ పగ్గాలు చేపడుతుందన్నది తేలిపోయింది. అయితే పాక్‌లో ఉన్నసంక్లిష్ట ఎన్నికల వ్యవస్థలో స్వతంత్రులు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేరు. ఎందుకంటే కొన్ని రిజర్వుడు స్థానాలు కూడా ఉంటాయి.వీటిని ఏపార్టీ ఎక్కువ స్థానాలు గెలిస్తే వారికే కేటాయిస్తారు. అయితే స్వతంత్రులకు ఏదేని పార్టీలోచేరే అవకాశం మాత్రం ఉంటుంది. పాక్‌లో ఉన్న అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్లు కూడా కుప్పకూలాయి. ఎన్నికల ఫలితాల జాప్యంకూడా కొంతకారణం అయింది. అణ్వాయుధ సామగ్రి దేశంగా ఉన్నపాక్‌ను మొత్తంగా చూస్తే మిలిటరీ నియంత్రిస్తుంటుంది. స్వాతంత్ర్యం సిద్ధించిన 76ఏళ్లలో అధికభాగం మిలిటరీ ఆధిపత్యంతోనే నడిచింది. ఎన్నికల్లో పోటీచేసి ప్రభుత్వం ఏర్పాటుచేసినా అధికారపార్టీపై మిలిటరీ అజమాయిషీకూడా ఎక్కువే. ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్థాన్‌లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వం వస్తే దేశాన్ని పట్టిపీడిస్తున్న కీలక సమస్యలు పరిష్కారం కూడా కష్టమవుతుందని నిపుణుల అంచనా. మరో మూడు వారాల్లోనే పాకిస్థాన్ ఐఎంఎఫ్ బెయిలౌట్ ప్యాకేజికి సంబంధించి మళ్లీ సంప్రదింపులు ప్రారంభించాలి.అందుకు తగిన మెజార్టీ ప్రభుత్వం ఏర్పడి తీరాలి. ఒకేపార్టీ ప్రభుత్వం ఏర్పాటైనపక్షంలో సమస్య కొంత సత్వరమే తీరుతుందన్న అంచనాలున్నాయి. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో పాక్‌లో సంకీర్ణ ప్రభుత్వానికే ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతపరిస్థితుల్లో 99 స్థానాలు పిటిఐ మద్దతుదారులకు వస్తే నవాజ్ పార్టీకి 71, పిపిపికి 53, ఇతరులు 27 స్థానాల్లో గెలిచారు. ఒకస్థానం ఎన్నిక వాయిదా పడింది. మరో 15స్థానాల ఫలితాలు వెల్లడి కావాల్సి ఉంది. విదేశీ నిపుణుల అంచనాలను చూస్తే సంకీర్ణ ప్రభుత్వమే వస్తుందని, ఈ కూటమి ప్రభుత్వానికి ప్రస్తుతం పాక్ ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను అధిగమించడం కొంతకష్టమే అవుతుందని చెపుతున్నారు. మరోపక్క అమెరికా అయితే పాక్ ఎన్నికల్లో రిగ్గింగ్, మోసాలు జరిగాయని వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. పాక్‌లో జరిగిన ఎన్నికలను తాము గుర్తించడం లేదని కూడా ప్రకటించింది. మొత్తంగా చూస్తే పాక్‌లో జరిగే ఎన్నికలతో మళ్లీ సంకీర్ణం వైపే అడుగులు పడుతున్నట్లు స్పష్టం అవుతోంది. ●

---

# విలువలు పాటించని పాలక పార్టీలు!

బొల్లిముంత సాంబశివరావు

పాలక పార్టీలైన జాతీయ పార్టీలకు, ప్రాంతీయ పార్టీలకు, ఆ పార్టీల నాయకులకు కనీసం బూర్జువా విలువలు కూడా లేకుండాపోయాయి. ఎలాగైన తాముతమ పార్టీ అధికారంలో ఉండాలి. అందుకోసం ఏమైనా చేస్తాం. ఎవరితోనైనా కలుస్తాం, పార్టీలను విలీనంచేస్తాం. పార్టీలను మారుస్తామని జంకు లేకుండా వ్యవహరిస్తున్నాయి. వారు 'పవిత్రంగా' భావించే రాజ్యాంగానికే తూట్లు పొడుస్తున్నాయి. మతం, కులం, తెగలను, ప్రాంతీయతను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నాయి. బిజెపి నాయకత్వాన అధికారంలో ఉన్న ఎన్డీయే కూటమి హిందు మతం, హిందుత్వ అనే దాన్ని తన అధికారానికి సోపానంగా ఎంచుకుంది. భారత రాజ్యాంగాన్ని గొప్పలౌకిక, ప్రజాస్వామైనదిగా పాలక పార్టీలన్నీ కీర్తిస్తూ ప్రచారం చేస్తున్నాయి. మత వ్యవహారాల్లో ప్రభుత్వ జోక్యం ఉండరాదని, అది ప్రజల విశ్వాసానికి సంబంధించిందని భారత రాజ్యాంగంలో చెప్పడం జరిగింది. రాజ్యాంగ పరిరక్షణగా ఉన్న ప్రభుత్వం దాన్ని పాటించాలి. గత పాలకులు పరోక్ష పద్ధతుల్లో అందుకు తిలోదకాలు ఇవ్వగా, కేంద్ర ప్రభుత్వం పవిత్ర రాజ్యాంగాన్ని పక్కన పెట్టింది. ఒక మతానికి ప్రచారకలుగా ప్రాంతీయ పార్టీలు కూడా వ్యవహరిస్తున్నాయి. మత వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం ఒక తప్పయితే వారు నమ్మె పార్లమెంటరీ 'ప్రజాస్వామ్యాన్ని' కూడా ఏమాత్రం పాటించడం లేదు. అధికారంలోకి ఎలారావాలి. ఏ పార్టీలతో పొత్తులు పెట్టుకోవాలి. ప్రతిపక్ష ప్రభుత్వాలను ఎలా కూల్చాలి. ఇతర పార్టీల సభ్యులను ఎలా ప్రలోభ పెట్టి తమ పార్టీలో చేర్చుకోవాలి. ఒక కూటమిని మరొక కూటమి ఎలా విచ్ఛిన్నం చేయాలి అన్న కుట్రలు కుతంత్రాలతో మునిగి తేలుతున్నాయి. ప్రతిపక్ష, ప్రాంతీయ పార్టీల ఎంపిలను, ఎమ్మెల్యేలను ప్రలోభాలతో తనవైపుకి తిప్పుకుని రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చడం, వారి మద్దతుతో ప్రభుత్వాల ఏర్పాటు లక్ష్యంగా ముందుకు సాగుతున్నది. పార్లమెంట్, శాసనసభ సభ్యులు మరొక పార్టీలోకి ఫిరాయిస్తే వారి సభ్యత్వం రద్దు అవుతుందని పార్లమెంట్ చట్టం చేయడం జరిగింది. స్పీకర్ని అడ్డం పెట్టుకుని అధికార పార్టీ దీన్ని తనకు అనుకూలంగా ఉన్న వారికి వర్తింపచేయకుండా అడ్డుపడుతున్నది. పార్టీ ఫిరాయింపుల నిరోధకచట్టం ప్రతిపక్షంలో ఉన్నపార్టీ సభ్యులకు మాత్రమే వర్తింపు జరుపుతున్నది. దీన్ని గమనిస్తే అధి కారంలో ఉన్న పార్టీ,పార్టీల ఫిరాయింపుల చట్టాన్ని ఎలా అపహాస్యం చేసేది తెలుపుతున్నది. ఎన్నికలు దగ్గర పడిన సమయంలో వివిధ పార్టీలతో కూడిన ఫ్రంట్‌లు ఏర్పడ్డాయి. ఎన్డీయే కూటమిలో అదనంగా కొన్ని పార్టీలు చేరాయి. కాంగ్రెస్‌తో కలిసి 22 పార్టీలు ఇండియా కూటమిగా ఏర్పడి ఎన్డీయేను ఎన్నికల్లో ఎదుర్కొంటామని ప్రకటించాయి. దీనికి సమన్వయ కర్తగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమారు వ్యవహరించారు. ఇండియా కూటమిలో ప్రాంతీయ పార్టీలే ఎక్కువగా ఉన్నాయి. ఈ కూటమిలో సిపిఐ, సిపిఎం పార్టీలు కూడా చేరాయి. ఈ కూటమి లక్ష్యం ఎన్డీయేను ఓడించడం. ఈ కూటమిలోని అనేక ప్రాంతీయ పార్టీలకు కాంగ్రెస్‌కు మధ్య విభేదాలతో పాటు సీట్ల సర్దుబాటు తీవ్ర సమస్యగా ముందుకు వచ్చింది. అఖిలేశ్ యాదవ్ ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్‌తో పొత్తులు ఉండవని ప్రకటించాడు. కేజ్రీవాల్ ప్రకటన అలాగే ఉంది. మమతాబెనర్జీ కాంగ్రెస్‌తో ఎన్నికల సర్దుబాటును వ్యతిరేకించింది. ఇండియా కూటమి రెండు, మూడుసార్లు సమావేశమై ఖర్గేను ప్రధాన మంత్రి అభ్యర్థిగా ఎక్కువ మంది బలపర్చారు. మమత, కేజ్రీవాల్ కూడా ఖర్గేకి మద్దతు ప్రకటించారు. ఈ పరిణామానికి ముందు జరిగిన ఎన్నికల్లో కూటమిలోని పార్టీలకు కాంగ్రెస్ సీట్లను కేటాయించకపోవడం, నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడంతో ఇండియా కూటమిలో విభేదాలు తీవ్రమైనాయి. కూటమి ప్రధాని అభ్యర్థిగా ఖర్గేను ప్రకటించడం నితీష్ కుమార్‌కి ఏమాత్రం ఇష్టం లేదు. తనని ప్రధాని అభ్యర్థిగా



ప్రకటించాలన్నది ఆయన కోరిక. అది నెరవేరలేదు. దాంతో ఇండియా కూటమి నుండి బయటకు రావాలనే నిర్ణయానికి వచ్చాడు. ఎన్డీయే కూటమిని ఎదుర్కోవడానికి ఆ కూటమి నుండి బయటకు రావాలనే నిర్ణయానికి వచ్చాడు. ఎన్డీయే కూటమిని ఎదుర్కోవడానికి ఆ కూటమి నుండి బయటకు వచ్చి ఇండియా కూటమి ఏర్పాటుకు ముఖ్య భూమిక వహించిన నితీష్‌కుమార్ తిరిగి బిజెపి కూటమిలో చేరాలని నిర్ణయం తీసుకుని కాంగ్రెస్, ఆర్జెడీతో కలిసి ఏర్పాటు చేసిన ప్రభుత్వ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి, ఇండియా కూటమి నుండి బయటకు వచ్చాడు. బిజెపితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి తిరిగి ముఖ్యమంత్రి అయ్యాడు. సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా ఉన్న నితీష్ కుమార్ పదవే పరమావధిగా భావిస్తూ అనేక పార్టీలతో కలిసి ప్రభుత్వాలను ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి పదవి చేపట్టాడు. ఇండియా కూటమిలో ప్రధాన మంత్రి అభ్యర్థిగా తానే ఉంటాననే భావించించాడు. అది జరగక పోయే సరికి ఎన్డీయే పంచన చేరాడు. దీన్ని గమనిస్తే ఆయన ఊసరవెల్లి రాజకీయాలు, పదవీకాంక్ష, అవకాశవాదం వెల్లడి అవుతుంది. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీపార్టీ అధినేత కేజ్రీవాల్ ఇందుకు మినహాయింపుకాదు. కాంగ్రెస్‌ని వ్యతిరేకించడం, సమర్థించడం అనే దొందవైఖరి అవలంభిస్తున్నాడు. నేడు కాంగ్రెస్‌లో పొత్తు ఉండదని ప్రకటించాడు. తన ప్రభుత్వంపై అనేక అవినీతి కుంభకోణాల కేసులు ఉన్నాయి. వాటి నుండి బయటపడటానికి కాంగ్రెస్‌తో పొత్తును వ్యతిరేకిం చడం. ఇంటియా కూటమిలో కాంగ్రెస్ పెద్దపార్టీ. ఇది ఇతర పార్టీలను కలుపుకుపోవడంలో వైఫల్యం చెందింది. ఒట్టెద్దు ధోరణితో వ్యవహరించింది. తన ప్రజా వ్యతిరేక విధానాలతో అధికారానికి దూరమైంది. అత్యంత బలహీనంగా మారింది. ఈ పార్టీలో అనైక్యత తరచూ వ్యక్తమవుతుంది. ఇండియా కూటమిని ముందుకు నడిపించే సామర్థ్యం కోల్పోయినా పెద్దన్న పాత్రను కోరుకుంటున్నది. భారత రాజ్యాంగ పరిధిలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ద్వారా అధికారంలోకి వచ్చి సోషలిజాన్ని సాధిస్తామని చెబుతున్న సిపిఐ, సిపిఐఎం పార్టీలు అందుకోసమైనా స్వతంత్ర పార్లమెంటరీ విధానాలను ఎందుకు ఆచరించడం లేదు. స్వతంత్రంగా ఎందుకు పోటీ చేయడం లేదు. ఏదో ఒక పాలక పార్టీతో ముడివేసుకుని ఎందుకు నడుస్తున్నాయి. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గెలవటానికైనా ప్రజా ఉద్యమాలు ఎందుకు చేపట్టలేకపోతున్నాయి. ఎన్డీయే కూటమిని ఓడించాలనుకుంటున్న పార్టీలు, అందుకు అనుగుణంగా ఎందుకు వ్యవహరించ లేకపోతున్నాయి.ఎవరికి వారే అన్నవిధంగా ఎందుకు ఉంటున్నాయి. మోడీ నియతృత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు ఎందుకు చేయలేకపోతున్నాయి. ప్రత్యామ్నాయ ఆర్థిక విధానాలను ప్రజల ముందు ఎందుకు పెట్టలేకపోతున్నాయి. ప్రజలను పేదరికం నుండి బయటపడేందుకు వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుస్తామని అన్ని పాలకపార్టీలు చెబుతున్నాయి. ఎలా మెరుగుపరిచేది చెప్పడం లేదు. దేశ సంపద కొద్దిమంది సంపన్నుల వద్ద పోగుబడిఉంది. పాలక పార్టీల నాయకులు వేల కోట్ల రూపాయలకు అధిపతులుగా ఉన్నారు. బడా భూస్వాముల, ఎస్టేట్ దారుల వద్ద పెద్ద ఎత్తున భూములు ఉన్నాయి. సంపన్న వర్గాల వద్ద పోగుబడిన సంపదను, బడా భూస్వాముల వద్ద ఉన్న భూములను పేదలకు పంచినప్పుడే వారు పేదరికం నుండి బయటపడతారు. ఇలాంటి విధానాలు అమలు జరుపుతామని ఏ పాలక పార్టీ చెప్పడం లేదు. పేదరికం గురించి పాలక పార్టీలు మాట్లాడటమంటే వారిని మభ్యపెట్టి మోసగించడమే.జాతీయ పార్టీలైనా, ప్రాంతీయ పార్టీలైనా ఒకే ఆర్థిక, రాజకీయ విధానాలు అమలు జరుపుతున్నాయి. సామ్రాజ్యవాదుల,బడా పెట్టుబడిదారుల,బడా భూస్వాముల దోపిడీకి అనుకూలమైన విధానాలనే అమలు జరుపుతున్నాయి. ఇందులో ఎటువంటి మినహాయింపులు లేవు. వారి ప్రయోజనాలు కాపాడటానికి మేమంటే మేము అధికారంలో ఉంటామని మాత్రమే తగవులు పడుతున్నాయి. ఈ వాస్తవాలను గమనించి పాలకుల విధానాలకు వ్యతిరేకంగా అన్ని రకాల దేశ సహజ వనరులు, సంపదలు, భూములు తమకే చెందాలని ప్రజలు ఉద్యమించాలి. ●

## జైల్లో ఉన్న ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట

### 12 కేసుల్లో బెయిల్.. అయినా జైల్లోనే!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు భారీ ఊరట లభించింది. గతేడాది మే 9 నాటి అల్లర్ల కేసులో తీవ్రవాద నిరోధకకోర్టు శనివారం బెయిల్ మంజూరు చేసింది. ఇమ్రాన్‌ఖాన్ అరెస్ట్‌కు నిరసనగా ఆయన మద్దతుదారులు సైనిక కార్యాలయాలపై దాడికి తెగబడి ఆస్తుల ధ్వంసం చేశారు. దీంతో ఇమ్రాన్‌తోపాటు పాక్ మాజీ మంత్రి షా మెహమూద్ ఖురేషీలపై డజనుకు పైగా కేసులు నమోదైనాయి. ఈ కేసులో అరెస్టయిన పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ అధినేతకు రూ.5 లక్షల పూచీకత్తుపై ఎటిసి జడ్జి మాలిక్ ఇజాన్ అసిఫ్ బెయిల్ మంజూరు చేశారు.

పాక్ సైనిక జనరల్ ప్రధాన కార్యాల యాలు, ఆర్మీ మ్యూజియంపై దాడి సహా 12 కేసుల్లో మాజీ ప్రధానికి బెయిల్ లభించినట్లు పాక్ మీడియా పేర్కొంది. ఈ కేసుల్లో ఇమ్రాన్‌కు బెయిల్ లభించినా ఆయనకు జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఎందుకంటే ఇప్పటికే తోషఖానా, అధికారిక రహస్యాల లీక్ కేసుల్లో దోషిగా తేలిన ఆయనకు 20 యేళ్ల జైలుశిక్షపడింది. పాక్ సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్‌ఖాన్ పార్టీ బలపరిచిన స్వతంత్రులు సత్తా చాటిన విషయం తెలిసిందే. పిటిఐ మద్దతుతో దాదాపు 100 మంది ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ఫలితాలు వెలువడిన మర్నాడే ఇమ్రాన్‌కు ఊరట దక్కడం విశేషం.

ఇక, ఇదే కేసులో షా మొహమూద్ ఖురేషికి కూడా బెయిల్ లభించింది. ఇద్దరినీ కోర్టు ముందు హాజరు పరచగా మాజీ ప్రధాని తనను మే 9న ఇస్లామాబాద్ హైకోర్టు ప్రాంగణంలో అక్రమంగా అరెస్టు చేశారని న్యాయమూర్తికి తెలియజేశారు. అవినీతి కేసులో అరెస్టయిన తర్వాత చెలరేగిన మే 9 నాటి హింసాకాండకు సంబంధించి ఖాన్‌పై పలుకేసులు నమోదయ్యాయి. రావల్పిండిలో నమోదైన కేసుల్లో జనరల్ హెడ్‌క్వార్టర్స్ గేటుపై దాడి, కార్యాలయంలోఅల్లర్లు, ఇతర కేసులు ఉన్నాయి. ఎఫ్ఐఆర్‌లో తనపై చేసిన ఆరోపణలను ఖాన్ ఖండించారు. అంతకుముందు, అడియాలా జైలు నుంచి విడుదలైన తర్వాత ఈ దాడికి సంబంధించిన కేసులో ఖురేషిని పంజాబ్ పోలీసులు అరెస్ట్ చేశారు.

# పాకిస్థాన్‌లో నవాజ్ సంకీర్ణమే!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 10:** రెండు రోజుల నుంచి ప్రక్రియ జరుగుతున్నప్పటికీ పాకిస్థాన్ ఇప్పటికీ ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. ఈ క్రమంలో మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి.పాకిస్థాన్ సార్వత్రిక ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఇటు పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ (పీటీఐ) ..అటు పాకిస్థాన్ ముస్లిం లీగ్ వేటికవే విజయాన్ని ప్రకటించుకున్నాయి. ప్రస్తుతానికి ఎవరికీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడే అవకాశాలు బలంగా కనిపిస్తున్నాయి. దేశంలో రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకువచ్చేందుకు మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ నేతృత్వంలోని పీఎంఎల్-ఎన్, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ కలిసి పనిచేయాలని అంగీకారానికి వచ్చాయి. దీనిలో భాగంగా ఇరు పక్షాలకు చెందిన నేతలు లాహోర్‌లో సమావేశమయ్యారు. ఈ మేరకు స్థానిక మీడియా వెల్లడించింది. ప్రభుత్వ ఏర్పాటుపై తమ అభిప్రాయాలను పంచుకున్నారని తెలిపింది. ఇదిలా ఉండగా.. తమ పార్టీ అగ్రనేత ఇమ్రాన్ ఖాన్ ఏఐ జనరేటెడ్ ప్రసంగాన్ని పిటిఐ పార్టీ విడుదల చేసింది. దేశప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించినట్లుగా ఆ వీడియోలో ఉంది. మీ

## పొత్తుకు భుట్టో పార్టీ ఓకే!



ఓట్ల వల్ల లండన్ ప్లాన్ విఫలమైంది.పాకిస్థానీ ప్రజలు ఆయన్ను విశ్వసించడంలేదు.మీ ఓటు శక్తి ప్రతి ఒక్కరూ చూశారు. ఇప్పుడు ఇప్పుడు పోలింగ్ ఫలితాన్ని రక్షించుకోవాల్సి ఉంది. భారీగా నమోదైన పోలింగ్ ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యపరిచింది. ఆయన 30 సీట్లు వెనుకబడినప్పటికీ విక్టరీ ప్రసంగాన్ని చేసిన తెలివితక్కువ నాయకుడు షరీఫ్'అని ఇమ్రాన్ అన్నారు. ఎన్నికల నిర్వహణ విజయవంతమైందంటూ ఆర్మీచీఫ్ జనరల్ ఆసీమ్ మునీర్ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికలు, ప్రజాస్వామ్యం ప్రజలకు సేవ చేయడానికేనని అన్నారు. 'స్వప్రయోజనాల కంటే దేశ ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. 25కోట్లమంది ప్రజల కోసం ఆరాచక పాలనకు దూరంగా స్థిరమైన ప్రభుత్వం ఏర్పడాలి' అని వ్యాఖ్యలు చేశారు.మరోవైపు, కేంద్రం,రాష్ట్రాల్లో ప్రభుత్వ ఏర్పాటుకు ఇమ్రాన్ పార్టీ కూడా మిత్రపక్షాలతో చర్చలు జరుపుతోంది.ఇప్పటి వరకు ఉన్న సమాచారం ప్రకారం.. ఇమ్రాన్ బలపరిచిన అభ్యర్థులు 99 సీట్లలో విజయం సాధించారు. పీఎంఎల్-ఎన్ 71,పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ 53,ఇతర చిన్న పార్టీలు 27 స్థానాలను దక్కించుకున్నాయి. ఇంకా 15సీట్లలో ఫలితం వెల్లడికావాల్సి ఉంది. ఇదిలా ఉంటే.. ఓటింగ్ ముగిసి 40 గంటలు గడుస్తున్నా ఇంత వరకు ఎన్నికల ఫలితాలపై స్పష్టమైన ప్రకటన రాలేదు. దీనిపై అంతర్జాతీయ సంస్థలు, ప్రపంచ దేశాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి.

## అన్నిస్థానాల్లోను ఆమ్ ఆద్మీ అభ్యర్థులే పోటీ

### పంజాబ్‌లో స్పష్టం చేసిన సిఎం అరవింద్ కేజ్రీవాల్



**ఖన్నా, ఫిబ్రవరి 10:** పంజాబ్‌లోని 13 లోక్‌సభ స్థానాల్లోను ఆమ్ ఆద్మీ పార్టీ అభ్యర్థులే పోటీచేస్తారని ఢిల్లీముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టంచేసారు. ఛండీఘర్‌లో ఉన్న ఒక పార్లమెంటరీ స్థానంలో కూడా ఆప్ అభ్యర్థి పోటీలో ఉంటారని స్పష్టంచేసారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో ఇంటికే రేషన్ కార్యక్రమంలో పాలొనగన్న ఆప్ జాతీయ కార్యదర్శి కేజ్రీవాల్‌మాట్లాడుతూ రెండేళ్ల క్రితమే మీరు మమ్మల్ని ఆశీర్వదించారని, 117 స్థానాలకు 92 స్థానాలల్లో ఆప్ అభ్యర్థులను గెలిపించి ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారని అన్నారు. మళ్లీ ఈరోజు కూడా లోక్‌సభ ఎన్నికల్లో మమ్మల్ని ఆశీర్వదిస్తే ప్రజల అభీష్టాలకు అనుగుణంగా మా అభనయర్థులు నడుచుకుంటారని స్పష్టంచేసారు. పదినుంచి 15 రోజుల్లో ఆప్ తమ అభ్యర్థులను ప్రకటిస్తుందని, మొత్తం 14 స్థానాల్లోను పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంజాబ్ లోని భగవంత్‌మాన్ ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఎంతో అభివృద్ధిచేసిందని గుర్తుచేసారు. గడచిన 75 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక మంచిపని చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అకాలిదళ్‌కూడా అనేక ఏళ్లుపాలించిందని, వారు కూడా చేసిన మంచి పని ఒక్కటి చెప్పాలని ప్రశ్నించారు. అందుకోసమే ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చి ఆశీర్వదించారని, మళ్లీ లోక్‌సభ ఎన్నికల్లోకూడా ఆప్‌ను ఆశీర్వదించాలని మరిన్ని ప్రజోపయోగ పనులుచేపట్టే వీలుంటుందని చెప్పారు.

## సల్మాన్‌కుర్షీద్ సతీమణికి ఇడి నోటీసులు!

**లక్నో, ఫిబ్రవరి 10:** కాంగ్రెస్ నాయకుడు సల్మాన్ కుర్షీద్ భార్య లూయిస్ కుర్షీద్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలునమోదుచేసారు. ఆమెస్థాపించిన ట్రస్టు ద్వారా ఇచ్చిన కృత్రిమ అవయవాల పంపిణీకింద ఇచ్చిన ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు ఆమెపై వచ్చాయి. ఇందుకోసం ఆమె ఈనెల 15వ తేదీ లక్నోలోని ఇడి కార్యాలయానికివచ్చి వాంగ్మూలం ఇవ్వాలని ఇడి అధికారులు సమన్లు జారీచేసారు. అవినీతి నిరోధకచట్టం, మనీలాండరింగ్ నిరోధక చట్టం సెక్షన్లకింద కేసులు నమోదుచేసారు. ఇందుకు సంబంధించి తమ వివరణ ఇవ్వాలని ఇడి నోటీసులు జారీచేసింది. రెండురోజుల క్రితమే ఉత్తర ప్రదేశ్‌లోని బరేలిలో ఉన్న ఎంపి ఎమ్మెల్యే కోర్టు లూయిస్ కుర్షీద్‌పై అరెస్టు వారంట్ జారీచేసింది. ఆమెతోపాటు మరో నిందితుడికి కూడా సమన్లు జారీచేసారు. అంతేకాకుండా ఈనెల 16వ తేదీకి విచారణను వాయిదా వేసింది. యుపిఎ హయాంలో సల్మాన్ కుర్షీద్ కేంద్రమంత్రిగా పనిచేసారు. ఇడి కొత్త కేసును 2017లో రాష్ట్ర పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా నమోదుచేసారు. ప్రత్యేక పబ్లిక్‌ప్రాసిక్యూటర్ అచింత్య ద్వివేది మాట్లాడుతూ 2009-10 సంవత్సరంలో వికలాంగులకు డా.జకీర్ హుస్సేన్ ఛారిటబుల్ ట్రస్టు కృత్రిమ అవయవాలు ఇతర ఉపకరణాలను పంపిణీ కార్యక్రమం ఏర్పాటుచేసింది.

భోజిపుర ప్రాంతంలో ఈట్రస్టు లూయిస్ కుర్షీద్ ఛైర్మన్‌గా నిర్వహిస్తున్నారు. ట్రస్టుపై ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. నకలీ ముద్రలు, సంతకాలను ఉపయోగించి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసారన్న ఆరోపణలు నమోదయ్యాయి.

## కలుషిత ఆహారంతిని ఇద్దరుకార్మికులు మృతి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మండలం గౌరెడ్డిపేట గ్రామంలోని ఎంఎస్ఆర్ ఇటుక బట్టీ, రంగాపూర్‌లో ఎస్‌విసి ఇటుక బట్టీలో పని చేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని 35 మంది కార్మికులు అస్వస్తతకు గురి కావడంతో ఆసుపత్రికి తరలించారు. ఇద్దరు కార్మికులు మృతి చెందగా, 33 మందికి అస్వస్థత కాగా పలువురు కార్మికుల పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో కరీంనగర్, పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కరీంనగర్ ఆసుపత్రిలో ఇద్దరు కార్మికులు చంద్రశేఖర్ భారీహా (60) సంవత్సరాలు, లలితా మాజీ (26)లు మృతి చెందారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో 16 మంది చికిత్స పొందుతుండగా వారిలో నలుగురి పరిస్థితి ఆందోళన కరంగా ఉందని వైద్యులు తెలిపారు. అస్వస్థతకు గురైన మరో నలుగురు కార్మికులు పెద్దపల్లి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతున్న వారిలో చంద్రకాంతి, పింగల్ ముండా, పోర్తంబిరియా, చెంచోరా ఉన్నారు. సమాచారం అందుకున్న బసంతనగర్ ఎస్ఐ ఆసుపత్రికి చేరుకొని బాధితులను అడిగి వివరాలు సేకరిస్తున్నారు. శుక్రవారం చనిపోయిన మృతురాలు చంద్రశేఖర బారీహా మృతదేహాన్ని గుట్టు చప్పుడు కాకుండా ఇటుక బట్టి యాజమానులు అంత్యక్రియలు నిర్వహించినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్ రాఘువాపూర్ లోని కార్మికులు నివసిస్తున్న ఇటుకబట్టి స్థలానికి వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. వారి నుంచి ఎప్పుడెప్పుడు ఏ ఆహార పదార్థాలు తిన్నారు అని వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## అమీర్‌పేట్ దారిదోపిడీపై వీడిన మిస్టరీ

### ఆరుగురు నిందితుల అరెస్టు...చోరీ సొత్తు జప్తు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** నగరంలోని అమీర్‌పేట్‌లో ఈ నెల నాలుగవ తేదీ రాత్రి జరిగిన దారిదోపిడీ కేసుపై మిస్టరీ వీడింది. ఈ దోపిడికి పాల్పడిన ఆ రుగురు నేరగాళ్లను పోలీసులు అరెస్టు చేయడంతో పాటు నిందితుల వద్దనుంచి చోరీసొత్తును జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పంజాగుట్ట ఎసిపి మోహ న్ కుమార్ శనివారం మీడియాకు వెల్లడించారు. సంజీవరెడ్డి నగర్‌లో ఓ హాస్టల్‌లో చిన్నపాటి ఉద్యోగం చేసుకుంటున్న నేపాల్‌కు చెందిన రాజ్గీర్‌కుమార్, బీహార్‌కు చెందిన దీపక్, శ్రీబచ్చన్‌లు ఈనెల నాలుగవ తేదీన రాత్రి 11 గంటల సమయంలో పది వేల రూపాయలను తమ మిత్రుడికి ఇచ్చేందుకు వెళుతుండగా కారులో వచ్చిన ఆ రుగురు నిందితులు వారిపై దాడిచేసి గాయపరిచి నగదుతో పాటు సెల్ ఫోన్లను దోచుకుని పారిపోయారు. దీనిపై బాధితుల ఫిర్యాదుమేరకు పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి విచారణచేబట్టారు. పోలీసుల విచారణలో పంజాగుట్ట ప్రాంతానికి చెందిన మహమ్మద్ జుబేర్, సయ్యద్ అఫ్రోజ్, సయ్యద్ ఆదిల్, మహమ్మద్ సమీర్, అ బ్దుల్ నదీం, షేక్ నవాజ్‌లు నిందితులుగా తేలింది. నిందితులు ఒక పథకంప్రకారం తప్పతాగి కారులో ప్రయాణిస్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న ముగ్గురిపై దాడికి పాల్పడి వారి వద్ద నుంచి పది వేల రూపాయల నగదును, సెల్‌పోన్లను దోచుకునిఉడాయించారు. పదివేలరూపాయల నగదులో తలాకొంత తీసుకున్నారు. నిందితులపై దారిదోపిడీ కేసు కింద కేసు నమోదు చేసి వారి వద్దనుంచి ఏడు వేల రూపాయల నగదుతో పాటు బాధితుల సెల్‌ఫోన్లను జప్తు చేశారు.

# జీవిత ఖైదు శిక్షకు జీవితాంతం జైలేనా?

### సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** జీవిత ఖైదు శిక్షకు సంబంధించి దాఖలైన పిటిషన్‌ను విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. అయితే జీవిత ఖైదు లేదా యావజ్జీవ కారాగార శిక్ష అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా చనిపోయే వరకు జైలులోనే ఉండాలా లేదా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సిఆర్పిసి సెక్షన్ 432 కింద ఆ శిక్షను రద్దు చేయడంగానీ, ఆ శిక్షపై రెమిషన్ ఇవ్వవచ్చా అనే విషయంపై స్పష్టతకోరుతూ జీవిత ఖైదు శిక్షపడిన చంద్రకాంత్‌ఝా అనే వ్యక్తి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలోనే దీనిపై స్పందన తెలియజేయాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది. ఈ క్రమంలోనే యావజ్జీవ శిక్షకు సరైన నిర్వచనం కోరుతూ దాఖలైన పిటిషన్ పరిశీలనకు సుప్రీంకోర్టు అంగీకరించింది. 2006,2007లలో తీహార్ జైలు బయట ముగ్గురిని హత్య చేసిన కేసులో చంద్రకాంత్ ఝా అనే వ్యక్తి దోషిగా తేలడంతో అతనికి కోర్టు యావజ్జీవ శిక్ష విధించింది. ఈ క్రమంలోనే జీవితఖైదు గురించి సుప్రీంకోర్టును ఆశ్రయించిన చంద్రకాంత్ ఝా ఈ యావజ్జీవ కారాగార శిక్ష గురించి ప్రశ్నించారు. ఈ జీవితఖైదు అంటే జీవితాంతం శిక్ష అనుభవించాలా లేక సిఆర్‌పిసి సెక్షన్ 432ని ఉపయోగించుకుని ఆ శిక్షను తగ్గించడం లేదా రెమిషన్ మంజూరు చేయడం చేయవచ్చా అనే విషయాన్ని స్పష్టం చేయాలంటూ సుప్రీంకోర్టులో చంద్రకాంత్ ఝా పిటిషన్ దాఖలు చేశారు. చంద్రకాంత్ ఝా పిటిషన్‌పై స్పందన కోరుతూ జస్టిస్ హృషికేశ్‌రాయ్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లాయర్ రిషి మల్హోత్రా ద్వారా దాఖలు చేసిన ఈ పిటిషన్‌లో ఐపిసి సెక్షన్లు 302,201 కింద తనకు శిక్ష విధించినట్లు చంద్రకాంత్ ఝా తెలిపారు. మూడు హత్యలకు సంబంధించిన కేసుల్లో తనకు ట్రయల్ కోర్టు విధించిన మరణశిక్షను ఢిల్లీ హైకోర్టు గతంలో యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించిందని పిటిషనర్ పేర్కొన్నారు. ఐపిసిలోని సెక్షన్ 302, 2 శిక్షలను స్పష్టంగా పేర్కొందని, ఒకటి మరణశిక్ష, రెండోది యాజవజ్జీవ కారాగార శిక్ష అని చంద్రకాంత్ ఝా తెలిపారు. ఈ 2 మినహా మరే ఇతర శిక్షను ఇందులో పేర్కొనలేదన్నారు. ఈ క్రమంలోనే యావజ్జీవ కారాగార శిక్షను జీవితాంతం వరకు అని పేర్కొంటే అది దోషిగా ఆ వ్యక్తి ప్రాథమిక హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వాలు రెమిషన్ కింద అందించే శిక్ష తగ్గింపు అవకాశాలను వారికి దక్కకుండా చేయడమేనని పేర్కొన్నారు. దీనిపై స్పందన తెలియజేయాలంటూ ధర్మాసనం ఢిల్లీ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

## కళ్లికోట రాణి సుగుణకుమారిదేవ్ కన్నుమూత

### పదిపర్యాయాలు ఎమ్మెల్యేగా చేసిన రాజకుటుంబీకురాలు



**చెన్నై, ఫిబ్రవరి 10:** ఒడిశా రాజకీయాల్లో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా పనిచేసిన వి.సుగుణ కుమారి దేవ్ శనివారం తుదిశ్వాస విడిచారు. 1936 సంవత్సరంలో జన్మించిన సుగుణ కుమారి ఒడిశా బిజెడి రాజకీయాల్లోకీలకంగా వ్యవహరించారు. కబిసూర్యనగర్ నియోజకవర్గంనుంచే అమె అత్యధిక పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచారు. కళ్లికోట రాజవంశానికి చెందిన సుగుణకుమారి రాజా రామచంద్ర మర్దాజా దేవ్ కోడలుగా వచ్చారు. 15వ ఒడిశా అసెంబ్లీలో ఆమె ప్రొటెమ్ స్పీకర్‌గా కూడా పనిచేసారు. 87ఏళ్ల వయసులో ఆమె వృద్ధాప్యసమస్యలతోనే అస్వస్థతకు లోనయినట్లు చెపుతున్నారు. మొట్ట మొదటిసారిగా ఒడిశా అసెంబ్లీకి 1963లో ఎన్నికయిన ఆమె అప్పటినుంచి నిరంతరం ఎన్నికవుతూనే వచ్చారు. గంజామ్ రాజకీయాల్లో రాజకుటుంబాలకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. అర్ధశతాబ్దానికిపైగా ఆమె బిజెడి రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారు. గంజామ్, గజపతినగరం జిల్లాల్లో అత్యంత రాజకీయ ప్రాధాన్యత ఉన్నందున ముగ్గురు రాజకుంబీకులమధ్యనే పోటీ నడిచింది. కళ్లికోట, కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుగుణకుమారిదేవ్ పరపతి పలుకుబడి ప్రతిష్ట ఎంతోకీలకంగా పనిచేసాయి. అందువల్లనే ఎనిమిది సార్లు కళ్లికోటనుంచి రెండుపర్యాయాలు కబిసూర్యనగర్ అసెంబ్లీ నియోజకవర్గాలనుంచి పోటీచేసి గెలిచారు. ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమె చెన్నైలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం కన్ను మూసారు.

ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ మరో ఇద్దరు సీనియర్ మంత్రులు చెన్నైకు బయలుదేరి వెళ్లారు. ఆమె ఆరోగ్యంపై ఆసుపత్రి వర్గాలను వాకబుచేసారు. మంత్రిగా ఆఫర్ వచ్చినప్పటికీ ఆమె నిరాకరించారు. పార్టీరహితంగా ఆమెకు ప్రజానీకంలో ఎంతో గౌరవం ఉంది. కళ్లికోట రాణిగా ఆమెను పేర్కొంటుంటారు. అసెంబ్లీలోని స్పీకర్ ఆసనాన్ని ఈ రాజకుటుంబమే బహూకరించిందని చెపుతారు. సుగుణ కుమారి మద్రాస్ వర్సిటీనుంచి మాస్టర్స్ డిగ్రీ పొందారు. స్టాంపుల సేకరణ, ఇంటీరియర్ డెకొరేషన్, డ్రైవింగ్, పుస్తకపఠనం, రచనా వ్యాసంగం అంటే ఎక్కువ మక్కువ చూపుతారు. టెన్నిస్, సైక్లింగ్, టేబుల్‌టెన్నిస్ క్రికెట్‌పట్ల ఎక్కువ ఆసక్తిచూపించేవారు. ఆమె మృతిపట్ల పార్టీరహితంగా ప్రముఖులు ఘననివాళి అర్పించారు.

## 'ఆయన్ను అవమానిస్తే సహించను': ఖర్గేపై ధన్‌ఖడ్ ఫైర్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 10:** ఆర్ఎల్‌డీ అధినేత జయంత్ చౌదరి మాట్లాడడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేయడం రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆగ్రహానికి కారణమైంది. అసలేం జరిగిదంటే.. భారత మాజీ ప్రధాని చౌధరి చరణ్‌సింగ్‌కి కేంద్ర ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించిన విషయం తెలిసిందే. తన తాను పురస్కారంతో గౌరవించిన కేంద్రానికి ఆయన మనవడు జయంత్ చౌధరి కృతజ్ఞతలు తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు నేటితో ముగియనున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతుండగా మధ్యలో మల్లికార్జున ఖర్గే అడ్డుకున్నారు. 'భారతరత్నతో నాయకులను సత్కరించడంపై ప్రస్తుతం చర్చ జరగడం లేదు. సభలో సభ్యుడు ఒక అంశంపై మాట్లాడులనుకుంటే. దినికి ముందు మీరు ఏ నియమం ప్రకారం మాట్లాడుకుంటున్నారు అని అడుగుతారు. ఇప్పుడు జయంత్ ఏ నియమం ప్రకారం అనుమతి పొందారో నేను తెలుసుకోవాలనుకుంటున్నారు. అలాంటి అనుమతి మాకు ఇవ్వండి. మేమూ వినియోగించుకుంటాము,రూల్స్ అనేవి న్యాయబద్ధంగా ఉండాలి. మీకు నచ్చినట్లు అమలు చేయడం కాదు. ఆయన వ్యాఖ్యలపై జగదీప్ అగ్గిమీద గుగ్గిలమయ్యారు.

'మీరు చరణ్‌సింగ్‌ను అవమానించారు. ఆయన వారసత్వాన్ని కూడా అవహేళనచేశారు. ఆయన్ను అవమానిస్తే నేనుసహించను. సభలో ఇలాంటి భాషను వినియోగించడం ఆమోదయోగ్యం కాదు. చరణ్‌సింగ్ కోసం మీ వద్ద కాస్తసమయంకూడాలేదా. మీ ప్రవర్తనతో సభలో ఇటువంటి గందరగోళ వాతావరణం సృష్టించి దేశంలోని ప్రతి రైతును బాధపెడుతున్నారు. ఈ చర్యతో మనమంతా సిగ్గుతో తలదించుకోవాల న్నారు. అనంతరం ఖర్గే మాట్లాడుతూ.. దేశ మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్‌సింగ్ సహా శాస్త్రవేత్త ఎమ్ఎస్ స్వామినాథ్‌లను 'భారత రత్న' వరించడం గర్వించదగ్గ విషయమంటూ ముగ్గురికీ సెల్యూట్ చేశారు.

## బాండ్ల రూపంలోనే బిజెపికి రూ.1300 కోట్లు

### మొత్తం విరాళాలరూపంలో 2120 కోట్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఎన్నికల బాండ్లరూపంలో 1300 కోట్లరూపాయలు సమకూరాయి. 2022-23 సంవత్సరంలో అన్ని రాజకీయ పార్టీలకంటే ఎక్కువ నిధులు సమకూరాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన నిధులకంటే ఏడురెట్లు ఎక్కువ వచ్చినట్లు తేలింది. బిజెపికి మొత్తం విరాళాల రూపంలో 2022-23 సంవత్సరంలో 2120 కోట్ల రూపాయలు వచ్చాయి. ఈ మొత్తంలో 61 శాతం ఎలక్టోరల్ బాండ్ల రూపంలోనే అందినట్లు తేలింది. పార్టీ వార్షిక ఆడిట్ నివేదికను ఎన్నికల సంఘానికి నివేదించింది. అంతకుముందు ఏడాది పార్టీకి 1775 కోట్లరూపాయలు విరాళంగా వచ్చాయి. పార్టీ మొత్తం ఆదాయవనరులు 2022-23లో 2360.8 కోట్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది 1917 కోట్లతోపోలిస్తే రెట్టింపు మొత్తం అందినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీపరంగాచూస్తే ఎన్నికల బాండ్లరూపంలో 171కోట్ల రూపాయలు సాధించింది. అంతకుముందు ఏడాది వచ్చిన 236 కోట్లకంటే తక్కువ మొత్తం వచ్చింది. బిజెపి కాంగ్రెస్ పార్టీలు రెండూ కూడా గుర్తింపు పొందిన జాతీయ పార్టీలే. ఇక సమాజ్‌వాదిపార్టీ 3.2కోట్లు ఎన్నికలబాండ్లరూపంలో సాధించింది. గత ఏడాది అయితే ఎలాంటి విరాళాలు రాలేదు. ఇక రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన పార్టీ టిడిపికి 34 కోట్లరూపాయలు ఎన్నికల బాండ్లరూపంలో అందాయి. అంతకుముందు ఏడాదికంటే పదిరెట్లు ఎక్కువ నిధులు వచ్చినట్లు తేలింది. ఇక బిజెపికి వడ్డీరూపంలోనే 237 కోట్లరూపాయలు అందాయి. ఎన్నికలు, సాధారణ ప్రచారాలకు బిజెపి 78.2 కోట్ల రూపాయలు చెల్లించింది. ఈ మొత్తంలో విమానాలు, హెలికాప్టర్లకు చేసిన చెల్లింపులే ఎక్కువ ఉన్నాయి. అంతకుముందు ఏడాది 117.4 కోట్లు చెల్లిస్తే 20n22-23లో మాత్రం మరింత ఖర్చును తగ్గించింది. అభ్యర్థులకు 76.5 కోట్లరూపాయలు ఆర్థికసాయం అందించింది.

## 'ఆర్యన్‌ఖాన్ కేసు'లో లంచం ఆరోపణలు

### సమీర్‌వాంఖడేపై ఇడి కేసు

**ముంబయి, ఫిబ్రవరి 10:** బాలీవుడ్ నటుడు షారుక్‌ఖాన్ కుమారుడు ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు లంచం అడిగారంటూ ఎన్‌సిబి మాజీ జోనల్ డైరెక్టర్ సమీర్ వాంఖడేపై ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. దీనిపై ఇప్పటికే సిబిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఆ వివరాల ఆధారంగా ఇప్పుడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా కేసు నమోదు చేసింది. వాంఖడేపై మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఆర్ఐ నమోదు చేసినట్లు అధికారిక వర్గాలు శనివారం వెల్లడించాయి. అంతేగాక, పలువురు ఎన్‌సిబి మాజీ అధికారులకు సమన్లు జారీ చేసినట్లు తెలిపాయి. వాంఖడే ఎన్‌సిబి ముంబయి జోనల్ డైరెక్టర్‌గా ఉన్నప్పుడు 2021 అక్టోబరులో డ్రగ్స్ పార్టీకి సంబంధించిన కేసులో ఆర్యన్‌ఖాన్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అది అప్పట్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆ కేసులో ఆర్యన్ ఖాన్‌కు ఎన్‌సిబి క్లీన్‌చిట్ ఇచ్చింది. ఆ తర్వాత వాంఖడేపై పలు ఆరోపణలు రావడంతో జోనల్ డైరెక్టర్ పదవి నుంచి బదిలీచేసి, విచారణ చేపట్టారు. ఈ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఆర్యన్‌ఖాన్‌ను డ్రగ్స్ కేసులో నిందితుడిగా చేర్చకుండా ఉండేందుకు వాంఖడేతో పాటు మరో నలుగురు షారుక్ నుంచి రూ.25 కోట్లు లంచం డిమాండ్ చేశారని సాక్షిగా ఉన్న వ్యక్తులు బయటపెట్టారు. దీంతో అంతర్గత దర్యాప్తుచేపట్టిన ఎన్‌సిబి ఆ వివరాలను సిబిఐకి అందించింది. అనంతరం వాంఖడేపై కేంద్ర దర్యాప్తు సంస్థ కేసు నమోదు చేసింది. అతడికి ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయని దర్యాప్తులో తేలింది.




## కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంటిపై ఇడి దాడులు

**బెంగళూరు, ఫిబ్రవరి 10:** మనీలాండరింగ్ కేసులో భాగంగా బళ్లారి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డితో పాటు మరికొందరిపైనా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. కర్ణాటకలోని ఆరు ప్రాంతాల్లో ఏకకాలంలో శనివారం ఇడి ఈ దాడులు జరిపినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ కేసులో ఎమ్మెల్యేపై కర్ణాటక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భరత్‌రెడ్డి నివాసం, కార్యాలయంతో పాటు కర్ణాటక, తెలంగాణలోని ఆయన సన్నిహితుల ఇళ్లల్లోను సోదాలు జరుగుతున్నాయన్నారు. బళ్లారి, బెంగళూరులోని ఆయన నివాసాల్లో దర్యాప్తు సంస్థ అధికారులు సోదాలు చేశారు. భూ ఒప్పందాలకు సంబంధించి అవకతవకలు జరిగాయని నిరూపించడానికి తగిన ఆధారాలు ప్రస్తుతం ఇడి వద్దఉన్నాయి. ఆయనతో సంబంధమున్న పలు మైనింగ్, క్వారీ సంస్థలపైనా ఏజెన్సీ విచారణ జరుపుతోంది. గతంలో ఆయన తన పుట్టినరోజు సందర్భంగా బళ్లారి నగరమంతా కుక్కర్‌లను పంపిణీ చేసిన విషయం తెలిసిందే.

## నికిల్‌వాగ్లేపై దాడికేసులో పుణే పోలీసుల ఎఫ్ఐఆర్

**పుణే, ఫిబ్రవరి 10:** జర్నలిస్టు నిఖిల్ వాగ్లే కారుపై దాడికేసులో పోలీసులు బిజెపి కార్యకర్తలపై కేసునమోదుచేసారు. నిషేధపుటు త్తర్వులు ఉల్లంఘించారని కేసులోపేర్కొన్నారు. ప్రధాని మోడీ, ఎల్‌కె అద్వానిలపై నిఖిల్ వాగ్లే చేసిన వ్యాఖ్యలకు నిరసన తెలుపుతూ బిజెపి కార్యకర్తలు ఉద్రిక్తతలను రెచ్చగొట్టారు. అద్వానికి భారతరత్న పురస్కారం నేపథ్యంలో వాగ్లే చేసిన వ్యాఖ్యలపై కార్యకర్తలు రెచ్చిపోయారు. కారుపై ఇంకును జల్లారు. కారులో వాగ్లేతోపాటు అసీమ్ సరోద్, విశ్వంభర్ చౌదరి ఉన్నారని, పోలీస్ రక్షణతో నిర్భయ్‌భానో కార్యక్రమానికి హాజరవుతుండగా బిజెపికార్యకర్తలు అడ్డుకుని దౌర్జన్యంచేసినట్లు పోలీసులు ఒక మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. పార్వతి పోలీస్ స్టేషన్‌పరిధిలో జరిగినందున ఐపిసి 147, 336 సెక్షన్లకింద కేసులునమోదుచేసినట్లు అధికారులు తెలిపారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

11 ఆదివారం, ఫిబ్రవరి 2024






# ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో డి వార్మింగ్ డే

**గండేపల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ నేషనల్ డి వార్మింగ్ డే ని జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ డా.రవిశంకర్ డి వార్మింగ్ ఎందుకు ముఖ్యమైనది మనం డి వార్మింగ్ కోసం ఎందుకు మందులు తీసుకోవాలి అనే దానిపై అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమంలో అపోలో ఫైన్ డా. ఉమా శంకర్ హెల్మెంథిక్ పరాన్నజీవులను ఎలా నివారించాలో నివారణ చర్యలు జాగ్రత్తలను అందించారు.డా. ఉమాశంకర్ డి వార్మింగ్ కోసం మందులు తీసుకోవాలని విద్యార్థులందరికీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్. ఎస్. ప్రోగ్రాము ఆఫీసర్ పి. ప్రశాంతి, అమల, భార్గవి, అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ధవలేశ్వరంలో మంత్రి వేణుగోపాలకృష్ణ సుడిగాలి పర్యటన

.. ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకున్న మంత్రి :

మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

స్వచ్ఛత మన బాధ్యత అని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నివారణకు తమ వంతు సహకారాన్ని అందించడం వల్ల మనం నివసించే గ్రామ, పట్టణాలను కాలుష్య రహిత ప్రాంతాలుగా తీర్చిదిద్దుకోగలమని జిల్లా ఇన్చార్జి మంత్రి బీసీ సంక్షేమం రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి మరియు రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ పేర్కొన్నారు. శనివారం మంత్రి వేణుగోపాల కృష్ణ రాజమండ్రి రూరల్ నియోజకవర్గం ధవలేశ్వరం, ఐఓసీఎల్ కాలనీలను పర్యటించి పలు డ్రైనేజీ, పార్కుల పరిశుభ్రత, విద్యుత్ దీపాలు వంటి పలు సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం నిమిత్తం అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భముగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛతతో కూడిన పరిసరాల పరిశుభ్రత ఎంతో అవసరమని ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు మెరుగైన శానిటేషన్ కల్పించే దిశగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పట్టణ, గ్రామాల్లోని ప్రతి వార్డులో డ్రైనేజీ మురుగునీరు పారుదల, మెరుగైన శానిటేషన్, సెప్టిక్ ట్యాంక్ మరమ్మత్తులు, స్ట్రీట్ లైట్స్ నిర్వహణ వంటి పలు అంశాలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు ఉండకూడదని సంబంధిత అధికారులు కార్యాచరణతో పనుల నిర్వహణ చేపట్టాలన్నారు. రాజమండ్రి రూరల్ ప్రాంతంలోని ప్రతి వార్డును పరిశీలించి స్వచ్ఛతే లక్ష్యంగా పరిశుభ్రత కు సంబంధించి సమస్యల యొక్క శాశ్వత పరిష్కారం తెలుసుకోవడం తో పాటు కొన్ని సమస్యలను అక్కడకు అక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. గుడ్ మార్నింగ్ కార్యక్రమంలో భాగంగా గతవారం ఐవోసీఎల్ కాలనీలో చేపట్టి చేస్తున్న పలు పనులను పరిశీలించి ఇంకా మెరుగైన శానిటేషన్ చేయించే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రూరల్ నియోజకవర్గ ప్రజలు ఏ కష్టం వచ్చినా సంకోసం లేకుండా తనకు వివరిస్తే పరిష్కరించడం జరుగుతుందని మంత్రి వేణుగోపాలకృష్ణ తెలిపారు. అనంతరం ఐవోసీఎల్ కాలనీలో సంకల్పం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పీచ్ ట్రైనింగ్ మరియు చెవిటి, మూగ ఆశ్రమ పాఠశాల సందర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ పాండురంగారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, అధికారులు, సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

దళితులైన తండ్రి కొడుకులను గాయపరిచి హత్యా ప్రయత్నం చేసిన దళితేతర కులానికి చెందిన వారిని వెంటనే అరెస్టు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ మాల మహానాడు అధ్యక్షుడు గుబ్బల రాజు డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేయాలంటూ శనివారం పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మండలంలోని కొత్త మూలపేటకు చెందిన దారా ప్రకాష్, దారా చందు లపై ఈనెల 6వ తేదీన చాకుతో దాడి చేసి కులం పేరుతో దుర్భాషలాడుతూ గాయపరిచి హత్య ప్రయత్నం చేసిన మూలపేటకు చెందిన ఆవాల మణికంఠను అరెస్టు చేయాలన్నారు. కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుండి అత్యవసర సహాయ సహకారాలు అందించాలని కోరారు. గతంలో కూడా దళితుల పై అనేక దాడులు జరిగాయని తెలిపారు. దళితుల పై జరుగుతున్న దాడులనుంచి ప్రభుత్వం రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో దడాల సుందర్రావు, చిట్టుమూరి రాంబాబు, నాగభూషణం, వడ్డి నాగమణి, కాటూరి నాగేశ్వరరావు, బర్రే వెంకట రమణ, దడాల విజయ్ కుమార్ తదితరులు ఉన్నారు.



## అర్హతే ప్రామాణికంగా

# ఇళ్ల పట్టాల పంపిణీ

: రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2812 పట్టాలు

: ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు, కలెక్టర్ కృతిక శుక్లా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ రూరల్ ఫిబ్రవరి 10(ప్రభాతవార్త):**

రాష్ట్రంలో అర్హత ప్రామాణికంగా ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు నిర్మించే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమాన్ని చేపట్టారని కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. శనివారం కాకినాడ రూరల్ నియోజకవర్గం లోని 8 అర్బన్ వార్డులకు సంబంధించిన 2,812 మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు, జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య, కూడ చైర్ పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు మంజూరు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి 174 ఎకరాల భూమిని కొనుగోలు చేసి పట్టాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 2,400 మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగింద,ని కాకినాడ రూరల్ నియోజకవర్గానికి ఇప్పటివరకు 5,224 మందికి 8 వార్డుల్లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కాకినాడ నగర పరిధిలోని 50 వార్డులలో గుర్తించిన 33,855 మంది అర్హులైన లబ్ధిదారుల కొరకు 12 లేఔవుట్ లలో ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, రాష్ట్రంలోనే అతి పెద్ద లేఔవుట్ గా అభివృద్ధి చేసిన కొమరగిరి లేఔవుట్ లో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు ప్రారంభించారని అన్నారు. కొమరగిరి లేఔవుట్ లో 16,234 మంది లబ్ధి దారులకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం జరిగిందని లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన సామాగ్రి, మౌలిక సదుపాయాలను 750 కోట్ల నిధులతో కాకినాడ నగర లబ్ధిదారులకు కేటాయించిన లేఔవుట్ లలో అభివృద్ధి చేశామన్నరు. కాకినాడ నగరంలో 42 అర్బన్ వార్డులు ఉండగా 8 రూరల్ వార్డులు ఉన్నాయి. 8 రూరల్ వార్డులలో గుర్తించిన అర్హులైన 2,812 మంది లబ్ధిదారులకు పెనుగుదురు స్థలాలకు ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా 1,20,000 ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద కాకినాడ నియోజకవర్గం 32 వేల ఇళ్ల పట్టాలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 31 లక్షల ఇళ్ల పట్టాలు మంజూరి చేస్తే కాకినాడ లో 680 ఎకరాల భూమిని సేకరించి ఇళ్ల పట్టాలు మంజూరి చేశామని, కొన్ని లేఔట్ లో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు కూడా చేశారని ఆయన తెలిపారు. ఈరోజు కాకినాడ పట్టణంలోని అర్బన్ 8 వార్డులలో అందిస్తున్న 2,812 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందించడం జరుగుతుందని ఆయన అన్నారు . ఈ గృహాలు నడకుదురు సెంటర్ కు ఒక కిలోమీటర్ దూరంలో మెయిన్ రోడ్డుకు దగ్గరగా ఉన్న భూములకు పట్టాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో పేదల కళ్ళల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం, పెన్షన్ల పంపిణీ, ప్రతి ఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమం, విద్యారంగంలో నాడు నేడు నుంచి అమ్మ ఒడి వరకు, డ్వాక్రా మహిళలకు చేయూత, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం వంటి 30 వరకు పథకాలు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా ఎవరైనా ఇళ్ల పట్టాలు రానివారు ఉన్నట్లయితే వారిని గుర్తించి పట్టాలు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరకి ఇంటి పట్టాల ద్వారా లబ్ధి పొందడమే కాకుండా ఇల్లు రిజిస్ట్రేషన్ చేసి వారికి పూర్తి హక్కులు కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇళ్ల పట్టాలు తీసుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జే.వెంకట రావు, అడిషనల్ కమిషనర్ సీహెచ్ నాగ నరసింహారావు, కాకినాడ ఆర్డీవో ఇట్ల కిషోర్, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ జమ్మలమడక నాగమణి, మాజీ మేయర్ సుంకర శివ ప్రసన్న, కాకినాడ రూరల్ జెడ్పీటీసీ సభ్యులు నురుకుర్తి రామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ పసుపులేటి వెంకట లక్ష్మి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ లింగం రవి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గాగారిన్, వార్డు కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.





# మానవత్వానికి మూలం ఆధ్యాత్మికత

- పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా

**పిఠాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

అన్ని మత ధర్మాలలో చెప్పబడుతున్న ఆధ్యాత్మికత మానవత్వాన్ని మూలంగా సూచిస్తుందని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా అన్నారు. శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం 96వ వార్షిక జ్ఞాన మహా సభల్లో భాగంగా రెండవరోజు శనివారం పిఠాపురం కాకినాడ ప్రధాన రహదారి నందుగల నూతన ఆశ్రమ ప్రాంగణంలో జరిగిన సభలో ఆలీషా భక్తులకు అనుగ్రహ భాషణ చేసారు.భగవద్గీత, రామాయణం, బైబిల్, ఖురాను ఈవిధంగా అన్ని మత గ్రంథా లలో ఉండే అద్భుతమైన జ్ఞానశక్తి మానవ త్వాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు ఆధ్యా త్మికత అనేది మానవత్వపు విలువల యొక్క మార్గదర్శకంగా తెలియబడు తుందని తెలిపారు. సముద్రంలో ప్రయాణం చేసే నౌక దిక్సూచి ని, ఆధారంగా చేసుకుని ఏవిధంగా అయితే గమ్యాన్ని చేరుకుంటుందో అదే విధంగా జీవిత సాగరంలో మానవుడు తన జీవిత నౌకను ఆధ్యాత్మికత అనే దిక్సూచిని ఆధారంగా చేసుకుని పరము అనే పరమాత్మ యొక్క శక్తిని ఇహము అనే జీవన శక్తిని పొందుతూ ముముక్ష త్వాన్ని పొంది తరించాలని వెల్లడించారు. ఆధ్యాత్మిక తాత్విక జీవన విలువలు ఆచ రించగలిగినట్లైతే అవి జీవన తత్వాన్ని ఒక సవ్యదిశలో పయనింపజేసే దిక్సూ చిగా మనకు తెలియబడతాయని తెలి పారు. మానవుడు రాక్షసత్వం వీడి ఈశ్వ రత్వం వైపు పయనించాలంటే ఆధ్యాత్మిక తాత్వాన్ని గ్రహించాలని పేర్కొన్నారు.తాత్విక ఆలోచన మనసును నియంత్రి స్తుందని అన్నారు.పీఠం అందిస్తున్న ధ్యాన, జ్ఞాన, మంత్ర, సాధనలతో కూడిన త్రయి సాధన అవ లంబించడం ద్వారా మనసులో ఉద్భ వించే చెడు భావనలు నియంత్రించ బడతాయన్నారు. అనంతరం పీఠం రూపొందించిన తత్వ మార్గము 4 వ భాగము, లైట్ ఆఫ్ నాలెడ్జ్ గ్రంథాలు, మరియు కరపత్రాలను ముఖ్య అతిథుల సమక్షంలో పీఠాధిపతి సభలో ఆవిష్కరించారు. సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ వెంక టేశ్వర వేద విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య, రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ప్రాచీన సాంప్రదాయాల్లో భాగమైన సూఫీ వేదాంత దర్శనమును తరతరాలుగా మానవాళికి అందిస్తున్న పీఠం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం అన్నారు. 552 సంవత్సరా లుగా పీఠం కొనసాగుతుండటం దైవ సంకల్పంగా తాను భావిస్తున్నానని తెలిపారు. సూర్య చంద్రులు ఉన్నంత వరకూ ఈ పీఠం ఉంటుందని వెల్లడించారు. ఈశ్వర రహస్యాన్ని అనుభవరూపంలో గ్రహింపజేసే వారే గురువు అన్నారు. విశ్వ మానవాళికి ఆధ్యాత్మిక విద్యను, విజ్ఞా నాన్ని, సంస్కారాన్ని నేర్పుతున్న పీఠా ధిపతి ఉమర్ ఆలీషా సేవలను కొనియా డారు. మరొక అతిథి శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లా డుతూ మానవుడిలోని మానవత్వాన్ని మేలుకొలిపి మనిషిని మనీషిగా తీర్చిదిద్దు తున్న మహనీయుడు ఉమర్ ఆలీషా అని అన్నారు. ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ద్వారా పీఠం అందిస్తున్న సేవలను ప్రశంసించారు. తదుపరి సభకు విచ్చేసిన ముఖ్య అతి థులు వివిధ మతాలకు చెందిన ప్రతిని ధులతో చేతులు కలిపి మత సామర స్యానికి, సర్వమత సౌభ్రాతృత్వానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఆలీషా పిలుపు నిచ్చారు. సభలో పాల్గొన్న రేకా ఉషాకిరణ్, నంద్యాల యశ్వంత్, ఎస్. ఉమేష్, డాక్టర్ పద్మావతి తదితరులు మాట్లాడుతూ సామాన్యుల ను, సైతం అసామాన్యులను చేసే మహో న్నత పీఠం శ్రీ విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యా త్మిక పీఠమని వెల్లడించారు. అఖిల భారత భవానీ దీక్షా పీఠం, పీఠాధి పతి శివరామకృష్ణ స్వామీజీ, విశ్రాంత న్యాయమూర్తి విశ్వనాథం,ప్రణవ ఆశ్రమం పీఠాధిపతి, సుమిత్రా నంద సరస్వతి హ్యూమన్ రైట్స్ ప్రొడక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వైస్ చైర్మెన్ బొంగరాల రవిచంద్రన్, పిఠాపురం పట్టణ సీఐ శ్రీనివాసు, డి ఎం అండ్ హెచ్ ఒ డాక్టర్ నరసింహనాయక్, ఇంటి లక్ష్మీ దుర్గ తదితరులు పీఠాధిపతిని దర్శించు కున్నారు. సభలో నిర్వహించిన సంగీతవిభావరిలో ఎ.ఉమ, ఐ. ఉమ ఆలపించిన కీర్తనలు సభికులను రంజింప చేసాయి. సభలో పాల్గొనడానికి దేశ, విదేశాలనుండి విచ్చేసిన సభ్యులకు ఆశ్రమం వద్ద ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా 243 మంది నూతనంగా మంత్రోపదేశం పొందారు.ఈ కార్యక్రమంలో పీఠం కన్వీనర్ పేరూరి సూరిబాబు, పీఠం మీడియా కన్వీనర్ ఆకుల రవితేజ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా ప్రారంభమైన భావనారాయణ స్వామి తిరునాళ్ళు

## : భక్తులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు పూర్తి

## : ఆలయ చైర్మన్ పుల్ల నారాయణరావు

**కాకినాడ రూరల్, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**



రూరల్ మండలం సర్పవరం క్షేత్రంలో కొలువుతీరిన శ్రీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ భావనారాయణ స్వామి మాఘమాసం తిరునాళ్ళు ఘనంగా ప్రారంభమైనవి. శనివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో చైర్మన్ నారాయణరావు విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు కురసాల కన్నబాబు ఆదేశాల మేరకు ఈనెల 10వ తేదీ నుండి మార్చి 10వ తేదీ వరకు స్వామివారి మాఘమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భావనారాయణ స్వామి దర్శించుకుంటే 108 విష్ణు క్షేత్రాలను దర్శించుకున్నంత ఫలం దక్కుతుందని, అత్యంత మహిమ కలిగిన పాతాళ బావనారాయణ స్వామిని భక్తులు ప్రతి ఒక్కరూ విచ్చేసి దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని భక్తులను కోరారు. దేవస్థానం ఈవో జొన్నాడ భీమశంకరం మాట్లాడుతూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు,పుల్ల చంద్రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పుల్ల చందు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రభాకర్ రావు, పుల్ల కోటేశ్వరరావు,ధర్మకర్తలు జోకా సత్తిబాబు, ఘంటసాల బద్రి, పుల్ల వీర వెంకట సత్యనారాయణ, వార్డు సభ్యులు పుల్ల చక్రధర్, నూక రత్నం స్వాములు,సతీష్, అన్నదానం కమిటీ సభ్యులు పుల్ల ధర్మరాజు, నాగేంద్ర , మానేపల్లి శశి, పూషయ్య, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే గొల్లపల్లి ని కలిసిన నూతన ఎస్పీ రాజశేఖర్న్

**యానం ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం నూతన ఎస్పీగా రాజశేఖర్న్ బాధ్యతలు స్వీకరించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించారు. అనంతరం యానంలో యువత మత్తు పదార్థాలుకు బానిసలు అవుతున్నారని మత్తు పదార్థాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముగం, ఎస్సై శేరు నూకరాజు పాల్గొన్నారు.



# భక్తులతో కిట కిట లాడిన స్వామి వారి ఆలయం.

**మామిడికుదురు.ఫిబ్రవరి10 ప్రభాతవార్త.**

అప్పనపల్లి, శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయం భక్తులతో కిటకిట లాడింది.దేవస్థానం నందు శనివారం లడ్డు ప్రసాదం విక్రయం, దర్శనము టిక్కెట్లు విక్రయం ద్వారా రూ.1,51,200 లు,నిత్య అన్నదాన ట్రస్ట్ నకు రూ.48,358 లు వెరశి మొత్తం రూ.1,99,558 లు ఆదాయం వచ్చినట్టు ఆలయ కారనిర్వానాధికారిణి జి.మాధవి తెలిపారు.శ్రీ స్వామి వారిని 3,095 మంది దర్శించుకోగా వారిలో 2,268 మంది అన్నప్రసాదం స్వీకరించారన్నారు. ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ,ధర్మ కర్తల మండలి సభ్యులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# ఆదిత్యలో ఎంబెడెడ్ సిస్టం బూట్‌క్యాంప్

**గండేపల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**



గండేపల్లి మండలం సూరంపా లెం ఆదిత్య గ్రూప్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సి ఇ విభాగం నందు "ఎంబెడెడ్ సిస్టం" అనే కోర్సుకు బూట్‌క్యాంప్ విజయవంతంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి అధ్యక్షులు విద్యార్థులకు ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగించే ఎంబెడెడ్ సిస్టం బోర్డులు వాటి డిజైనింగ్ సాఫ్ట్వేర్ వినియోగించే పద్ధతి వాటి అప్లికేషన్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. హైదరాబాద్ కు చెందిన ఆర్టెక్ సాఫ్టవేర్ సొల్యూషన్ సంస్థకు చెందిన కాకి ఆదిత్య మరియు ప్రోగ్రామ్ మేనేజర్ చరణ్ మారమ్ శిక్షణ అధిపతిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి బూట్‌క్యాంపులు వలన విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరిచి వారి ఎలక్ట్రానిక్స్ విభాగం నందు ఉద్యోగాల సాధనకు మరింత దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డీన్ ప్రొఫెసర్ డా. జి. సురేష్ ,డీన్ అసోసియేట్ ప్రొఫెసర్ వి. సత్యనారాయణ , ఈసీఈ విభాగం అధిపతి. డా. ఎన్. రాధ, అసోసియేట్ ప్రొఫెసర్ డా. కర్ణ విష్ణు వర్ధన్ రెడ్డి కో-ఆర్డినేటర్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ టి. రవీంద్ర,పాల్గొన్నారు.

# 16 నుంచి బషీర్ బీబీ ఉర్సు ఉత్సవాలు

## ముజావర్లుజి

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

మండలం లోని పొన్నాడలో వేంచేసి ఉన్న బషీర్ బీబీ 69వ ఉర్స్ ఉత్సవాలు ఈ నెల 16తేదీ నుంచి ప్రారంభం కానునట్లు స్థానిక ముజావర్లు శనివారం తెలిపారు. 3 రోజుల పాటు జరిగే ఉత్సవాలు 18 వరకూ జరుగుతాయన్నారు. హిందూ - ముస్లిం అనే తారతమ్యం లేకుండా రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే భక్తులు బషీర్ బీబీ ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా కొనసాగుతున్న ఆచారం. వ్యయప్రయాసలకోర్చి 3 రోజుల పాటు ముస్లిం ఆచారం ప్రకారం ప్రార్థనలు నిర్వహిస్తారు. ఉత్సవాలు ఆఖరి రోజైన ఆదివారం సంధల్ (గంధం) ఉత్సవం ఘనంగా నిర్వహించడం ఆచారం. ఈ ఉత్సవాన్ని ఫకీర్ మేళా, భిస్మిల్లా నౌబత్ ఖానా పార్టీ, బ్యాండు మేళాలతో భారీ ఊరేగింపుతో అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలను తిలకించి భక్తులు తమ స్వస్థలాలకు పయనమవుతారు.



# ఘనంగా ప్రారంభమైన మహాసౌరయాగం

## పాల్గొన్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

## మార్చి తొమ్మిది వరకు కొనసాగనున్న పూజలు

**అల్లవరం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :**

నక్షత్ర నవగ్రహపూర్వక మహాసౌరయాగం ఘనంగా ప్రారంభమైంది. ఉప్పలగుప్తం మండలం విలసవిల్లి గ్రామంలోని శ్రీ రామ మందిరంలో మాఘమాసం సందర్భంగా మహాసౌరయాగానికి శ్రీకారం చుట్టారు. శాసన మండలి సభ్యుడు తోట త్రిమూర్తులు గణపతి పూజా మండపారాధన చేసి మహాసౌరయాగాన్ని ప్రారంభించారు. యాగశాలలో ప్రవేశంగావించి కలస పూజ చేయటం ద్వారా మొదటి రోజు మహాసౌరయాగాన్ని ప్రారంభించారు. బ్రహ్మశ్రీ మున్నంగి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఋత్విక బృందంచే కార్యక్రమాలు అత్యంత ఘనంగా వైభవంగా నిర్వహించినారు. శ్రీ యర్రమిల్లి కిరణ్ శర్మచే సూర్య నమస్కారములు శ్రీ పవన్ శర్మ, మణికంఠ శర్మ , కిషోర్ శర్మ ,ఆదిత్య శర్మ, కార్తీక్ శర్మ తదితర బ్రహ్మణుల ఆధ్వర్యంలో కలశస్థాపనలు యాగశాల ప్రవేశం అత్యంత వైభవంగా నిర్వహించినారు. మన నక్షత్రం ఆధారంగా ఏ రోజు మన నక్షత్రం వస్తుందో ఆరోజు మహాసౌరయాగంలో పాల్గొననున్నారు. రాజకీయ, అధికార పెద్దలు మొదలుకుని సామాన్యులు వరకు అనేక మంది ఈ నక్షత్ర నవగ్రహపూర్వక మహాసౌరయాగంలో పాల్గొంటారు. శనివారం ప్రారంభమైన ఈ కార్యక్రమాలు మార్చి తొమ్మిదో తేదీవరకు నిర్విరామంగా జరగనున్నాయి. తొలిరోజు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు తోపాటు నరసాపురానిక చెందిన కొవ్వలి పౌండేషన్ అధినేత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొవ్వలి యతిరాజారామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ మహాసౌరయాగంలో గ్రామ సర్పంచి సలాది ఊర్మిళ దేవి, సలాది సతీష్, నడింపల్లి గిరిరాజు, సలాది రవి, కోలా యేసు తదితరులు పాల్గొన్నారు, భక్తులచే ఆదిత్య హృదయ పఠణం గావించి భక్తులకు సౌరతీర్థం అందించి ప్రసాద వితరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సూర్య భగవానుని ఆరాధించారు. ఈ నడగ్రహపూర్వక మహాసౌరయాగంతో విలసవిల్లిలో ఆధ్యాత్మిక శోభ అలముకుంది.



# ఈనెల 11న శంఖారావం ను ప్రారంభిస్తున్న లోకేష్

**రౌతులపూడి, ఫిబ్రవరి 10( ప్రభాతవార్త ):**

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 11న ఇచ్చాపురం నుండి శంఖారావమును ప్రారంభిస్తున్నారని ప్రత్తిపాడు నియోజవర్గం ఇంచార్జ్ వరుపుల సత్య ప్రభ రాజా అన్నారు. యువగళం పేరుతో పాదయాత్ర చేసి చరిత్ర సృష్టించారనిఆమె అన్నారు. పాదయాత్రలో ఎన్నో సమస్యలను తెలుసుకున్నారన్నారు. అదేవిధంగా టిడిపి మ్యానిఫెస్టోలో పేర్కొన్న సూపర్ సిక్స్ పథకాలను వివరించడానికి శంఖారావం ప్రారంభిస్తున్నారన్నారు. రోజుకో 3 నియోజవర్గాలు చొప్పున 50 రోజులపాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. యువగళం జరగని నియోజకవర్గాల్లో శంఖారావం జరుగుతుందన్నారు. శనివారం మండలంలోని పారుపాక, ఆర్. వెంకట నగరంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డ్ మెంబర్లు, కార్యకర్తలుటిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పారుపాకలో పార్టీలో చేరినకాళ్లమంగ, గాడి గంగాభవాని, గుండబోయిన చిట్టిబాబు, గుండబోయిన సత్యవతి, శ్రీను, సతీష్ కు పార్టీ కండువాలు వేసిఆహ్వానించారు. ఆర్ వెంకట నగరంలో శియ్యాధుల ఎర్ర పాత్రుడు, అచ్చిరాజు, తాతయ్య, ద్రౌపది, అచ్చియమ్మ, అర్జున రావు పార్టీలో చేరారు. పార్టీలో ప్రతి ఒక్కరికి గుర్తింపునిస్తానని, మీ అందరి సహాయ సహకారాలతో రాజా ఆశయాలు నెరవేరుస్తానన్నారు. ఏ ఒక్కరి కష్టాన్ని మరువనన్నారు. టిడిపి విజయమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుతమరాల సత్యనారాయణ, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, వెన్న ఈశ్వరుడు, ఇ. సూర్య భాస్కర్ బాబు, పడాల తిరుమల వెంకన్న దొర, శ్రీనివాస వర్మ, చింతకాయల రాజబాబు, లాలం కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



# దోమల నివారణకు చర్యలు

**పిఠాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

పిఠాపురం పట్టణంలో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున వాటి నియంత్రణకు తగు చర్యలు చేపట్టామని పిఠాపురం మున్సిపల్ కమిషనర్ ఎన్. కనకారావు తెలిపారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో దోమల నియంత్రణకు అవసరమైన ఫాగింగ్ మిషన్లు, స్ప్రేయర్లను ప్రారంభించారు. పట్టణ పరిధిలో ఉన్న 30 వార్డుల్లో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున నియంత్రణకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైసీపీ సీనియర్ నాయకులు గండేపల్లి రామారావు మాట్లాడారు. పారిశుద్ధ్య కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ బి. తిరుమల రావు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# యోగా పోటీల్లో కామాక్షి పీఠం విద్యార్థులు భళా!

## భైరవ స్వామి

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

అమలాపురం కామాక్షి పీఠం మహా సంస్థానమ్ లో శ్రీ కామాక్షి ప్రేమమందిరంలో స్వామి వివేకానంద యోగా ఆశ్రమం డాక్టర్ యోగా గురువు శ్రీనివాస్ అధ్యక్షతన బాల బాలికలకు యోగాసనాలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు న్యాయ నిర్ణేతలు గా నేషనల్ యోగా జడ్జి మోటూరి బైరి స్వామి చేతుల మీదుగా స్వర్ణ పథకాలు యోగిత పత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉత్తమ వ్యాయామ ఉపాధ్యాయులు మారిశెట్టి సత్యనారాయణ శ్రీ కామాక్షి దేవి చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్ ఎం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు,నలుగురు దివ్యాంగులు కూడా పాల్గొన్నారు.. వీరిలో ప్రథమ స్థానం సాధించిన వారిని మార్చి నెల నల్ల చెరువులో 12వ తారీఖున జరిగే రాష్ట్రస్థాయికి పోటీలకు ఎంపిక చేస్తున్నట్టు శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా కామాక్షి పీఠాధిపతి శ్రీ కామేశ మహర్షి మోటూరి భైరవ స్వామి, మారిశెట్టి సత్యనారాయణ లను సత్కరించారు.



# ప్రశాంతంగా ఎన్.సి.సి.ఎ సర్టిఫికెట్ పరీక్షలు

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**

18(ఎ) బెటాలియన్ కాకినాడ కమాండింగ్ ఆఫీసర్ కర్నల్ వివేక్ సావన్ గౌడర్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎనిమిది కేంద్రాల్లో ఎన్.సి.సి ఎ సర్టిఫికెట్ రాత పరీక్షలు ప్రాక్టికల్స్ శనివారం ప్రశాంతంగా నిర్వహించారు. ఈ వివరాలను సుబేదార్ భాస్కర్ రెడ్డి గైట్లో విలేకరులకు వివరించారు. ఎనిమిది కేంద్రాల్లోనూ 629 మంది క్యాడెట్స్ పరీక్షల్లో పాల్గొన్నారు. 474 మంది బాలురు, 150 మంది బాలికలు పాల్గొన్నారని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కాకినాడ, రాజవొమ్మంగి, అమలాపురం, గొల్లపాలెం, రాజమహేంద్రవరం, ఉండూరు, పెద్దాపురం, గోకవరం.కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించామని తెలిపారు. సుబేదార్ మేజర్ హేమంత్ కుమార్ సుబేదార్ భాస్కర్ రెడ్డి పిఐ స్టాప్ వీరందరి ఆధ్వర్యంలో ఆయా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు.



# 14న ఇన్స్పైర్ జిల్లా విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

**అమలాపురం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త**



ఇన్స్పైర్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను విజయవంతం చేయవలసిన బాధ్యత విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం కమల కుమారి సూచించారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సూర్యనగర్ నందు ఈనెల 14 వ తేదీన నిర్వహించను న్న ఇన్స్పైర్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముందస్తు ఏర్పాట్లపై జిల్లా సైన్స్ అధికారి జీవీఎస్ సుబ్రహ్మ ణ్యం ఆధ్వర్యం లో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగావించి ఇన్స్పైర్ జిల్లా స్తాయి విద్య వైజ్ఞానిక సదస్సు చక్కటి ప్రణాళిక సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు.ఈనెల 14వ తేదీన స్థానిక జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల సూర్య నగర్ నందు జరిగే జిల్లాస్థాయి ఇన్స్పైర్ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇన్స్పైర్ విద్య వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహణకు విధులకు కేటాయిం చిన సిబ్బంది వివిధ ప్రాంతాల నుండి వచ్చి ఇన్స్పైర్ విద్య, వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించారు. అదేవిధంగా ఈనెల 14వ తేదీన జరిగే ఇన్స్పైర్ జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు మండలంలోని జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ పాఠశాల యొక్క విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా తిలకించే విధంగా ఏర్పాట్లు చేయాలని మండల విద్యాశాఖ అధికారులను జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు. ముఖ్యంగా ప్రాజెక్టులకు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేసే విధానం రెండంచెలుగా జరుగుతుందన్నారు.విద్యా వైజ్ఞానికంగా అనుభవం ఉన్న నిష్ణాతులైనటువంటి వ్యక్తులను న్యాయ నిర్నేతలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా ఎన్ ఐ ఎఫ్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రాజెక్టులు చేయడం జరుగుతుందని జిల్లా సైన్స్ అధికారి జివిఎస్ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాజరాజేశ్వరి,జిల్లా కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ బి హనుమంతరావు,మండల విద్యాశాఖ అధికారి దుర్గా దేవి,నిమ్మకాయల గణేశ్వరరావు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యా యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# మత్స్యకారులకు ఓఎన్జిసి నష్టపరిహారం

నిధులు సోమవారం ప్రభుత్వ ఖాతాలో జమవుతాయి..

ఎమ్మెల్యే గొల్లపల్లి

**యానం ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



యానం నియోజకవర్గం యానాంలోని మత్స్యకారులకు అందాల్సిన ఓఎన్జిసి నష్టపరిహారం అతి త్వరలో లబ్దిదారుల అకౌంట్లలోకి జమ అవుతాయని ఆవిధంగా రూ.94కోట్ల7లక్షల అరవై తొమ్మిది వేలు రానున్నాయని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు. శనివారం ఎమ్మెల్యే గొల్లపల్లి మీడియా సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ నష్టపరిహారం ఇప్పటికే అందాల్సివుందని ఆవిధంగా తీవ్ర జాప్యాన్ని నివారించే విధంగా తాను ఇటీవలి న్యూఢిల్లీ వెళ్లి ఓఎన్ జిసి ఉన్నతాధికారులతో మాట్లాడి త్వరిత గతిన పరిహారం ఇచ్చేవిధంగా వారిని ఒప్పించినట్లు తెలిపారు. మొత్తం 5వేల 462 మందికి గాను రూ.71కోట్ల 76 లక్షల9వేలను పుదుచ్చేరి మెంబర్ సెక్రటరీ వారి ఖాతాలో ఈ సొమ్ము జమ చేస్తారని సోమవారం ఆ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. అనంతరం ఆ సోమ్మును ముఖ్యమంత్రి రంగసామి, మత్స్యశాఖామంత్రి లక్ష్మీనారాయణ తదితరులు యానాం వచ్చి ఒక కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి లబ్దిదారులకు అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొంత మొత్తం రూ.23కోట్లు ఇప్పటికే ప్రభుత్వ ఖాతాలో ఉన్నాయని ఆవిధంగా మొత్తం రూ. 94కోట్ల 7లక్షల అరవైతొమ్మిదివేలును లబ్దిదారుల ఖాతాలో జమఅవుతాయన్నారు. ఇప్పటివరకు 14నెలలకు గాను పరిహారం ఓఎన్ జిసినుంచి వచ్చిందని కాని మొత్తం పరిహారం ఎక్కువ నెలలు ఇవ్వాలనే తీవ్ర కృషి చేస్తున్నట్లు తెలిపారు. నెలలుగా పరిహారం ఇచ్చేవిధంగా చేయడానికి ప్రభుత్వంపరిహారం ఇచ్చేవిధంగా చేయడానికి యుసి ఇచ్చేందుకు ఆ విధంగా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ పరిహారం పంపిణీలో రాజకీయాలకు తావులేకుండా పూర్తి పరిహారం ప్రతి మత్స్యకారుడుకు ఇవ్వాలని ఆ సోమ్మువారికే దక్కాలన్నదే తన ప్రధాన అభిమతన్నారు. పరిహారం పంపిణీ అనంతరమే అన్ని విషయాలను మాట్లాడతానని స్పష్టం చేశారు.

# పేద విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ..

**ప్రత్తిపాడు ఫిబ్రవరి 10 ప్రభాత వార్త:**

పేద విద్యార్థులకు చేయూతనందించేందుకు స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావాలని అంతర్జాతీయ ఛాయాచిత్ర అవార్డు గ్రహీత, ఈశ్వర్ స్టూడియో అధినేత సలాది కృష్ణ కోరారు. ప్రత్తిపాడు బజారువీధి రామాలయం వద్ద శనివారం పేద విద్యార్థులకు సదా మీ సేవలో (ఎస్ఎంఎస్) స్వచ్ఛంద సేవ సంస్థ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. స్థానిక శ్రీషిర్డిసాయి జ్యూయలరీస్ అధినేత పడాల శ్రీనివాసరెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులు ను సలాది కృష్ణ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెల క్రమం తప్పకుండా నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న ఎస్ఎంఎస్ సంస్థ సభ్యుల ఉదారతను కొనియాడారు. కార్యక్రమంలో ఎస్ఎంఎస్ సంస్థ సభ్యులు జి సత్యానందం, భేరి రాంబాబు, ఎస్వి సోమేశ్వరరావు, శిరసాల లక్ష్మి, జి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# భారతరత్నకు పి వి ఎంపిక తెలుగుకు గౌరవప్రదమే

- కామన ప్రభాకరరావు

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

భారత మాజీ ప్రధాని, భారత సంస్కరణల పితామహుడు పి.వి.నరసింహరావుని భారతరత్న అవార్డు కు ఎంపిక చేయటం తెలుగు ప్రజలకు ఇచ్చిన గౌరవం గా భావిస్తున్నామని డా. బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కామన ప్రభాకర రావు శనివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం నుండి విడుదల చేసిన పత్రికా ప్రకటన లో తెలియజేశారు. ఈ సందర్భంగా కామన ప్రభాకర రావు మాట్లాడుతూ పి. వి. నరసింహ రావు ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి అనేక సేవలు చేసిన గొప్ప నాయకుడని ,బహు భాషా కోవిధుడు అని, గొప్ప రాజనీతిజడని కొనియాడారు. పి. వి.నరసింహారావు కి భారత రత్న ఇవ్వటం పట్ల తన హర్షన్ని తెలియుచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్సీ సెల్ ఛైర్మన్ వడ్డి నాగేశ్వర రావు,నీతిపూడి బాల సత్యనారాయణ,గెడ్డం వెంకటేశ్వర రావు, అప్పన శ్రీ రామ కృష్ణ,వానరాసి వెంకట దుర్గా రావు, వంటెద్దు బాబీ, పేరి శర్మ, ముల్లేటి వెంకటేశ్వర రావు,చిట్టియాల రామ జోగేశ్వర రావు,తదితరులు హర్షం తెలియచేశారు.



# ఎమ్మెల్యే గొల్లపల్లి ని కలిసిన జామియా మసీదు నూతన కార్యవర్గం సభ్యులు

**యానం ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

యానం నియోజకవర్గం యానాం జామియా మసీద్ నూతన అధ్యక్షులు ఎస్.కె.ఎం జిలాని కార్యవర్గ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ని మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ కరీమ్, సెక్రటరీ రిజ్వాన్, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ గౌస్ మొహిద్దిన్, ట్రెజరర్ జిలాని పాల్గొన్నారు.




# వెంకన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఆదాయం 32.77 లక్షలు.

ఆలయ ఈవో బీహెచ్. కి షోర్ కుమార్ వెల్లడి.

**ఆత్రేయపురం, ఫిబ్రవరి 10( ప్రభాతవార్త)**



కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈరోజు స్వామివారికి 32 లక్షల77 వేల 736 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో భూపతి రాజు కిషోర్ కుమార్ తెలిపారు. కాగా తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమీ గోదావరి నదులో స్నానాలు ఆచరించి క్యూలైన్లో నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం ఆవరణలో అభివృద్ధి పనులు రాష్ట్ర ప్రభుత్వ విప్, పియుసి చైర్మన్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, కమిటీ సభ్యుల సహకారంతో చు రుగ్గా సాగుతున్నట్లు తెలిపారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఆలయ ఆవరణలో ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మెర్ల వెంకటేశ్వరరావు, మన్యం సూర్యకుమారి భాను, రొట్టె రాజేశ్వరరావు రాజబాబు, కే శారదాంబ శ్రీనివాస్,ఏ పు గంటి కనకారావు, శనగన సత్యనారాయణ, వాడపల్లి వెంకట సత్య సాయి,ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, సిబ్బంది నారాయణ, రామానుజన్, అర్చకులు, సిబ్బంది వసతులు కల్పనకు అన్నప్రసాదాల పంపిణీకి, భక్తుల దర్శనాలకుసహకరించారు. అలాగే ఆత్రేయపురం ఎస్ఐ శ్రీనివాస్, బదిలీ అయినబి.వై. కిరణ్ పోలీస్ సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.



# ఘనంగా కిండర్ గార్డెన్ క్రీడల దినోత్సవం

**రావులపాలెం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :**

చదువుతో పాటు ఆటలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, అప్పుడే ప్రతి విద్యార్థి సమర్ధవంతుడిగా తయారవుతాడని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ దుర్గావతి కొత్తపల్లి అన్నారు. శనివారం స్థానిక సెయింట్ పాట్రిక్స్ అకాడమీలో ప్రిన్సిపల్ బ్రదర్ సోలమన్ రాజరాజన్, స్పోర్ట్స్ సెక్రటరీ బ్రదర్ ఫెలిక్స్ కుమార్ ఆధ్వర్యంలో కిండర్ గార్డెన్ విద్యార్థుల క్రీడల దినోత్సవాన్ని స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో డాక్టర్ దుర్గావతి ముఖ్య అతిధిగా పాల్గొని జెండా ఎగరవేసి క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు టీం గేమ్స్, పారాచూట్ రైడ్, స్టిల్ట్స్ ఉపయోగించి నిచ్చెన ఎక్కడం వంటి ఆటలతో అందరినీ అలరించారు. ప్రిన్సిపాల్ బ్రదర్ సోలమాన్ రాజు మాట్లాడుతూ విద్యార్థుల మానసిక వైజ్ఞానిక వికాసంతో పాటుగా శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం కోసమే కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పిడిఎస్ రైస్ స్వాధీనం

**దేవరపల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**

దేవరపల్లి కృష్ణంపాలెం హైవే పై శనివారం అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉంచిన 700 కేజీల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీన పరుచుకుని సీజ్ చేసి రంగంపేటకు చెందిన సోమిశెట్టి శ్రీనివాస్, సోమిశెట్టి అర్జునుడు, మద్దూరు కు చెందిన ఆరుగొలను రాజు లపై 6ఏ కేసు నమోదు చేసి బియ్యాన్ని గోపాలపురం ఎం ఎల్ ఎస్ పాయింట్ ఇంచార్జ్ డి టి కి అప్పగించినట్లు డిటి సత్యనారాయణ తెలిపారు.



# కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేయడమే జనసేన సిద్ధాంతం..

**గోపాలపురం ఫిబ్రవరి 10ప్రభాతవార్త.**

పవన్ కళ్యాణ్ ఆలోచనవిధానంలో భాగంగా కష్టాల్లో ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే జనసేన పార్టీ లక్ష్యమని గోపాలపురం నియోజక వర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ . దొడ్డి గర్ల సువర్ణ రాజు అన్నారు గోపాలపురం గ్రామానికి చెందిన కోలా శ్రీనివాసరావు అనారోగ్యంతో ఇటీవల మరణించారు దీంతో ఆ కుటుంబాన్ని సువర్ణ రాజు ఆధ్వర్యంలో జనసేన నాయకులు పరామర్శించి పార్టీ తరపున పదివేల రూపాయలు మృతుని భార్య ఆదిలక్ష్మికి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకొని వారి కష్టాలను తీర్చడం జనసేన పార్టీ లక్ష్యంగా ఉందని అన్నారు అందులో భాగంగానే శ్రీనివాసరావు కుటుంబానికి పార్టీ తరపున ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఎందరికో సహాయం అందించి ఆదుకున్నారని ఆయన ఆదర్శాలను అనుసరించి ఎదుటివారికి సహాయం చేసి ఆదుకోవడం అని సువర్ణ రాజు అన్నారు మృతుని కుటుంబాన్ని జనసేన నాయకులు ఓదార్చి సానుభూతిని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు పోసిన గణపతి గోపాలపురం గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డీ రామ్ లీలాధర్ వీర మహిళా శాంతి కుమారి నరేంద్ర సీతారాం మణికంఠ మల్లే స్వరరావు సభ్యత శ్రీను సీతామహాలక్ష్మి వెంకటలక్ష్మి ఉదయ్ కుమార్ పోచమ్మ రాధిక తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# విద్యార్థి మేలుకో...భవిష్యత్ కాపాడుకో..

టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు కరపత్రాలు పంపిణీ..

**అంబాజీపేట,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త..**

నిరుద్యోగ యువతకు మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెప్పి నేటికీ కూడా ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయని వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని తెలుగు నాడు స్టూడెంట్ ఫెడరేషన్ (టిఎన్ఎస్ఎఫ్) రాష్ట్ర కార్యదర్శి నక్కా సునీల్ రాజు విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుతో పి.గన్నవరం నియోజకవర్గం కన్వీనర్ గంటి హరీష్ మాధుర్, కో-కన్వీనర్ నామన రాంబాబుల ఆదేశాలతో విద్యార్థి మేలుకో... భవిష్యత్ కాపాడుకో.. కార్యక్రమాన్ని తెలుగునాడు విద్యార్థి సంఘాల నాయకులు,పార్టీ శ్రేణులు అంబాజీపేటలో శనివారం నిర్వహించారు. స్థానిక ఎస్.ఎన్.ఎం. ప్రైవేట్ డిగ్రీ కళాశాల ఆరు బైట ప్రాంగణంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి సునీల్ రాజు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు రంగులు వేసానని చెప్పి సుమారు రూ.3 వేల కోట్లు స్వాహా చేసారన్నారు. నాడు ప్రతిపక్ష నాయకుడి హోదాలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాదయాత్రలో విద్యార్థులకు,నిరుద్యోగ యువతకు వరాల జల్లులకు కురిపించి మేనమామనవుతానని జగన్మోహన్ రెడ్డి ప్రకటించుకున్నారని, మోసం చేశారని సునీల్ రాజు ఆరోపించారు. టిడిపి ప్రభుత్వంలో పీజీ చదివే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత చదువులకు బాట వేసిందన్నారు. విదేశీ విద్యా పథకం ద్వారా విదేశాల్లో చదివే సౌలభ్యం కల్పించి ఉద్యోగావకాశాలు కల్పించిందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగ యువతను నమ్మించి మోసం చేసిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు 'సిద్ధం' కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం,జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక రాబోయే 5 ఏళ్లలో 20 లక్షల ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తాయని,ఫీజు రియంబర్స్మెంట్ సకాలంలో అందేలా కృషి చేస్తామని,వైసీపీ ప్రభుత్వంలో విద్యార్థులకు,నిరుద్యోగులకు ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలను కరపత్ర రూపంలో పొందు పరచి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి కట్టా ప్రభాకర్,పి. గన్నవరం నియోజకవర్గ అధికార ప్రతినిధి యల్లమెల్లి నాగేంద్ర,అంబాజీపేట మండల నాయకులు మందా రాజేష్ ,నేదునూరి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# 45 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహానికి భారీ విరాళం..

విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు

**గోకవరం ఫిబ్రవరి 10 ప్రభాత వార్త**

గోకవరం మండలం లో వీరలంకపల్లి గ్రామం లో 45 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహానికి రెండు లక్షల రూపాయల భారీ విరాళం అందజేసినట్లు విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన వ్యవస్థాపక అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరలంకపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న 45 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహానికి రెండు లక్షలు రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు.ఇప్పటికే మండలం లోనే కాకుండా నియోజకవర్గం లో,గిరిజన ప్రాంతాలలో కూడా ఆలయ అభివృద్ధి పనులకు విరాళాలు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప,తామర్ల రాంబాబు,ఇనకోటి బాపన్న దొర,వరసాల ప్రసాద్,వల్లూరి జగన్నాధరావు శర్మ,ఆలయ కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.


# ఇంటికి వెళ్లి పోవడానికి 'సిద్ధం'గా ఉన్నానని వైసిపియే ఒప్పుకుంటుంది..

బిజెపి జాతీయ నాయకులు సుధీష్ రాంబొట్ల..

వైనతేయ నదీ పరివాహక ప్రాంతాల్లో 'పల్లెకు పోదాం' కార్యక్రమం..

**అంబాజీపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త..**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు అందిస్తున్న నిధులను పక్కదారి పట్టించి,రాష్ట్ర ప్రయోజనాలకు వైసిపి ప్రభుత్వం విఘాతం కలిగిస్తుందని రాష్ట్ర ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఇంటికి పోవడానికి 'సిద్ధం'గా ఉన్నామని వైసిపియే ప్రకటించుకొందని బిజెపి జాతీయ నాయకులు సుధీష్ రాంబొట్ల అన్నారు. కేంద్రం ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలకు పంపిస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్న వైసీపీ ప్రభుత్వ నిరంకుశత్వ పాలనలను ప్రజలకు వివరించేందుకే 'పల్లెకి పోదాం' కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ చేపట్టిందన్నారు. దానిలో భాగంగా మండలంలోని వైనతేయ నదీ పరివాహక ప్రాంతాలైన వాకలగరువు, తొండవరం, నందపూడి గ్రామాలలో పార్టీ సీనియర్ నాయకులు గొనెమడతల కనకరాజు ఆధ్వర్యంలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమలో ముఖ్య అతిధిగా పాల్గొన్న సుధీష్ రాంభొట్ల మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్రమోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం పథకాల కరపత్రాలు, క్యాలెండర్లను ఇంటింటికి తిరిగి పంపిణి చేసారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఇస్తున్న నిధులను రాష్ట్రప్రభుత్వం ప్రక్కదారి పట్టిస్తుందని విమర్శించారు.బీజేపీ అధ్వర్యంలో ప్రభుత్వానికీ, 'కేంద్రంలో మరోసారి, ఆంధ్రాలో ఒక్కసారి' పట్టం కట్టడానికి రాష్ట్ర ప్రజలు 'సిద్ధం'గా వున్నారని సుధీష్ రాంబొట్ల అన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల బీజేపి ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జి కొల్లి సూర్యారావు, నియోజకవర్గ బిజేపీ కన్వీనర్ సిహెచ్. వెంకటేశ్వరరావు,సీనియర్ నాయకులు చెరుకూరి గోపాలకృష్ణ,అప్పన గణపతిరావు, పి.గన్నవరం మండల బీజేపి అధ్యక్షులు యర్రంశెట్టి సాయిబాబు, మండల బీజేపీ ఇంచార్జి కముజు శ్రీను,పల్లెకుపోదాం మండల ప్రతినిధి గుంటూరి సత్యవర్మ, కె.రాజు,గుత్తుల సత్యనారాయణ మూర్తి, జి.రాము,ఎస్.పవన్, సూర్యనారాయణ,పితాని వెంకటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.





# ఆ లెక్కలు మీకు చెప్పేదేమిటి

## అధికార జెడ్పీటీసీకి మండలపరిషత్ లో చుక్కెదురు

## బడ్జెట్ సమావేశంలో బహిర్గతమైన విభేధాలు

**అల్లవరం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :**

ఉప్పలగుప్తం మండలపరిషత్ బడ్జెట్ సమావేశం కాస్తా అధికార పక్షం వాదులాటకు వేదికైంది. షెడ్యూల్డు కులాల సంక్షేమ నిధి నిధులు ఎందుకు ఖర్చుచేయలేదంటూ మండలపరిషత్ సమావేశంలో అధికారులను ప్రశ్నించిన అధికార పార్టీ జెడ్పీటీసీకి ఆ పార్టీ ప్రజాప్రతినిధుల నుండే చుక్కెదురైంది. మండలపరిషత్ బడ్జెట్ సమావేశం మండలాధ్యక్షురాలు దంగేటి వీర అచ్యుతజానకి అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు ఎస్సీ సంక్షేమ నిధి రూ.1.90 లక్షలు ఎందుకు ఖర్చుచేయలేదని నిలదీశారు. దీనిపై చినగాడవిల్లి సర్పంచి బద్రి బాబ్జి కలుగచేసుకుని జెడ్పీటీసీతో వాదనకు దిగారు. అయితే విషయమేమంటూ వీరిరువురూ మండలపరిషత్ లో కేవలం గౌరవ సభ్యులు మాత్రమే. వీరి వాగ్వివాదంతో అదికార పక్షంలోని కుమ్ములాటలు మరోసారి బైటపడినట్లయిది. ఓదశలో ఎంపీపీ సైతం బద్రి బాబ్జి వాదనతో ఏకీభవించటంతో ఇక చేసేదిఏమీలేక జెడ్పీటీసీ సభ్యుడు మిన్నకుండిపోవాల్సి వచ్చింది. చివరకు ఎంపీడీవో వెంకట ప్రసాద్ కల్పించుకుని మండలాధ్యక్షుల అనుమతితో ఎస్సీ నిధులు వినియోగించుకునేలా చర్యలు చేపడతామని సభలో ప్రకటించారు. అనంతరం 2024-2025 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ను సభలో ప్రవేశపెట్టారు. రూ.33,800 మిగులు బడ్జెట్ కు మండలపరిషత్ ఆమోదముద్రవేసింది. సన్నవిల్లి సర్పంచి చిక్కం పెదబాబు మాట్లాడుతూ గౌరగనమూడు డ్రెయిన్ అధ్వన్నంగా తయారైందని పూడిక తొలగించాలని ప్రశ్నించారు. గ్రామంలో లబ్ధిదారుకుల ఇళ్లపట్టాలు ఇచ్చి స్థలాలు చూపలేదేంటని ప్రశ్నించారు.

**అధికారులు అంతంతమాత్రమే...**

కీలకమైన మండలపరిషత్ బడ్జెట్ సమావేశానికి అధికారులు హాజరు అంతంతమాత్రంగానే ఉంది. మండలస్థాయిలో సమస్యలపై చర్చించి పరిష్కారాన్ని చూపాల్సిన సమావేశాలకే అధికారులు డుమ్మాకొడుతూ వస్తున్నారు. దీంతో ప్రజాసమస్యలపై చర్చించటం మినహా ఆ సమస్య తీవ్రత సంబంధిత శాఖల అధికారులకు తెలియకుండా పోతుంది. శనివారం జరిగిన బడ్జెట్ సమావేశానికి ఇరిగేషన్, విద్యుత్ శాఖ, హౌసింగ్, మత్స్యశాఖ, మహిళాశక్తిసంఘాలకు చెందిన అధికారులు హాజరుకాలేదు. కొన్ని శాఖలనుండి వివిధ సాకులు చూపి మండలస్థాయి అధికారులు డుమ్మాకొట్టి కేవలం దిగువస్థాయి సిబ్బందిని పంపి చేతులు దులుపుకుంటున్నారు.



# దాడిఘటనలో వ్యక్తికి గాయాలు

**అల్లవరం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :**

అత్తింట్లో కొట్లాటకు దిగి అడ్డుకునే ప్రయత్నం చేసిన ఓ వ్యక్తిని తీవ్రంగా గాయపరిచిన ఘటన ఇది. వివరాల్లోకి వెళితే.. కాట్రేనికోన మండలం కందికుప్పకు చెందిన బరువు దుర్గాప్రసాద్ ఎంట్రుకోనలోని తన అత్త ఇంటికి వచ్చి అత్త సత్యవతిపై దాడిచేస్తుండగా తిక్కరెడ్డి నరేష్ అడ్డువెళ్లటంతో నరేష్ పై కత్తి ఇటుకలుతో దాడిచేసి తీవ్రంగా గాయపరిచాడు. ఈ సమయంలో స్థానికులు అడ్డుకోవటంతో ప్రమాదం తప్పింది. గాయపడ్డవారిని అల్లవరం సి.హెచ్.సి.కి తరలించారు. ఈమేరకు ఘటనపై సత్యవతి పోలీసులకు ఫిర్యాదుచేశారు.



# పోలీసుల తీరును నిరసిస్తూ "బత్తుల" నిరసన...

అధికార పార్టీ అండదండలతో శ్రీరంగపట్నం గ్రామస్తులపై(జనసేన టిడిపి కార్యకర్తలు) అకారణంగా జరిగిన పోలీసుల దాడిని ఖండిస్తూ...... కోరుకొండ కార్యాలయం వద్ద న్యాయం కోసం నిరసన తెలిపిన జనసేన పార్టీ ఇంచార్జ్ బత్తుల బలరామకృష్ణ గారు, జనసేన - తెలుగుదేశం నాయకులు .....

రాజానగరం నియోజకవర్గం, కోరుకొండ మండలం, శ్రీరంగపట్నం గ్రామంలో గత 5 సంవత్సరాలుగా జనసేన - తెలుగుదేశం పార్టీలకు చెందిన సానుభూతిపరులు, గ్రామస్తులు వాలీబాల్ ఆడుకుంటున్న స్థలంలో నేడు అధికార పార్టీ నేతల అండతో పోలీస్ శాఖ వారు అకారణంగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా గ్రామస్తులపై విచక్షణా రహితంగా దాడి చేసి గాయపరచడం జరిగింది...

ఈ విషయం తెలిసిన వెంటనే రాజానగరం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బత్తుల బలరామకృష్ణ గారు, జనసేన - తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులతో కలిసి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని గ్రామస్తులకు అండగా ఉండి, దాడిని ఖండిస్తూ... . బాధితులకు న్యాయం జరగాలని... ఇటువంటి చర్యలు పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని....కోరుకొండ మండల కార్యాలయం ముట్టడించడం జరిగింది...

ఈ కార్యక్రమంలో జనసేన మరియు టీడీపీ సీనియర్ నాయకులు తనకాల నాగేశ్వరరావు గారు, మల్ల అవతారం గారు, బదిరెడ్డి రాజా గారు, బుద్ధ బాబ్జి గారు, దాడి శ్రీను గారు, బుద్ధ బ్రహ్మాజీ గారు, సూరిశెట్టి గుబ్బాలు గారు, కర్రి శ్రీను గారు, కొయిడాల గంగయ్య గారు, సూరిశెట్టి చిన్నారి గారు, దాడి సీతయ్య గారు, సూరిశెట్టి మహేష్ గారు, బీశెట్టి శ్రీను గారు, దొడ్డి అప్పలరాజు గారు, డీజే స్వామి గారు, అడ్డాల శ్రీను గారు, మదిరెడ్డి బాబులు గారు, అడపా శ్రీనివాస్ గారు, తన్నీరు తాతాజీ గారు, కొత్తపల్లి రఘు గారు, గల్లా రంగ గారు, శెట్టి గారు, బొబ్బిలి సత్తిబాబు గారు, అతికింశెట్టి శ్రీను గారు, తోట అనిల్ వాసు గారు, దేనెడి మణికంఠ స్వామి గారు, దేవన దుర్గాప్రసాద్ గారు, జనసైనికులు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఈ పంట నమోదును పరిశీలించిన జెడి

**అల్లవరం, ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త) :**



ఈ పంట నమోదు, ఈకెవైసీ జరుగుతున్న తీరును జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసుబాబు పరిశీలించారు. తాడికోన, గుడాల గ్రామాల్లో ఈ పంట నమోదుతోపాటు ఈకేవైసి పక్రియ తీరును క్షేత్రస్థాయిలో రైతులను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెడి మాట్లాడుతూ అల్లవరం మండలంలో ఇప్పటి వరకు 4,200 ఎకరాల్లో వరి నాట్లు పూర్తి కాగా నాలుగువేల ఎకరాల్లో ఈ పంట నమోదు పూర్తి అయిందని తెలిపారు. ఈ పంట నమోదు ప్రక్రియను పిబ్రవరి 15వ తేదీలోపు పూర్తి చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. వరి పంట సాగు చేస్తున్న ప్రతి రైతు ఈ పంట, ఈకేవైసి తప్పనసరిగా చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎన్.వి.వి.సత్యనారయణ, గ్రామ వ్యవసాయ సహయకులు సిహెచ్.రంజిత్ స్వామి, ఎస్.కె.బిలాల్ రైతులు దాసరి విజయ్ కుమార్, సబ్బతి సత్తిరాజు, పట్టెం నాగభూషణ, పులిమే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇర్రిపాకలో 14 న ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట

## -26వ తేదీ నుండి మార్చి 7వ తేదీ వరకు కోటి పార్థివ

## శివలింగాలతో మహా కుంభాభిషేకం

## -మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**



జగ్గంపేట మండలం ఇర్రిపాకలో శివాలయం వద్ద జ్యోతుల నెహ్రూ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులు ఏర్పాటుచేసిన శృంగేరి పీఠాధిపతుల దివ్య ఆశీస్సులతో ఇర్రిపాక శివాలయం వద్ద ఈ నెల 11, 12, 13వ తేదీల్లో అతివాసం నిర్వహించి ఫిబ్రవరి 14వ తేదీ ఉదయం 10:58 నిమిషాలకు శ్రీ పీఠం పీఠాధిపతులు స్వామి పరిపూర్ణానంద స్వామి చేతుల మీదుగా భారతదేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిమలు ఇర్రిపాకలో ప్రతిష్టించడం జరుగుతుందని ఈ లింగాల యొక్క ప్రతిష్ట భక్తులు అందరూ లింగాలను ప్రత్యక్షంగా తాకే విధంగా వాయు ప్రతిష్ట చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి భక్త జన సందోహం వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. రెండవ అతిపెద్ద కార్యక్రమం కోటి పార్థివ శివలింగార్చన సహిత రుద్రయాగం మహా కుంభాభిషేకం నిర్వహించుచున్నామని ఫిబ్రవరి 26వ తేదీ సోమవారం ఉదయం 10:30 నిమిషాలకు ఈ యొక్క మహా యజ్ఞం ప్రారంభించి 11 రోజులపాటు మహా కుంభాభిషేక సహిత రుద్రయాగం నిర్వహించుచున్నామని మార్చి ఏడో తేదీ గురువారం ఉదయం 8:30కు మహా పూర్ణాహుతి జరుగుతుందని తెలియజేశారు. 11 రోజులపాటు వివిధ పీఠాధిపతులు ప్రతిరోజు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని 11 రోజులపాటు రోజుకి 20,000 మంది భక్తులు స్వయంగా కోటి పార్థివలింగాలకు అభిషేకించి దర్శనం చేసుకుంటారని శివరాత్రికి ఈ పార్థివ లింగాలన్నింటినీ ఏలేరు నదిలో నిమజ్జనం చేయబడునని తెలియజేశారు. 11 రోజులపాటు వచ్చే భక్తులందరికీ ప్రతిరోజు పులిహోర, చెక్కర పొంగలి, దద్దోజనం ప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంతమంతా సుభిక్షంగా ఉండడానికి లోకకళ్యాణార్థం ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ ప్రాంత ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని ఆ శివుడి కృపకు పాత్రులు అవుతారని జ్యోతుల నెహ్రూ కోరారు. అడబాల భాస్కరరావు, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, మంగ రౌతు రామకృష్ణ, సుంకవిల్లి రాజు, గద్దె అబ్బన్న తదితరులు పాల్గొన్నారు.



# సూట్ కేస్ రాజకీయాలు వద్దు..

## -కష్టపడి పని చేసే నేతలకే టిక్కెట్లు ఇవ్వాలి

## -యువనేత లోకేష్ శంఖారావం విజయ వంతం చేయాలి

## -టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సూచన

**జగ్గంపేట/గండేపల్లి ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):**

సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పొత్తుల్లో భాగంగా సుదీర్ఘకాలం పార్టీలో కష్టపడి పనిచేసిన నేతలకే టికెట్లు ఇవ్వాలి తప్ప హడావిడిగా హంగులు ఆర్భాటాలతో ఎన్నికల ముందు సూట్ కేసు రాజకీయాలు చేస్తున్న నేతలకు టికెట్లు ఇవ్వొద్దంటూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ సూచన ప్రాయంగా తెలిపారు. జగ్గంపేట నియోజకవర్గం ఇర్రిపాక గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలు నూటికి 99 శాతం పొత్తులో బాగంగా రానున్న 2024 ఎన్నికలకు సన్నద్ధమవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై తమ నేత సుదీర్ఘ చర్చలు నిర్వహిస్తున్నారన్నారు. అదేవిధంగా జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం పేరుతో 120 నియోజకవర్గాలలో రోజుకు మూడు నియోజకవర్గాలు చొప్పున ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో యువగళం పాదయాత్రతో 55 నియోజకవర్గాలను అనుసంధానం చేస్తూ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని మిగిలిన 12%ూ% నియోజకవర్గాల్లోనూ ఈ శంఖారావం కార్యక్రమాన్ని నాయకులు కార్యకర్తలతో మమేకమై పార్టీ దిశా నిర్దేశం చేయనున్నారని ఆయన తెలిపారు. ఈ శంఖారావం ద్వారా రోజుకు మూడు నియోజకవర్గాలు పర్యటన నియోజకవర్గంలో కొన్ని గ్రామాలను లోకేష్ సందర్శిస్తారన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి, చంద్రబాబు పాదయాత్ర లు ప్రతి అడుగు రాజకీయంను ప్రతిబింబించిందన్నారు. కానీ నారా లోకేష్ పాదయాత్ర రాజకీయంగా పరిణితి అయ్యాడన్నారు. రేపు పూరించే శంఖారావంతో కార్యకర్తల కదలికలతో జగన్మోహన్ రెడ్డి కి తిరోగమనం కనిపిస్తుందన్నారు. శంఖారావం కార్యక్రమం విజయవంతం కావాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న టిడిపి,జనసేన కార్యకర్తలు ఒకటిగా విజయవంతం చేయాలని జ్యోతుల నెహ్రూ కోరారు. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు,మంగరౌతు రామకృష్ణ,సుంకవల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.



# సత్యదేవుని దర్శించుకున్న శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ

**అన్నవరం(శంఖవరం) ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని మైసూర్ దత్త పీఠాధిపతులు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ దర్శించుకున్నారు. శనివారం మధ్యాహ్నం స్వామి వారి దర్శనానికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు మేళ తాళాల మధ్య పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. స్వామివారి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పురోహితులు వేద ఆశీర్వాదం అందించారు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కే రామచంద్ర మోహన్ స్వామివారి ప్రసాదం పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కృష్ణారావు ఏపీఆర్ఓ గణపతి వివిధ విభాగాల సూపర్డెంట్లు సిబ్బంది పాల్గొన్నారు



# అభివృద్ధి కి అత్యంత ప్రాధాన్యం...

## మంత్రి విశ్వరూప్

**అమలాపురం,ఫిబ్రవరి10,ప్రభాతవార్త.**



రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి గడపగడపకు మన ప్రభుత్వం నిధులు 15 ఆర్థిక సంఘం,సాధారణ నిధులు తో అభివృద్ధి పనులు చేపట్టి ప్రారంభించు కోవడం జరుగుతోందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలిపారు. శనివారం స్థానిక పురపాలక సంఘ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురపాలక పరిధిలో రూ.237.16 లక్షలతో పలు వార్డులలో అభివృద్ధి పనులను ప్రారంభించారు. కె.ఎన్. ఎఫ్ రోడ్డు వయా కాపు కల్యాణ మండపం నుంచి శేషాశ యన గుడి వరకు రూ 25 లక్షల వ్యయంతో నిర్మించిన సి.సి రోడ్డును తొలుతగా మంత్రి ప్రారంభించారు. సూర్యనారాయణ పేటలో రూ.45 లక్షలతో నిర్మించిన సి.సి రోడ్డును ప్రారంభించారు. ఈ.డబ్ల్యూ.ఎస్ కాలనీ నందు రూ 70.00 లక్షల వ్యయం తో నిర్మించి"విశ్వరూప్ కమ్యూనిటీ హాల్ "గా నామకరణం చేసిన కమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి కమ్యూనిటీ హాలును మంత్రి ప్రారంభించారు. తదుపరి పట్టణ 23వ వార్డు శ్రీ లాల్ బహుదూర్ శాస్త్రి స్కూల్ నుంచి వినాయక గుడి వరకు రూ 20.00 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్డును ప్రారంభించారు. తిరుగుళ్ల వారి వీధి శ్రీమతి తిరుగుళ్ల చ%శీ%ద్ర కాంతం ఇంటి వద్ద రూ 20.00 లక్షల రూపాయలతో నిర్మించిన సి.సి రోడ్డు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించి సి.సి రోడ్లు ప్రారంభించారు. దాసరి రామారావు ఇంటి నుంచి బొంతు శ్రీనివాసరావు ఇంటి వరకు రూ 14.57 లక్షల వ్యయంతో నిర్మించిన సి.సి రోడ్డు,డ్రైయిన్ను ప్రారంభించారు. మున్సిపల్ చిల్డ్రన్ పార్క్ వద్ద రూ.5.97 లక్షల వ్యయం తో నిర్మించిన సి.సి రోడ్డు ను ప్రారంభించారు. ఈకార్యక్రమం లో శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్,పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి,వైస్ చైర్మన్లు తిక్కిరెడ్డి వెంకటేష్,రుద్రరాజు నాని రాజు,పట్టణ పార్టీ అధ్యక్షులు సంసాని నాని,వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాధర్, నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్,విత్తనాల మూర్తి,మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగమేళాకు విశేష స్పందన

## - భారీగా హాజరైన నిరుద్యోగ యువతీ యువకులు

## 3000 దరఖాస్తుదారులు..

## .586 మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు

**పిఠాపురం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

జనసేన పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రముఖ బ్రాండింగ్ సంస్థ ఈ-ఎంసి2 నిర్వహించిన ఉద్యోగమేళాకు విశేష స్పందన లభించింది. శనివారం నిర్వహించిన ఈ మేళాకు అధిక సంఖ్యలో యువతి యువకులు హాజరయ్యారు. సుమారు 55 దేశ, విదేశాలకు చెందిన మల్టీ నేషనల్ కంపెనీలు హాజరై వారికి అవసరం ఉన్న విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన వారికి ఉద్యోగ నియామకాలను చేపట్టారు. పిఠాపురంలో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఇక్కడ ఉన్న యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని వారిని కోరారు. పిఠాపురంలోని కెవికేటి ఫంక్షన్ హాల్లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు సుమారు 3000 మంది పైగా నిరుద్యోగ యువత మేళాకు తరలివచ్చారు. వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులు విధివిధానాలను ప్రకటించగా దానికి అనుగుణంగా దరఖాస్తు చేసుకున్న యువతను పిలిచి వరుస క్రమంలో వారికి ఇంటర్వ్యూలు నిర్వహించి అవసరమైన ఉద్యోగానికి ఎంపిక చేసుకుని నియామక పత్రాలను అందించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఎన్నారై కన్వీనర్ కొలికొండ శశిధర్ యాదవ్ మాట్లాడుతూ నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ ఉదయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుమారు ఆరు నెలల పాటు పిఠాపురం అసెంబ్లీ పరిధిలో తిరిగానని చెప్పారు. స్థానికుల సమస్యలతో పాటు నిరుద్యోగ సమస్య బాగా అధికంగా ఉందని వారికి ఉద్యోగ మేళాను నిర్వహించి ఉపాధి కల్పించాలని అడగడంతో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించి ఉపాధిని పెంచాలని అనుకుంటున్నామన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచన, పిఠాపురం జనసేన ఇంచార్జ్ తంగెళ్ల సహకారంతో ఈ కార్యక్రమాలను చేయాలనుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని దాన్ని అధిగమించాల్సిన వైసీపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రతీ వ్యక్తికి ఉద్యోగ, ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని జనసేన పార్టీ పవన్ ఆశయం మేరకు అమలు చేస్తుందన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, పిఠాపురం జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్ సహకారంతో నిరుద్యోగ సమస్యలను అధిగమించి వారికి సరైన మార్గాలను, సరైన ఉపాధిని కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో పరిశ్రమలు రాకుండా యువతని నిర్వీర్యం చేసిన వైసీపీని ఓడించాలని శశిధర్ కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా ఎమ్ఎన్సి కంపెనీ ప్రతినిధి సిడ్నీ బోర్గ్, లోకల్ నిర్వహణ సీఈవో సుకన్య కంభంపాటి తో పాటు అర్బెన్సిస్ కంపెనీ ప్రతినిధులు, ఇంకా వివిధ కంపెనీలకు ప్రతినిధులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైసిపి అరాచకాలపై లోకేశ శంఖారావం

## - అమలాపురం టిడిపి

**అమలాపురం టౌన్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

అమలాపురం పట్టణంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు గారి స్వగృహం నందు అమలాపురం అసెంబ్లీ టీడీపీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన " జగన్ రెడ్డి అరాచకాలపై లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం' 'అనే అంశం పై శనివారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో ఆనందరావు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పూరించిన నాధమే శంఖారావం అని యువగళం పాదయాత్రలో నారా లోకేష్ పర్యటించని నియోజకవర్గాల్లో , నారా లోకేష్ రాష్ట్రవ్యాప్తంగా శంఖారావం చేపట్టనున్నారాని ఇందులో భాగంగానే రానున్న 40-50 రోజుల్లో 120 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నారా లోకేష్ పర్యటించనున్నారని, శంఖారావం ద్వారా ఆయా ప్రాంతాల్లోని ప్రజల సమస్యలను ఇంటరాక్టివ్ సెషన్స్ ద్వారా నోట్ చేస్తారని, శంఖారావం ద్వారా బాబు హామీ-భవిష్యత్తుకు హామీ కార్యక్రమంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు వివరిస్తూ ప్రతి ఇంటికీ చేరువవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి మెట్ల రమణబాబు, పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ,జిల్లా ప్రధానకార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, జిల్లా తెలుగుమహిళా అధ్యక్షురాలు పెచ్చేట్టి విజయలక్ష్మి,మాకిరెడ్డి పూర్ణిమ,దంతులూరి వాసురాజు, బొర్ర వెంకటేశ్వరరావు,వలవల శివరావు,శెట్టిబత్తుల దింషాబాబు,తదితరులు పాల్గొన్నారు.



# నీటిపారుదలకు రూ.28,024కోట్లు

## బిఆర్అంబేద్కర్ ప్రాణహితతోనే తెలంగాణ సస్యశ్యామలం

### కాళేశ్వరం వంటి నిరర్థక ప్రాజెక్టులతో ప్రజలపై భారం మోపం: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు లాంటి నిరర్థకమైన ఆస్తులు పెం చుకుంటూ, వాటిని తెలంగాణ ప్రజలకు బారంగా చేయడం మా విధానం కాదని దుబారా వ్యయాన్ని తగ్గించుకొంటూ సాగునీటి మౌళిక వసతులు అభివృద్ధిచేసుకోవాలనే సంకల్పం 2024-25 ఆర్థికసంవత్సరం కోసం తెలంగాణ ప్రభుత్వం చట్టసభలో ప్రవేశపెట్టిన ఓట్ఆన్అకౌంట్ బడ్జెట్ స్పష్టం చేసింది. నీటిపారుదలకు 28024కోట్ల రూపాయలు ప్రతిపాదిస్తున్నామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ 2024-25 ప్రసంగంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. బిఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్లను పూర్తి చేసి ఎగువ ప్రాంతాలైన ఆదిలాబాద్,ఇతర జిల్లాలకు సాగునీటి వసతి కల్పించి సస్యశ్యామలం చేయాలనేది ప్రధాన్యత అంశంగా బడ్జెట్లో తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులలో తక్కువ ఖర్చుతో తొందరగా పూర్తి చేయగలిగే వాటిని నిర్మించి ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నది. అందులో భాగంగా ఎ ఎం ఆర్ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్, మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, జవహర్ నెట్టంపాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్,రాజీవ్ భీమా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కోయిల్సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్, ఎస్ఆర్ఎస్పీ ఇందిరమ్మ వరద నీటి కాల్వ, జె చొక్కరావు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కొమురంభీమ్, చిన్నకాళేశ్వరం వంటివి పూర్తి చేస్తామని బడ్జెట్లో పేర్కొన్నారు. కృష్ణాగోదావరి జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావలసిన నీటి కేటాయింపుల కోసం ఎక్కడ కూడా రాజీపడకుండా పోరాటం చేసి,తెలంగాణ రైతుల ప్రయోజనాలు కాపాడడానికి ఎంత దూరం అయినా వెళ్ళడానికి ప్రభుత్వం సన్నద్ధమైంది. కాం ట్రాక్టర్ల కోసం ప్రాజెక్టులను నిర్మించే విధానం తెలంగాణకు ఇప్పటి వరకు శాపంగా మారింది. లక్షల కోట్ల రూపాయల ఖర్చులో అవినీతి తేల్చాల్సిన బాధ్యత కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వంపై పడింది. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కొత్త ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజి నిర్మాణంలో జరిగిన నాణ్యతా లోపం అవినీతి కార్యక్రమాలు అనాలోచిత విధానాల అవకతవకలపై విచారణ జరిపిస్తామని బడ్జెట్ ప్రసంగంలో భట్టి కార్యాచరణను వివరించారు. ఈ ప్రాజెక్టులను నీటిపారుదల రంగం నిపుణుల సూచనలు పట్టించుకోకుండా మేధావుల సూచనలు సలహాలు పాటించకుండా మనకు తెలిసిందే వేదం అన్నరీతిలో గత ప్రభుత్వం వ్యవహరించడం వల్లే తెలంగాణ సమాజంకు శాపంగా పరిభ్రమించిందని విక్రమార్క ఆవేదన చెందారు. ఒంటెద్దు పోకడ కారణంగా సాగునీటి రంగం ఆర్థిక రంగం అతలాకుతలం అయింది పదేళ్ళ కాలంలో సాగునీటి రంగంలో అద్భుతాలు సాధించవచ్చు కానీ తప్పుడు విధానాల ఆచరించడంతో లక్షల కోట్లు నిదులు దుర్వినియోగమైనాయి. నీళ్ళు,నిధులు.నియమకాల కోసం ప్రత్యేక రాష్ట్రం ఉద్యమం చేసి సాధించిన తెలంగాణలో గత పదేళ్ళలో సాగునీటిరంగం అబివృద్ధిచేయాల్సి నంతగా చేయకపోగా కాళేశ్వరం వంటి నిరర్థక కట్టడం తెలంగాణ సమాజం గుండెలపై కుంపటిలా మోపారు. పచ్చని పైర్లతో కళకళలాడాల్సిన తెలంగాణ నేటికి ఏ మార్పు రాలేదు. కఠోరవాస్తవం ఏమంటే ఆ తప్పిదాలు ప్రగతికి అవరోధంగా మారిందని భట్టి ప్రసంగంలో తెలిపారు. మూసినది రివర్ ఫ్రంట్ను వెయ్యి కోట్ల రూపాయలతో అభివృద్ధి పరిచి పర్యాటకం, ఉపాధికల్పన అభివృద్ధిచేయాలని సంకల్పించామని అన్నారు.

# 14న మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పున:ప్రారంభం

## - త్వరితగతిన శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పనులు



దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 10, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో వేంచేసి యున్న శ్రీ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం పున:నిర్మాణం ఈనెల 14నుండి 18 వరకు నిర్వహించనున్నామని ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ధ్వజస్థంబ ప్రతిష్ట, స్వర్ణ శిఖర ప్రాణ ప్రతిష్ట, కుంభాభిషేకం తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న పున:నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అధికారులను ఆదేశించారు. శనివారం చైర్మన్ ఆలయ పుననిర్మాణానికి సహకరిస్తున్న దాత నరసింగారావు, ఆలయ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అధికారులకు త్వరగా పూర్తి చేయేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.

**- నిత్యాన్నదానానికి విరాళాలు:** దుర్గమ్మ ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం పలువురు దాతలు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన బోయపాటి వీక్ష పేరిట అన్నదానం జరపటానికి వి రఘురామారావు, కుటుంబ సభ్యులు రు.1లక్ష 116లను విరాళంగా అందించారు. అలాగే కొండపల్లికి చెందిన శరత్ కేశనం, కుటుంబ సభ్యులు రు.1లక్ష 116లను విరాళంగా అందించారు. విజయవాడ కృష్ణలంకకు చెందిన పోరంకి కోటమరాజు, కుటుంబ సభ్యులు రు.1లక్ష 1వెయ్యి 116లను విరాళంగా ఆలయ అధికారులకు అందజేశారు. దాతలకు ఆలయ అధికారులు దుర్గమ్మ దర్శనం ఏర్పాట్లు చేశారు. తదుపరి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు.

# హిందూ మత ప్రతిష్టను దిగజార్చుతున్న వైఎస్సార్సీ పాలన

## -రాష్ట్ర టిడిపి బ్రాహ్మణ సాధికార సమితి

**అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా పాలనలో హిందువుల ప్రతిష్టను దిగజార్చుతున్నారని, ఒకవైపు దేవాలయాలు ధ్వంసం చేస్తూ మరోవైపు భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని రాష్ట్ర టిడిపి బ్రాహ్మణ సాధికర సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ ఆరోపించారు. శ్రీశైలం ప్రసాదంలో ఎముక పడిన ఘటన జరిగి 24 గంటలు గడుస్తున్నా.ఇంతవరకు చర్యలు లేవన్నారు. గతంలో టిటిడిలో ఎన్నో అపరాధాలు జరిగాయనానరు.. ఇపుడు శ్రీశైలం ప్రసాదంలో ఎముక పడిందన్నారు. ఇన్ని ఘటనలు జరుగుతున్నా దేవాదాయ శాక ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు.. ప్రముఖ దేవాలయాల్లో అన్యమత ప్రచారం జరుగుతున్నా చర్యలు తీసుకోకుండా ఉదాశీనంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.. సలహాదారులకు క్రమం తప్పకుండా జీతాల రూపంలో వందలకోట్లు దోచిపెడుతున్న ప్రభుత్వం. దేవాలయాల నిర్వహణకు , అర్చకుల వేతలనాలకు నిధులు ఇవ్వకపోవటం దుర్మార్గం అని విమర్శించారు. తిరుమల, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయాల ప్రతిష్టను దిగజార్చేలా జగన్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అనానరు.

# ఫామ్-7తో టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగిస్తున్నారు

## -రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వర్ల రామయ్య లేఖ

**అమరావతి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త** ప్రతినిధి: ఫామ్7తో టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగిస్తున్నారని పేర్కొంటూ టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య శనివారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారికి రెండు లేఖలు రాశారు.. పల్నాడుజిల్లా, ఈపూరు మండలంలోని ప్రతి గ్రామంలో వైకాపాకు చెందినవారు తప్పుడు ఫామ్7 పత్రాలు సమర్పించి దాదాపు246 టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగించారని పేర్కొన్నారు. ఓట్లు తొలగించబడ్డవారికి ఆధార్, రేషన్ కార్డులు లేవని తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. ఓట్లుతొలగించబడ్డవారు వారివారి గ్రామాల్లో అనేక సంవత్సరాలపాటు జీవిస్తున్నవారేనని తెలిపారు.. వైకాపా నాయకులు బిఎల్ఓలపై ఒత్తిడి చేసి టిడిపి సానుభూతిపరుల ఓట్లు తొలగింపజేశారని తెలిపారు.

# త్వరలో రైతు రుణాల మాఫీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతులు తీసుకున్న వ్యవసాయ రుణాలను త్వ రలో మాఫీ చేయనుంది. ఇందుకు అవసరమైన కసరత్తు ఇప్పటికే జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే వ్యవసాయ రంగానికి 2024-25 మధ్యంతర బడ్జెట్లో రాష్ట్ర సర్కార్ 19,746 కోట్ల రూపాయలను కేటాయించింది. ఇది గత ఏడాది కంటే దాదాపు 7 వేల కోట్ల రూపాయల తక్కువ కావడం విశేషం. గత ప్రభుత్వం 2023-24 వార్షిక బడ్జెట్లో వ్యవసాయానికి 26,831 కోట్ల రూపాయలు కేటాయించింది. అలాగే రైతు బంధు నిజమైన అర్హులకే.

# గృహలక్ష్మికి రూ.2,418 కోట్లు

## ట్రాన్స్కో, డిస్కంలకు రూ.16,825 కోట్లు

## వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్

## 2024-25 బడ్జెట్లో వెల్లడించిన తెలంగాణ సర్కార్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణలో గృహ జ్యోతి పథకం కింద అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ నిమిత్తం 2024-25 ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్లో 2,418 కోట్ల రూపాయల మేర నిధులు కేటాయింపులు జరిపింది. అలాగే రాష్ట్రంలోని ట్రాన్స్కో, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ, ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలకు 16,825 కోట్ల రూపాయల మేర కేటాయింపులు జరిపింది. వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్ను అందించేందుకు కట్టుబడి ఉన్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగా తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి మాత్రమే ఈ పథకాన్ని అమలు చేయనుంది. అలాగే అద్దె ఇళ్లలో నివసించే వారికి కూడా ఉచిత విద్యుత్ సరఫరాను అమలు చేయసంకల్పించింది. అయితే పూర్తి స్థాయిలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తే దాదాపు 3,500 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతుందని విద్యుత్ శాఖ అధికారులు అంచనా వేసి ఈ మేరకు గతంలోనే ప్రభుత్వానికి ప్రాతిపాదించారు. అయితే ఈ పథకాన్ని అమలు చేసేందుకుగాను తెల్లరేషన్ కార్డు, ఆధార్కార్డు, మొబైల్ నెంబరు అనుసంధానమైన కరెంటు కనెక్షన్లు ఉన్న ఇళ్లకు మాత్రమే ఉచిత విద్యుత్ను సరఫరా చేయాలని ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనుగుణంగా వాటి వివరాలను విద్యుత్ శాఖ సిబ్బంది సేకరించే పనిలో ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1 నుండి 200 యూనిట్ల వరకూ ఉచితంగా విద్యుత్ను సరఫరా చేస్తే విద్యుత్ పంపిణీ సంస్థలపై 3,500 కోట్ల రూపాయల మేర భారం పడుతుందని అంచనా వేశాయి. ఈ సొమ్మును సబ్సిడీ కింద తెలంగాణ ప్రభుత్వం పంపిణీ సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే అధికారులు లెక్కకట్టారు. రాష్ట్రంలో 200 యూనిట్ల లోపు వినియోగించే వినియోగదా రులు ఎందరు? వారికి ఉచిత్ విద్యుత్ కోసం అయ్యే వ్యయం ఎంత అనే గణంకాలతో ప్రతిపాదనలను కూడా సిద్ధం చేశాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రధానంగా తెల్ల రేషన్ కార్డు దారులకు ఈ 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఉచితంగా సరఫరా చేసేందుకు సిఫారసు చేశాయి. మరోపక్క ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత విద్యుత్ నిమిత్తం తెలంగాణ వ్యాప్తంగా 81,54,158 మంది నుండి దరఖాస్తులు వచ్చాయి. వీటిలో చాలా మంది రేషన్ కార్డు, ఆధార్, సెల్ఫోన్ నంబర్లను సక్రమంగా నమోదు చేసుకోలేదు. మొత్తంగా దరఖాస్తుదారుల్లో 10 లక్షల మందికి అసలు రేషన్ కార్డులేదని తేల్చారు. హైదరాబాద్ పరిధిలో 49.50 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండగా, వీటిలో నెలకు 200 యూనిట్లు లోపు కరెంటు వినియోగించే కనెక్షన్లు 30 లక్షల వరకూ ఉన్నాయని అంచనా. కానీ 19.85 లక్షల మంది మాత్రమే ఉచిత కరెంటుకు దరఖాస్తు చేసుకోగా, వీటిలో 5 లక్షల దరఖాస్తుల్లో రేషన్ కార్డు లేవని తేలింది. దాదాపు 10 లక్షల మంది అసలు దరఖాస్తు చేసుకోలేని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఉచిత విద్యుత్కు 2,418 కోట్ల రూపాయలు కేటాయించడం విశేషం.

# రీజినల్ రింగ్రోడ్ భూసేకరణకు అవసరమైన నిధులు

## కలెక్టరేట్లు, ఎమ్మెల్యే కార్యాలయాలకు అధిక ప్రాధాన్యత

## మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రంకు డబుల్ లైన్ రోడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణంకు భూసేకరణ కోసం అవసరమైన నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని నిర్ణయించామని ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి భట్టీ విక్రమార్క పేర్కొన్నారు. జిల్లాకేంద్రాలలో ఇంకా పూర్తి కాని కలెక్టరేట్ భవనాలను సత్వరమే పూర్తి చేస్తాం అని భట్టి సభకు వివరించారు. గ్రామాలకు రోడ్డు సౌకర్యం పెంచితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కొత్త జవసత్వాలు అబ్బుతాయని ముఖ్యంగా గిరిజన ఆవాసాలకు రోడ్ కనెక్టివిటీని కల్పిస్తామని ఆయన తెలిపారు. నదులపై వాగులపై ఇప్పటి వరకు కనెక్టివిటీ లేని ప్రాంతాలను ఎంపిక చేసి నూతన బ్రిడ్జిల నిర్మాణం ద్వారా అనుసంధానం చేయనున్నారు.రహదారులు ప్రగతి సూచికలు అంటూ బడ్జెట్ ప్రతులలో పేర్కొన్నా ఎంత వరకు రోడ్లు బ్రిడ్జిల నిర్మాణంకు నిధులు కేటాయింపులు చేస్తారో పేర్కొనలేదు. రాష్ట్రంలోని ఐదు వందల పైచిలుకు మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రాలకు డబుల్లైన్ రోడ్ కనెక్టివిటీ అభివృద్ధి పరిచేందుకు తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు బడ్జెట్ ప్రసంగంలో భట్టి విక్రమార్క తెలిపారు.

# నియోజకవర్గంకు 3,500 ఇందిరమ్మ ఇళ్లు

## రూ.7740కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి10,ప్రభాతవార్త :** ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గానికి 3500 చొప్పున నిర్మించి పేదవారికి 2024-25 ఆర్థిక సంవత్సరం నివాస సౌకర్యం కల్పించాలని నిర్ణయించామని తెలంగాణ ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో ఉపముఖ్యమంత్రి భట్టీవిక్రమార్క పేర్కొన్నారు. ఈ పథకానికి బడ్జెట్లో 7,740 కోట్ల రూపాయలు ప్రతిపాదించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైననాటి నుంచి పేదలకు పక్కా ఇళ్ళు కట్టించే ప్రభుత్వ పథకం గత పాలకుల హస్వదృష్టికారణంగా అటుకెక్కింది. బాన్సువాడ నియోజకవర్గంలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి ఇబ్బడి ముబ్బడిగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లనిర్మాణంచేసి లబ్దిదారులకు పంపిణీ చేశారు. బోధన్ వంటి నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళునిర్మించినా లబ్దిదారులకు పంపిణీ చేయకుండా అలానే ఉంచేశారు. దశాబ్ధకాలంగా కట్టిన ఇళ్ళు లబ్దిదారులకు పంపిణీ చేయకపోవడంతో అవిశిథిలావస్థకు చేరుకున్నాయి. గత ప్రభుత్వం అర్హులందరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మిస్తామని చేసిన వాగ్ధానం గాలికి వదిలేసింది. తెలంగాణ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకొని గత పదేళ్ళు కళ్ళుకాయలు కాచేలా ఎదురు చూశారు. ప్రజల అవసరాలను ఆశలను గత ప్రభుత్వం వలే అధికారం కోసం వాడుకోవద్దనే సంకల్పంతో కొత్తగా ఎన్నికైన ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను నియోజకవర్గంకు 3500 చొప్పున కట్టించి ఇవ్వాలని భావిస్తున్నది. ఇంటి స్థలం వుండి ఆర్థికంగా ఇళ్ళు కట్టుకునే స్థోమత లేనివారికి కూడా ఆర్థిక సహాయం చేయడానికి అవసరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి భట్టి వక్రమార్క తెలిపారు. ఇంటి నిర్మాణంకు ఐదు లక్షల నగదు సాహాయం ఇంటి స్థలం ఉన్నవారికి ఇవ్వాలని నిర్ణయించామని బడ్జెట్ ప్రసంగంలో భట్టీ వివరించారు,. ప్రధానమంత్రి ఆవాస్ యోజనపథకం కింద నిధులను గత ప్రభుత్వం ఉపయోగించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్రం నుంచి అత్యధిక నిధులు రాబట్టి వాటిని తెలంగాణ ప్రజలకు మరింత లబ్ది చేకూర్చేలా వినియోగించేలా శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ను వండివార్చినారు.

# 7.30లక్షల కోట్లకు పెరిగిన రాష్ట్ర అప్పు

## ఈ యేడాది రూ. 59వేల కోట్లు

## తక్కువవుతున్న వ్యయాలు

## పెరుగుతున్న ద్రవ్యలోటు

## రాబడులకు, వ్యయాలకు మధ్య భారీ అంతరం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** తెలంగాణ రాబడులను పెంచుకొని స్వీయ ఆర్థిక ప్రగతికి బాటలు వేసుకునే ప్రణాళికాబద్ధమైన లక్ష్యంతో రూపొందించిన తెలంగాణ కొత్త ప్రభుత్వ తొలి బడ్జెట్ సాదాసీదాగానే ఉన్నప్పటికీ అప్పులు, పన్నేతర రాబడులను ఎక్కువ మొత్తంలో నిర్దేశించుకున్నది. ఇప్పటికే రాష్ట్ర అప్పులు రూ. 6,71,757కోట్లకు చేరగా, తాజాగా మరో రూ. 59,625కోట్లను ఈ ఏడాది సమీకరించాలని బడ్జెట్లో పేర్కొంది. పన్నేతర రాబడులు రూ. 20,658కోట్లుగా లక్ష్యం పెట్టుకుంది. 2014 15లో అప్పు రూ. 72658కోట్లుకాగా, తాజాగా ఈ అప్పులు రూ. 6,71,757కోట్లకు చేరుకుంది. గడచిన తొమ్మిదేళ్లలో రూ. 5,99,099కోట్ల కొత్త అప్పులను గత ప్రభుత్వం చేసింది. రుణాలకు వడ్డీ చెల్లింపుల భారం రెవెన్యూ రాబడిలో 34 శాతంగా నమోదైంది. రెవెన్యూ రాబడిలో మరో 35శాతంపైగా ఉద్యోగుల వేతనాలు, పెన్షన్లకు ఖర్చవుతోంది. 2014 15నాటినుంచి బడ్జెట్ అంచనాలతో పోలిస్తే వాస్తవ వ్యయం 61.9శాతంకాగా, 2014 2023 మధ్య సగటు వ్యయం 82.3శాతానికి చేరింది. గత పదేళ్లలో రూ. 14,87,834కోట్లను ప్రతిపాదిస్తే ఇందులో వాస్తవంగా వ్యయం చేసింది. రూ. 12,24,877కోట్లే కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో పెరుగుతున్న ఖర్చులకు ధీటుగా ఆదాయ వనరుల్లో వృద్ధిరేటు లేకపోవడంతో ద్రవ్యలోటు స్థిరంగా పెరుగుతూ వచ్చింది. దీని ప్రభావం తెలంగాణ ఆర్థిక వ్యవస్థపై పడటంతో అప్పులు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొంది. ఈ రుణాలు గడచిన పదేళ్లలో 24.5శాతంపైగా పెరిగాయి. బడ్జెట్ రుణాలకంటే బడ్జెటేతర రుణాలు పెరగడంతో కార్పొరేషన్లు చిక్కుల్లో పడ్డాయి. 2014 15లో మొత్తం రెవెన్యూ రాబడుల్లో రుణాల చెల్లింపుల భారం 14శాతం ఉండగా, గతేడాది ఇది 34శాతానికి పెరిగింది. బహిరంగ మార్కెట్ రుణాల వడ్డీరేటు 7.63శాతంకాగా, గ్యారెంటీ అప్పులకు వడ్డీ రేటు 8.93శాతంనుంచి 10.49 శాతంగా ఉంది. ఇక పెండింగ్ బిల్లుల చెల్లింపులు రూ. 40,154కోట్లు ఈ ప్రభుత్వానికి భారంగా మారాయి.

**వేతనాలు, పింఛన్లకే 40శాతం**

ఉద్యోగుల వేతనాలు, పింఛన్ల వాటా గణనీయంగా పెరుగుతోంది. వార్షిక వృద్ధిరేటు 17శాతంగా ఉండగా, 2014 15లో రూ. 17130కోట్లుగా ఉన్న మొత్తం గతేడాదికి రూ. 48,809కోట్లకు చేరింది. ఈ బడ్జెట్లో ఈ మొత్తం రూ. 52వేల కోట్లుగా ఉందని అంచనా. రాబడుల్లో ఇది 40శాతంగా నమోదవుతోంది.

**భారీగా పెరుగుతున్న ద్రవ్యలోటు**

గతప్రభుత్వ తీరుతో ద్రవ్యలోటు పెరుగుతోంది. మొత్తం రాబడులు, వ్యయాల మధ్య ఉండే తేడానే ద్రవ్య లోటుగా పేర్కొంటారు. ఈ ద్రవ్యలోటు 2014 15లో రూ. 9140కోట్లుగా ఉండగా, 2015-16లో రూ. 18,856కోట్లుగా, 2016-17కు రూ. 35, 281కోట్లకు చేరింది. తాజా ఓటాన్లో ఇది రూ. 53,337కోట్లకు చేరింది. రాబడులకు, వ్యయాలకు అంతరం తీవ్రమవుతోంది. దీంతో లోటు బడ్జెట్కు కారణమవుతోంది.

# తెలంగాణ ఆర్థిక వృద్ధిరేటు 14.7 నుంచి 11.3% తగ్గుదల

## ద్రవ్యోల్బణంలో దేశంలో 5వ స్థానం

## వ్యవసాయ రంగంలో క్షీణత

## ద్వితీయ రంగాల్లో కొంత మెరుగుదల

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** 2024 25 వార్షిక బడ్జెట్ పద్దు అనేక విశిష్టతలను సొంతం చేసుకుంది. దేశంలో ఏ ప్రభుత్వం కూడా తన బడ్జెట్ను అంతక్రితం బడ్జెట్ సైజ్ కంటే అనివార్యంగా తగ్గించలేదు. కోవిడ్ సమయంలోనూ కొంత తగ్గినా చరిత్రలో ఇటువంటి వైఖరి పునరావృత్తం కాలేదు. కానీ తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం తామెందుకు ఓటాన్కు వెళ్లింది విపులంగా పేర్కొంది. ఆర్థిక వృద్ధి14.7 శాతంనుంచి 11.3శాతంగా తగ్గింది. తెలంగాణ ఆర్థిక వృద్ధిరేటు స్థిరమైన ధరలలో 7.5శాతం నుంచి తగ్గి 6.5శాతానికి పడిపోయింది. దేశ స్థాయిలో ఈ వృద్ధి 0.1 శాతం ఎక్కువగా ఉంది. అధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రాలలో తెలంగాణ 5వ స్థానంలో నిల్చింది. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వివిధ రంగాలలో భిన్నమైన పనితీరును కనబర్చింది. ప్రాథమిక రంగాలైన వ్యవసాయం భారీగా క్షీణించింది. ఈ రంగంద్వారా వచ్చే స్థూల విలువ రూ. 49,059కోట్లనుంచి రూ. 45723కోట్లకు తగ్గుదల నమోదైంది. దీంతో మైనస్ 6.8శాతం తగుగ్దల నమోదు చేసుకుంది. ద్వితీయ రంగాలు కూడా వృద్ధిరేటులో తగ్గుదల దిశగా పయనించాయి. విద్యుత్,గ్యాస్, నీటి సరఫరా, వాణిజ్యం, మరమ్మతు సేవలు, హోటళ్లు, రెస్టారెంట్లు, రైల్వేలు, రవాణా రంగాలలో గణనీయమైన తగ్గుదల నమోదు చేసుకుందని పేర్కొంది. కాగా, తయారీ రంగం కొంత పురోగతి సాధించింది, గతేడాది 1.3శాతం వృద్ధిరేటుకంటే మరో 5.9 శాతం వృద్ధి చెందింది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాలు, మైనింగ్, క్వారీ వంటి రంగాలు వృద్ధిరేటు సాకారం చేసుకున్నాయి.

**తలసరి...** తెలంగాణ తలసరి ఆదాయం కూడా వృద్ధిరేటులో క్షీణత నమోదు చేసుకుంది. గడచిన పదేళ్లుగా భారీ వృద్ధిరేటు దేశంలో నెంబర్ 1 చెప్పుకున్న తలసరి ఆదాయంలో కొంత వెనుకంజ నమోదైంది.2023-24లో రూ 3,43,297గా అంచనా వేయగా, గతేడాది తలసరి రూ. 3,09,912గా ఉన్నప్పటికీ వృద్ధిరేటులో ప్రతికూలత ఎదురైంది.

**ఓటాన్ ఎందుకంటే:** కాంగ్రెస్ ప్రభుత్వం తొలుత ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు అయిష్టత వ్యక్తం చేసినప్పటికీ కేంద్ర ఓటాన్ నేపథ్యంలో తప్పలేదని ప్రకటించింది. నిధుల సమీకరణపై స్పష్టమైనఅవగాహన ఉందని పేర్కొంది. తెలంగాణ సమగ్రాభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం నిధుల కేటాయింపులకు ప్రాధాన్యత నిచ్చింది. అప్పులు సవాలుగా మారాయని గుర్తించింది.

# విద్యారంగానికి పెరిగిన బడ్జెట్ కేటాయింపులు

## రూ. 2వేల కోట్లకుపైగా పెంపు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ. 500కోట్లు కేటాయింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యా రంగానికి గత బడ్జెట్ కంటే ఎక్కువ నిధులు కేటాయించింది. గత బడ్జెట్ కంటే 1.5 శాతం కేటాయింపులు ఎక్కువగా కేటాయించారు. గత ఏడాది 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యాశాఖకు రూ.19,580 కోట్లను కేటాయించారు. అయితే రాబోయే ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికి మొత్తం విద్యారంగానికి రూ. 21,389 కోట్లను కేటాయించారు. ఇది మొత్తం బడ్జెట్ రూ. 2,75,891 కోట్లలో 7.75 శాతంగా ఉంది. గతేడాది మొత్తం బడ్జెట్లో 6.5 శాతం నిధులను కేటాయించగా..ఈ ఏడాది అదనంగా 1.25 శాతం నిధులను ఎక్కువగా కేటాయించారు. గత ఏడాది పాఠశాల విద్యకు రూ. 16,092 కోట్లను కేటాయించగా ఈ ఏడాది రూ. 17,931 కోట్లను కేటాయించారు. ఉన్నత విద్యాకు గత ఏడాది రూ.3001 కోట్లను కేటాయించగా.. ఈ ఏడాది రూ. 2959.10కోట్లను కేటాయించారు. సాంకేతిక విద్యాకు గత ఏడాది రూ. 487 కోట్లను కేటాయించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఈ ఏడాది రాష్ట్రంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఇందుకోసం ప్రత్యేకంగా రూ. 500 కోట్లను కేటాయించింది.

**విద్యారంగానికి కేటాయింపుల పెంపుపై సంఘాల హర్షం**

తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగానికి బడ్జెట్లో నిధుల కేటాయింపు గత ఏడాది కంటే ఈ ఏడాది పెంచిన నేపథ్యంలో ఉపాధ్యాయ సంఘాలు హర్షం ప్రకటించాయి. విద్యారంగానికి కేటాయింపులు పెంచి ప్రాధాన్యత పెంచారని టీఎస్ యూపీఎఫ్ హర్షం వ్యక్తం చేస్తూ.. కేటాయింపులు పెంచడాన్ని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. విద్యరంగానికి నిధుల కేటాయింపుల్లో గతం కంటే పెంచినందుకు టీఆర్టీఎఫ్ హర్షం ప్రకటించింది.



శనివారం అసెంబ్లీలో బడ్జెట్ ప్రతాలను పరిశీలిస్తున్న మాజీ మంత్రి హరీష్రావు తదితరులు

# వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,500కోట్లు

## ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణం త్వరలో ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. వచ్చే ఏడాది 2024-25 ఆర్థిక సంవత్సరానికి వైద్య, ఆరోగ్య శాఖకు రూ. 11,500 కోట్లను కేటాయిస్తున్నట్టు రాష్ట్ర సర్కార్ బడ్జెట్లో కేటాయింపులు చేసింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాని పెరిగిన వైద్య ఖర్చుల నేపథ్యంలో మరింత విస్తృత పరచడానికి రూ.5లక్షల నుంచి రూ. 10లక్షల వరకు ఉచిత వైద్యం పొందేలా చర్యలు తీసుకోనున్నట్టు ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న సూపర్ స్పెషాలిటీ మరియు ఇతర ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలు, నర్సింగ్ కాలేజీల నిర్మాణానికి కావలసిన నిధులను మంజూరు చేసి వాటిని త్వరలోనే పూర్తి చేయాలని నిర్ణయించింది. నిమ్స్లో వైద్యసేవలు విస్తృత పరిచేందుకుగానూ నిమ్స్ వైద్యశాల విస్తరణకు తగిన నిధులు కేటాయించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అలాగే పాతబస్తీలోని చారిత్రాత్మక ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభించనున్నట్టు శనివారం ప్రవేశ పెట్టిన బడ్జెట్ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించింది.

# పరిశ్రమల శాఖకు రూ.2,543కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** పారిశ్రామిక అభివృద్ధి ఒకే చోట కేంద్రీకృతం కాకుండా రాష్ట్ర నలమూలలు అభివృద్ధి చెందడానికి ఫార్మా క్లస్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. డ్రైపోర్టు వల్ల సరుకు రవాణా ఖర్చులు తగ్గించేందుకు మన ఉత్పత్తులను సలభంగా ఎగుమతి చేసుకునే సౌకర్యం మన రాష్ట్ర పారిశ్రామిక రంగానికి అందించబోతున్నామని అందులో భాగంగానే పరిశ్రమల శాఖకు రూ.2543కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వం తరుపున రెండు లెదర్ పార్కులను ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఇటీవల పారిశ్రామిక వేత్తలతో వరుస సమావేశాలు నిర్వహించామని, మన రాష్ట్రానికి రూ.40వేల కోట్ల రూపాయలకుపైగా పెట్టుబడులు రానున్నాయని తెలిపారు.

# ఐటి శాఖకు రూ.774కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:** హైదరాబాద్లోని ఐటి పరిశ్రమ రోజురోజుకు అభివృద్ధి చెందుతుని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి జరగాలంటే ఒక హైదరాబాద్ మాత్రమే సరిపోదని, ఇలాంటి అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం నలుమూలలకు విస్తరించాలన్నారు. ఐటి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు విస్తరించేందుకు ప్రణాలికలు రచిస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఐటి పరిశ్రమలు రావాలంటే పటిష్టమైన విధానం ఉండాలన్నారు. అందుకే అమెరికాలోని ఐటి సర్వ్ అనే సంస్థతో సంప్రదింపులు జరుపుతున్నాం అన్నారు. దీని వల్ల తెలంగాణ రాష్ట్ర ఐటి రంగంలో తిరుగులేని శక్తిగా మారుతుందనడంలో సందేహం లేదన్నారు. దేశ వ్యాప్తంగా అత్యంత పటిష్టమైన ఫైబర్నెట్ వర్క్ కనెక్షన్ ఉండే రాష్ట్రంగా తెలంగాణాను తీర్చిదిద్దుతాామని అన్నారు. అందులో భాగంగానే ఐటి శాఖకు రూ.774కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

# వయసును తగ్గిద్దామా !

యవ్వనంలోలా ఉండాలని ఏ మహిళకు ఉండదు చెప్పండి. కానీ కొంతమంది ఏళ్లు గడిచినా చిన్న వాళ్లలా కనిపిస్తే.. కొందరినేమో త్వరగా వృద్ధాప్యం పలకరిస్తుంది. ఇది వారి వంశపారంపర్యమేమో అనుకుంటాం. కానీ కొన్ని జీవన సూత్రాలు పాటిస్తే ఎవరైనా వయసును తగ్గించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అవేంటంటే..



**చన్నీటి స్నానం :** ఈ కాలంలో చన్నీటి స్నానం ఏంటంటారా.. సీజన్ ఏదైనా చల్లటి నీళ్లతో స్నానం చేస్తే వచ్చే లాభాలు అనేకం. ఇది మెటబాలిజాన్ని పెంచటమే కాదు. రక్త ప్రసరణనూ వృద్ధి చేస్తుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచి, యవ్వనంగా కనిపించేలా చేస్తుంది.

**ఉపవాసం..** కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఉపవాసం ఉంటూనే ఉంటాం. వారంలో ఒక రోజు తప్పనిసరి చేసుకోండి. జీర్ణవ్యవస్థకు ఇలా అప్పుడప్పుడే విశ్రాంతినిస్తే.. చర్మంలో కొత్త కణాల వృద్ధి జరుగుతుంది. దీంతో వృద్ధాప్య ఛాయలూ త్వరగా ఏర్పడవు. అలానే మైండ్‌ఫుల్ ఈటింగ్.. అంటే తినే ప్రతి ముద్దనీ ఆస్వాదిస్తూ తినాలట. ఇదీ మనల్ని నిత్య యవ్వనంగా ఉంచుతుంది.

**కళలతో..** మీకు డ్యాన్స్ చేసే అలవాటు ఉందా లేదా సంగీత వాద్యాలేమైనా వాయించగలరా? లేదంటే నేర్చుకోండి. ఎందుకంటే క్రమం తప్పకుండా నాట్యం చేసేవాళ్లు శారీరకంగానే కాదు..మానసికంగానూ ఫిట్‌గా తయారవుతారు. ఇక సంగీతంలో ప్రవేశం ఉంటే.. కాగ్నిటివ్ సామర్థ్యం పెరిగి, కొత్త ఆలోచనలకీ ఆస్కారం ఉంటుంది.

**కృతజ్ఞతలు చెప్పండి..** ఈ తీరు ఆశావహ దృక్పథాన్ని ఏర్పరుస్తుంది. ఉత్సాహంగా ఉరకలు వేసే మనసు యవ్వనానికి ప్రతీకే కదా! పోనీ ఒత్తిడి లేకపోయినా ఆ ప్రభావం శరీరం మీద సానుకూల ప్రభావం చూపుతుంది. ఇదీ మేలు చేసేదే! అందుకే ఎప్పుడూ నవ్వుతూ ఉండండి. కొత్త పరిచయాలు ఏర్పరచుకోండి. నలుగురితోనూ మంచి బంధాలు వారి ఆయుష్షు పెరగటమే కాదు. వృద్ధాప్యమూ త్వరగా దరిచేరదట. □

# ఇబ్బందే వందల కోట్ల వ్యాపారమైంది !

**పెద్ద చదువు, ఉన్నత ఉద్యోగం చాలు.. అనుకోలేదామె. ఆంత్రప్రెన్యూర్ అవ్వాలని కలలు కన్నారు. వ్యాపార నేపథ్యం లేకపోయినా నిరూపించుకోవడమే కాదు. రూ.వందల కోట్ల ఆడియో బ్రాండ్‌ని నెలకొల్పారు. తోటి మహిళలకు ఉపాధినీ చూపిస్తూ.. అంతర్జాతీయ ప్రమాణాలున్న సంస్థగా తీర్చిదిద్దారు. మిథుల దేశభక్తిని. ఆ ప్రయాణాన్ని తెలుసుకుందాం..**



వ్యాపారవేత్త అవ్వాలి.. ఎనిమిదో తరగతిలో ఏర్పరచుకున్న కల ఇది. అలాగని మాదేమీ వ్యాపార నేపథ్యమున్న కుటుంబం కాదు. మాది విజయవాడ, నాన్న విద్యాసాగర్, అమ్మ అన్నపూర్ణ ఇద్దరూ ఉద్యోగులే. కంప్యూటర్స్‌లో మాస్టర్స్, ఫ్లోరిడా స్టేట్ యూనివర్సిటీ నుంచి ఎంబిఎ పూర్తయ్యాక అమెరికాలో అయిదేళ్లు ఉద్యోగం చేశారు. మావారు విశ్వనాథ్ అక్కడే పరిచయమయ్యారు. ఇద్దరినీ కలిపిందీ వ్యాపారంపై ఆసక్తే. కానీ ఏం చేయాలన్నదే త్వరగా తట్టలేదు. ఓసారి భారత్‌కి వచ్చినప్పుడు ఛార్జింగ్ కేబుల్ కోసం చాలా వెదికామంటే నమ్ముతారా? ఒక్కటీ సరిగా లేదు. పైగా విదేశీ సంస్థలచే హవా. అవేమో మనకి నప్పేలా లేదు. ఆ ఇబ్బందే మా వ్యాపార ఆలోచనకు స్పష్టత తెచ్చింది. ఉద్యోగాలకు రాజీనామా ఇచ్చి భారత్‌కి వచ్చేశాం. మా ఆలోచన విని ఇంట్లోవాళ్లు మంచి ఉద్యోగం మాని, ఈ సాహసం అవసరమా' అన్నా.. చివరకు కాదనలేకపోయారు. ఇక మేమూ పరిశోధన మొదలుపెట్టాం. మనకు దొరికే ఛార్జింగ్ కేబుల్స్ అన్నీ పక్కదేశాల్లో తయారైనవే. ఇక బ్రాండెడ్‌వేమో ఖర్చెక్కువ. మన అభిరుచులు, సంస్కృతే కాదు, వాతావరణ పరిస్థితులూ భిన్నమే. మనకు ప్లగ్ పాయింట్ల గోడకే ఉంటాయి. మార్కెట్లో దొరికే కేబుల్సేమో చిన్నవి, పిన్‌లూ వేరుగా ఉంటాయి. అంతేకాదు. మనదగ్గర ఓల్టేజ్‌లో తేడాలెక్కువ. అందుకే ఛార్జింగ్ సరిగా కాకపోవడం, త్వరగా పాడవడం వంటి సమస్యలని గుర్తించాం. ఇవన్నీ తట్టుకునేలా ఎక్కువ కంట్రోలర్స్‌తో మామూలు దానికంటే రెట్టింపు పొడవులో కేబుల్స్, ఛార్జర్లను ప్రవేశపెట్టాం. దీనికోసం ఆరునెలలు చైనా వెళ్లి, డిజైన్ చేయించుకున్నాం. అలా 2016లో మా ఇద్దరి పేర్లమీదుగా 'మివి' ప్రారంభమైంది. 2020లో హైదరాబాద్‌లో తయారీనీ మొదలుపెట్టాం. దేశంలో ఈ కేటగిరీలో మాన్యుఫాక్చరింగ్ చేస్తోన తొలి సంస్థ మాదే. అమ్మకాలేమో ఈ-కామర్స్‌లో! కొత్తలో ఒకే వ్యక్తి వెంటవెంటనే రెండు కారు ఛార్జర్లు కొన్నారు. అప్పట్లో ప్రతిదీ నేనూ, మావారే చూసుకునేవాళ్లం. దీంతో ప్రొడక్ట్ పాడైందేమోనని కంగారుపడ్డాం. అప్పటికి రోజుకు 3,4 ఆర్డర్లే వచ్చేవి మరి. ఫోన్‌చేస్తే 'గతంలో కొన్నవేమీ పనిచేయలేదు. ఇది చాలా బాగా పనిచేస్తోందని మా ఆవిడ కోసం మరొకటి కొన్నా' అన్నారు. అది విని ఎంత సంతోషించామో. ఇప్పుడు మా వ్యాపారం రూ.300 కోట్లు. దేశీ ఉత్పత్తి అంటే నమ్మలేకపోతున్నాం. అంతర్జాతీయ ప్రమాణాలు ఉపయోగిస్తున్నా'రన్న కామెంట్లే మాకు ఎక్కువ సంతృప్తినిస్తాయి. ప్రస్తుతం 1500 మంది ఉద్యోగులున్నారు. కానీ తొలిరోజుల్లో ఈ తరహా సంస్థలు లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడ్డాం. ఎక్కువ జీతాలు, బెనిఫిట్స్ ఇచ్చి తీసుకున్నాం. ఛార్జర్లు, కేబుళ్లతో మొదలై ఇయర్ బడ్స్, ఇయర్‌ఫోన్స్, స్పీకర్లు, సౌండ్‌బార్, స్మార్ట్‌వాచ్ వంటి ఉత్పత్తులెన్నో తీసుకొచ్చాం. గత ఏడాది మాన్యుఫాక్చరర్ అవార్డు సహా ఎన్నో పురస్కారాలూ అందుకున్నా. అమెరికాకి యాపిల్, దక్షిణ కొరియాకు శాంసంగ్ అలా భారత్ అనగానే మివి గుర్తొచ్చేలా చేయాలననది నాకల. ఈ ఏడాది ఆఫ్‌లైన్ అమ్మకాలూ ప్రారంభించబోతున్నాం.



**తక్కువ చేసుకోవద్దు....** వ్యాపారమనే కాదు, ఏం చేయాలన్నా అమ్మాయిలకు మీవల్ల కాదు అన్న మాట వినిపిస్తుంది. అంతేందుకు 'మివి' కోఫౌండర్‌ని అన్నప్పుడు చాలామంది పేరుకే అనుకునేవారు. కానీ మార్కెటింగ్ నయవహారాలన్నీ చేసుకునేది నేనే. అందుకోసం కొన్నేళ్లు పిల్లల్నీ వద్దనుకున్నా. వాదించడం నా నైజం కాదు. నా ప్రెజెంటేషన్, ఆలోచనలు విన్నాక అవతలివాళ్లే అభిప్రాయం మార్చుకునేవారు. మా సంస్థలో 80 శాతం ఉద్యోగులు మహిళలే! ఎలక్ట్రానిక్ వస్తువులను అమర్చడానికి చాలా ఓపిక కావాలి. అది మనలోనే ఎక్కువ. ఇప్పటివరకూ ఉతనపత్తి ఏ కంప్లైంట్లూ లేవు. ఈ ఉదాహరణ చాలదా.. మనపై మనకు నమ్మకం ఉంటే ఎలాంటి పనికైనా మనం అర్హులమే అని చెప్పడానికి. □

# బయట తిన్నారా?

ఒంటరిగా ఉంటూ ఉద్యోగం చేసే అమ్మాయిలు వంటరాదనో లేదా వండుకునే తీరిక లేదనో.. తరచూ బయట దొరికే ఆహారంపై ఆధారపడుతుంటారు. ఇవి ఎక్కువగా జంక్, నూనె పదార్థాలు కావడం వల్ల అజీర్తి అధికబరువు వంటి వాటితో పాటు గొంతు, కడుపులో చికాకులూ తలెత్తుతాయి. అలాకాకూడదంటే..



★ నూనె సంబంధిత పదార్థాలు ఎక్కువగా తింటే వెంటనే గోరువెచ్చని నీళ్లను తాగండి. ఇవి జీర్ణప్రక్రియను వేగవంతం చేస్తాయి. గ్రీన్‌టీని తాగండి. ఇందులో ఫ్లేవనాయిడ్లు జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేలా చేస్తాయి.

★ ఆయిల్ ఫుడ్ తిన్న వెంటనే చల్లటి పదార్థాలు తింటే కడుపు, కాలేయం, పేగులపై ఒత్తిడి పెంచుతాయి. దీంతో తిన్న ఆహారం అరగడానికి ఎక్కువ సమయం పడుతుంది. ★. కొవ్వు పదార్థాలున్న ఆహారం తీసుకుంటే. ఆ తర్వాత కనీసం అరగంటైనా తప్పక నడవండి. అప్పుడే ఒంట్లో అదనపు కొవ్వులు పేరుకోకుండా ఉంటాయి. జీర్ణ క్రియా సక్రమంగా జరుగుతుంది. ఫలితంగా బరవూ తగ్గొచ్చు. ★. ఆయిల్ ఎక్కువగా ఉన్న ఫుడ్ తీసుకున్నాక ఒక వెల్లుల్లిని తింటే మంచిది. ఇందులో అలిసిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది గుండె సంబంధిత సమస్యలను నివారించడమే కాదు, రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా తగ్గిస్తుంది. □

# పదార్థాలు పాడవకుండా..

తీరిక లేని జీవితంలో ఏ రోజు కారోజు వెళ్లి.. తాజా కూరగాయలు కొనుక్కోవడం కొంచెం కష్టమైన సంగతి. అందుకు బదులుగా కవర్లలో పెట్టి ఫ్రిజ్‌లో భద్రం చేయడం మామూలే. మరి అవి వారం పదిరోజుల వరకూ తాజాగానే ఉండాలంటే. సిలికాన్ వెజిటబుల్ ఫుడ్ స్టోరేజ్ బ్యాగ్స్ వాడితే సరి. ఈ జిప్ లాక్ కవర్లు గాలి చొరబడనివ్వవు. మందంగా ఉంటాయి. సీల్ వేసినట్టుగా ఉండి.. కాయలు, పండ్లను మరింత తాజాగా ఉంచుతాయి. నాణ్యమైన మెటీరియల్‌తో చేయడం వల్ల మళ్లీ మళ్లీ వాడుకోవచ్చు. ఒకెదాని మీద ఒకటి కాకుండా పక్కపక్కన నిలబెట్టొచ్చు. ఈ స్టోరేజ్ కంటెయినర్ ఫ్రీజర్ సంచేల్లో లంచ్‌తో సహా చిరుతిళ్లు, పానీయాలను కూడా భద్రం చేసేయొచ్చు. వీటిల్లో ఉంచిన పదార్థాల్ని మరో పాత్రలోకి తీయకుండా.. తిన్నగా కవర్‌తోనే అవెన్‌లో వేడిచేయొచ్చు. ఫ్రిజ్‌లో ఎక్కువ స్థలం ఆక్రమించదు. డిష్‌వాషర్‌తో శుభ్రం చేయడమూ తేలికే. నాణ్యమైన సిలికాన్ కనుక పదార్థాల రుచి తగ్గదు, విషతుల్యం కాదు. □



## చెలి చిట్కా

చేపలు బురదవాసన, నీచువాసన రాకుండా వాటిని ముక్కలుగా తరగటానికి ముందు ఒక గంటపాటు ఉప్పునీటిలో వేసినతర్వాత శుభ్రమైన నీటితో కడగండి.

# చికెన్‌తో కొత్త రుచులు.

ఇంట్లో చికెన్ ఉంటే.. దాంతో పులుసు పెట్టాలా లేదా వేపుడు చేయాలా అని ఆలోచిస్తాం లేదా గబగబా బిర్యానీ వండేస్తాం. కానీ చికెన్‌తో అవే కాదు మరికొన్ని రుచులూ చేసుకోవచ్చు.

## అచారీ చికెన్

**కావలసినవి :** చికెన్ : అరకేజీ, ఎండుమిర్చి: నాలుగు, ధనియాలు: రెండు టేబుల్‌స్పూన్లు, ఆవాలు: పావు టేబుల్‌స్పూను, జీలకర్ర : టేబుల్‌స్పూను, మెంతులు: పావు చెంచా, సోంపు : ఒకటిన్నర చెంచా, ఉల్లిముక్కలు-కప్పు, టొమాటో ముక్కలు: ముప్పావుకప్పు, నూనె : రెండు టేబుల్‌స్పూన్లు, అల్లంవెల్లుల్లి: టేబుల్‌స్పూను, పసుపు: పావుచెంచా, కారం: ఒకటిన్నర చెంచా, చక్కెర: ఒకటిన్నర చెంచా, పెరుగు: అరకప్పు, ఆవకాయ గుజ్జు: టేబుల్‌స్పూను, కొత్తిమీర తరుగు: పావుకప్పు, అల్లం తరుగు-చెంచా.



**తయారీ విధానం :** ఎండుమిర్చి ధనియాలు, ఆవాలు, జీలకర్ర, మెంతులు, సోంపు నూనె లేకుండా వేయించి తీసుకోవాలి. చల్లారాక మిక్సీలో పొడి చేసుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి నూనె వేసి, వేడయ్యాక ఉల్లిముక్కలు అల్లంవెల్లుల్లి ముద్ద, ముందుగా చేసుకున్న పొడి వేయాలి. రెండు నిమిషాలయ్యాక టొమాటో గుజ్జు, కారం, పసుపు, తగినంత ఉప్పు, చక్కెర వేసి బాగా కలిపాలి. అన్నీ వేగాక గిలకొట్టిన పెరుగు, దాని తరువాత చికెన్ ముక్కలు, అరకప్పు వేణ్నీళ్లు పోయాలి. చికెన్ పూర్తిగా ఉడికాక ఆవకాయ గుజున, కొత్తిమీర తరుగు అలనం తరుగు వేసి బాగా కలిపి దింపేయాలి.

## చెట్టినాడ్ పెప్పర్ చికెన్..

**కావలసినవి :** చికెన్: అరకేజీ, జీలకర్ర: చెంచా, ధనియాలు: రెండు చెంచాలు, ఎండుమిర్చి: అయిదు, మిరియాలు: మూడుచెంచాలు, దాల్చినచెక్క: చిన్న ముక్క, యాలకులు: నాలుగు, సోంపు: చెంచా, ఎండుకొబ్బరిపొడి:పావుకప్పు. అల్లం: చిన్నముక్క, వెల్లుల్లి రెబ్బలు: పది, నూనె: అరకప్పు, బిర్యానీ ఆకులు: రెండు, ఆవాలు: చెంచా, ఉల్లిపాయ ముక్కలు : రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు : చెంచాకరివేపాకు రెబ్బలు : రెండు, టొమాటోగుజ్జు: ఒకటిన్నర కప్పు, ఉప్పు : తగినంత, కారం: రెండు చెంచాలు, పసుపు: చెంచా, చింతపండుగుజ్జు: రెండు చెంచాలు, కొత్తిమీర తరుగు : రెండు చెంచాలు.



**తయారీ విధానం :** జీలకర్ర, ధనియాలు, ఎండుమిర్చి, మిరియాలు, దాల్చినచెక్క, యాలకులు, సోంపు, ఎండుకొబ్బరి, అల్లం, వెల్లుల్లి రెబ్బలు వేయించి, చల్లారాక అన్నీ మిక్సీలో గ్రైండ్ చేయాలి. అదే బాణలిలో బిర్యానీ ఆకులు, ఆవాలు వేసి వేగాక ఉల్లిముక్కలు, పచ్చిమిర్చి తరుగు, కరివేపాకు వేసి వేయించాలి. చికెన్ ముక్కలు వేసి కాసేపు వేయించి రుబ్బిన మసాలా టొమాటో గుజ్జు, ఉడికించి దించేముందు కొత్తిమీర చల్లాలి.

## చికెన్ రోస్ట్

**కావలసినవి :** చికెన్: కెజి, పసుపు-పావుచెంచ్చా, కారం: పావు చెంచా, ధనియాలపొడి: పావుచెంచా, వెల్లుల్లి ఎంబ్బలు అయిదు, పచ్చిమర్చి : అయిదు, ఉప్పు: తగినంత, ఉల్లిపాయలు: మూడు, టొమాటో : ఒకటి (పేస్టులా చేసుకోవాలి) కరివేపాకు రెబ్బలు : మూడు, గరంమసాలా: పావుచెంచా, మిరియాలపొడి పావుచెంచా, నిమ్మకాయ: ఒకటి, నూనె : వేయించేందుకు సరిపడా.



**తయారీ విధానం :** చికెన్ కడిగి చిన్న ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. తగినంత ఉప్పు వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రానినన చికెన్ ముక్కలపైన వేసి బాగా కలపాలి. గంటతరువాత స్టౌమీద బాణలి పెట్టి టేబుల్ స్పూను నూనె వేసి ఉల్లిపాయ ముక్కలు వేయించుకుని తీసుకోవాలి. అదే బాణలిలో కప్పు నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి తీసుకోవాలి. మో బాణలిట రెండు టేబుల్‌స్పూన్ నూనె వేసి మిగిలిన పచ్చిమిర్చి, కరివేపాకు వేయించాలి. నిమిషం తరువాత టొమాటో గుజ్జువేసి, ముందుగా వేయించుకున్న చికెన్ ముక్కల్ని వేయాలి. చికెన్ ముక్కలకు టొమాటో గుజ్జు పట్టాక ఉల్లిపాయ ముక్కలు గరంమసాలా, మిరియాలపొడి మిలిగిన నిమ్మరసం చేసి బాగా కలిపి రెండు నిమిషాలయ్యాక దింపేయాలి.

## చిల్లీ చైనీస్ చికెన్

**కావలసినవి :** చికెన్: అరకేజీ, మొక్కజొన్నపిండి: రెండు టేబుల్‌స్పూన్లు, సోయాసాస్ : నాలుగు టేబుల్‌స్పూన్లు, గుడ్డు : ఒకటి, ఉల్లిపాయలు, రెండు, నూనె : కప్పు, ఎండుమిర్చి:ఆరు, వెల్లుల్లి తరుగు: రెండు టేబుల్‌స్పూన్లు, అల్లం తరుగు: చెంచా, టామాటో కెచప్: రెండు టేబుల్‌స్పూన్లు, క్యాప్సికం : రెండు, ఉప్పు: తగినంత.



**తయారీవిధానం :** చికెన్‌ని చిననన ముక్కలుగా కోసి పెట్టుకోవాలి. ఓ గిన్నెలో చికెన్ ముక్కలు, మొక్కజొన్నపిండి, సోయాసాస్, గుడ్డు సొన వేసి అనిననంటినీకలిపి పెట్టుకోవాలి. స్టౌమీద బాణలి పెట్టి రెండు టేబుల్‌స్పూన్ల నూనె వేసి ఎండుమిర్చి ఉల్లిపాయ ముక్కలు అల్లం-వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. అవి వేగాక టొమాటో కెచప్. తగినత ఉప్పు వేసి ఓసారి కలిపి దింపేయాలి. మరోబాణలిని పొయ్యిమీద పెట్టి మిగిలిన నూనె వేసి చికెన్ ముక్కల్ని వేయించి టొమాటోసాస్‌లో వేయాఇ. తరువాత అన్నింటినీ కలిపి స్టౌమీద పెట్టి క్యాప్సికం ముక్కలు, కప్పు వేసి నీళ్లపోసి స్టౌని సిమ్‌లో పెట్టాలి. మిశ్రమం కాస్త చికబడ్డాక

## అంతర్వాణి

# భయభక్తులతో దేవుడిని సేవిద్దాం



'నీయందు భయభక్తులుగలవారి నిమిత్తము నీవు దాచియుంచిన మేలు యెంతో గొప్పది, నరులయెదుట నిన్ను ఆశ్రయించువారి నిమిత్తము నీవు సిద్ధపరచిన మేలు ఎంతో గొప్పది' (కీర్తన 31:19). దేవునియందు భయభక్తులు చూపించేవారికి దేవుడు దాచి ఉంచిన మేలు ఎంత గొప్పది అంటే అది మాటలకందని మేలు. దేవుడిపై భయం అంటే ఏదో కీడు జరుగుతుందని కాదుకానీ, ఆయనను మనస్ఫూర్తిగా ప్రేమిస్తూ, నా తండ్రిని నేను ఘనపరచకపోతే ఎవరు ఘనపరుస్తారు, నా దేవుడికి నేను భయపడకపోతే ఎవరు భయపడతారు, ఆయన తన పరిశుద్ధరక్తంతో నాకు మహాగొప్ప 'రక్షణ'ను దయచేసిన దేవుడిని మహిమపరచడం నా కనీసకర్తవ్యం అని భావించేవారు ప్రభువుపై తమ భయభక్తులను తప్పక చూపిస్తారు. 'ఎవని మనస్సు నీమీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. ఏలయనగా అతడు నీయందు విశ్వాసముంచియున్నాడు' (యెషయా 26:3). మన మనసు నిత్యం దేవుడిని ఆనుకుని ఉంటే హృదయంలో సంతోషం ఉప్పొంగిపోతూ ఉంటుంది. దీంతో ప్రభువుకు ఇష్టమైన పనులనే మనం చేసేందుకు ప్రయత్నిస్తాం. అయితే దేవుడిపై భయభక్తులు కలిగి ఉండడం అంటే అదేదో చేతకాని వారు, బలహీనులు, నిస్సహాయులే చేస్తారు అనుకునేవారు లేకపోలేదు. మేం బలవంతులం, జ్ఞానవంతులం, డబ్బు, హోదా..ఉన్నవారం కాబట్టి మాఇష్టానుసారంగా జీవిస్తాం. దేవుడిని ఆశ్రయించాల్సిన అవసరం లేదని విర్రవీగేవారు లేకపోలేదు. మనం దేవుడిపై భయాన్ని, భక్తిని చూపిస్తున్నాం అంటే ఆయన శక్తిని, ప్రేమను, కృపను అనుభవిస్తున్నామని అర్థం. భవిష్యత్తులో కలిగే మేలు గురించే కాదుకానీ, మనం, మన కుటుంబాలు, సంఘాలు క్షేమాంగా ఉండాలంటే తప్పనిసరిగా ప్రభువుపై భయభక్తులను చూపాల్సిన అవసరం ఉంది. ఆయనలో తప్ప మనకు భద్రత ఎక్కడా లేదు. ఆయనలో తప్ప మనకు క్షేమం, రక్షణ మరొక నామంలో లేదు. అయితే ప్రస్తుతం మనం చాలా క్లిష్టపరిస్థితుల గుండా పయనిస్తున్నాం. క్రైస్తవులను ద్వేషించేవారు, వారిని హింసించేవారి సంఖ్య పెరిగిపోతున్నది. భవిష్యత్తులో మరిన్ని దాడులు క్రైస్తవులపై జరగవచ్చు. సువార్తను ప్రకటించేవారిని హతమార్చేందుకు వెనుకాడరు. అయినా ఈలోకంలో తాత్కాలికమైన క్షేమం, భద్రత మనకు లేకపోవచ్చు. కానీ దేవుడి కృపాబలం మనకుంది. మనం హింసించబడడం దేవుడి చిత్తమైతే దేవుడే ఆ పరిస్థితులను అనుమతిస్తాడు. కారణం ఆయనపై మన విశ్వాసాన్ని పెంచేందుకు మాత్రమే. మన గురి, నిరీక్షణ పరలోకంలో సదాప్రభువు సన్నిధిలో నిలిచి, ఆయనను ఆరాధిస్తాం. ఈ భావనతో మనం నిత్యం దేవుడిపై భయభక్తులతో ముందుకు సాగుదాం.

-పి.వాణిపుష్ప

# పిల్లల గది ఎలా ఉంది ?

ఈ రోజుల్లో ఎంత చిన్ని ఇంట్లో ఉంటున్నా పిల్లలకోసం విడిగా కొంత స్థలమో, గదో ఉంచుతున్నారు. దీన్ని వారికి సౌకర్యంగానే కాదు.. సృజనాత్మకంగానూ, అందంగానూ సర్దితేనే వాళ్లూ హ్యాపీగా ఉంటారు. అందుకోసం ఏం చేయాలంటే..

**సాయం తీసుకోండి..** ఇంట్లో పిల్లలున్నప్పుడు గదులన్నీ బొమ్మలతోనే నిండిపోతాయి. ఆటలాడి వాటిని ఏ పార్ట్‌కి ఆ పార్ట్ విడదీసి పెట్టేస్తుంటారు. అమ్మలేమో! తర్వాత వాటిని తిరిగి యథాస్థానంలో పెడతారు. మర్నాడు షరామామూలే! ఎన్నాళ్లిలా.. అందుకే ఓ నెలరోజుల పాటు వారి ఆటలు ముగిశాక గదిని శుభ్రం చేసేటప్పుడు చిన్నారుల్నీ భాగస్వాముల్ని చేయండి. ఇలా క్రమం తప్పకుండా చేస్తే.. ఆడుకున్నా పాడు చేయరు. తీసినచోటే భనరదంగా పెట్టేస్తారు. ఇంతకీ పిల్లల ఆట వస్తువులన్నీ దాచిపెట్టడానికి ఆరనగనైజర్ ఉన్నాయి కదూ! లేదంటే ఇల్లంతా చిందరవందరగా కనిపిస్తుంది మరి.

**తక్కువ వస్తువులతో..** చిన్నారుల గదుల్లో వీలైనంత తక్కువ వస్తువులూ, ఫర్నిచర్‌ని ఉంచండి. మంచం లాంటివే అవసరం లేదు. కింద ఓ పరుపు, ఫోమ్ మ్యాట్స్ వంటివి వేస్తే.. దెబ్బలూ తగలవు. పాడవ్వవు కూడా.

**బ్లాక్‌బోర్డ్ ఏర్పాటు..** ఏదిగే పిల్లలు తమ క్రియేటివిటీనంతా గోడలమీదే చూపిస్తుంటారు. అందుకే అవన్నీ బుజ్జాయిల గీతలతో నిండిపోతుంటాయి. ఈ ఇబ్బంది లేకుండా వారికందే ఎత్తులో బ్లాక్‌బోర్డ్ తగిలించడమో, లేదా షీట్ ఏర్పాటు చేయడమో చేయండి. మీ ఆంక్షలు లేకుండా సంతోషంగా కావలసింది చేస్తారు. తుడిచేస్తే ఎన్నిసార్లైనా




## విండీస్ యంగ్‌స్టార్‌కు ఐపిఎల్ ఆఫర్!

**బ్రిస్బేన్:** గబ్బా వేదికగా ఆసీస్‌తోముగిసిన టెస్టులో రెండో ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్లు తీసి 27 ఏళ్ల తర్వాత ఆసీస్ గడ్డపై విండీస్‌కు విజయం అందించిన యువ కిశోర్ షెమార్‌జోసెఫ్‌కు మరోక్రేజీ ఆఫర్ వచినచంది. ఈ కరిబియన్ కుర్రాడికి ఐపిఎల్ 2024లో ఛాన్స్ వచినచంది. వచ్చేసీజన్‌లో కెఎల్ రాహుల్ సారథ్యంలోని లక్నో సూపర్‌జెయింట్స్‌కు ఆడుతున్నట్లు లక్నో జట్టు యాజమాన్యం ప్రకటించింది. ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్ స్థానంలో షెమారును తీసుకుంది. ఇందుకుగాను ఎల్‌ఎస్జీ యాజమాన్యం ఆతడికి మూడు కోట్లు చెల్లించనున్నది. షెమర్‌కు ఇదే తొలి ఐపిఎల్‌కావడం గమనార్హం. షెమర్‌ను జట్టులోకి తీసుకున్న లక్నో వుడ్‌ను ఎందుకు రీప్లేస్‌చేస్తున్నారనేదిమాత్రం చెప్పలేదు. 2022 సీజన్‌లో వుడ్‌ను ఏడు కోట్లకు కొనుగోలుచేసిన లక్నో జట్టు గత సీజన్‌లోనూ ఆతడి సేవలు కోల్పోయింది. ఏడాది ఆరంభంలో కొన్ని మానయచ్‌లు ఆడిన వుడ్ తర్వాత గాయంతో ఇంగ్లండ్‌కువెళ్లిపోయాడు. గబ్బాటెస్టులో మిచెల్‌స్టార్క్‌వేసిన యార్కర్‌కు కాలికి గాయమైనా నొప్పితోనే బౌలింగ్‌చేసి కంగారూలను పడగొట్టిన షెమర్‌ప్రస్తుతం వెస్టిండీస్‌లో ఉన్నాడు. గబ్బా మ్యాచ్ తర్వాత షెమర్‌కు ఆఫర్లు క్యూకడుతున్నాయి. ఇంటర్నేషనల్ లీగ్ టి20లో ఆతడు ఢిల్లీకి ఆడుతున్నాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోకూడా ఆతడికి ఆఫర్‌వచినచంది. వరుసలీగ్స్‌లో ఆడుతున్న షెమర్‌ఐపిఎల్‌లో ఏంమ్యాజిక్‌చేస్తాడో చూడాలి.

## సీఎస్కేతో ఎతిహాద్ ఎయిర్‌వేస్ టైఅప్




**చెన్నై:** చెన్నై సూపర్‌కింగ్స్‌కు కొత్త స్పాన్సర్‌సంస్థ వచ్చింది. ఎతిహాద్ ఎయిర్‌వేస్‌తో సీఎస్కే యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకుంది. ఈమేరకు సీఎస్కే కెప్టెన్ ఎంఎస్‌ధోనీ ఏడోనెంబరు జెర్సీని ఫ్రాంచైజీ విడుదలచేసింది. ధోనీ ఇప్పటికే తన ప్రాక్టీస్‌ప్రారంభించాడు. గత ఏడాది సీజన్ తర్వాత మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. ఐదుసార్లు సీఎస్కేను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ ముంబయి మాజీ కెప్టెన్ రోహిత్‌తో సమంగా నిలిచాడు. ఇప్పటికేధోనీ ప్రాక్టీస్‌నుప్రారంభించాడు. మరో నెలన్నరోజుల్లో ఐపిఎల్ 2024 కూడా ప్రారంభం కానున్నది. ఇప్పటికే వేలంప్రక్రియ అన్నీ ముగిసి జట్లతో ఆయా ఫ్రాంచైజీలు సన్నద్ధం అవుతున్నాయి.

# శ్రేయాస్ అయ్యర్‌ను వెంటాడుతున్న వైఫల్యాలు



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో మిగిలి ఉన్న మూడు టెస్ట్ మ్యాచ్‌లకు బిసిసిఐ 17 మంది సభునయలతోకూడిన జట్టునుప్రకటించింది. ఈ జట్టులో మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను చేర్చకపోవడం చర్చనీయాంశంగా మారింది. వైజాగ్ టెస్టు సందర్భంలో మళ్లీ తనకు వెన్నునొప్పి బాధపెడుతున్నదని సెల్కక్టర్లకు అయ్యర్‌చెప్పినట్లు వార్తలువచ్చాయి. గాయం కారణంగానే అయ్యర్‌ను సెల్కక్టర్లు పక్కనపెట్టారని వినిపించినా అది నిజయం కాదట. టెస్టుల్లో అయ్యర్ వరుస వైఫల్యాలతో విసిగిపోయిన సెల్కక్టర్లు బిసిసిఐ ఎన్నిసార్లు చెప్పినా ఆతడిలో మార్పురాకపోవడంతో ఇంగ్లతండ్‌తో మిగిలిన మూడు టెస్టులకు వేటు వేసినట్లు తెలుస్తోంది. అంతేకాక ఇదే ఫామ్ కొనసాగిస్తే ఇకపై ఇండియాకు టెస్టుల్లో ఆడటంకూడా కష్టమేనని అయ్యర్‌కు తేల్చిచెప్పినట్లు తెలిసింది. బిసిసిఐ అధికారి ఒకరు మాట్లాడుతూ ఒకవేళ అయ్యర్‌కు గాయమైతే బిసిసిఐ మెడికల్ బులిటెన్ రిలీజ్‌చేస్తుందని ఆతడి గాయంపై అప్‌డేట్ ఇస్తుందని చెప్పారు. వైఫల్యం వల్లనే అయ్యర్‌పై వేటుపడిందని ఆయన అన్నారు. ఇంగ్లండ్ టెస్టుల్లో అయ్యర్ హైదరాబాద్ మ్యాచ్‌లో ఘోరంగా విఫలం అయానయడు. గడచిన రెండుటెస్టుల్లో ఆతడి స్కోర్లు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇప్పటివరకూ భారత్ తరపున 14 టెస్టులు ఆడినన రశేయస్ 36.86 సగటుతో 811 పరుగులుసాధించాడు. ఇందులో ఒక్క సెంచరీ, ఐదు అర్ధసెంచరీలున్నాయి. గత 13 టెస్టు ఇన్నింగ్స్‌లలో అయ్యర్‌ప్రదర్శన దారుణంగా ఉంది. అయ్యర్‌కోసం సెల్కక్టర్లు అజింక్యా రహానేను డ్రాప్‌చేసి పదేపదేఛాన్స్ లిచ్చినా కెకెఆర్‌సారథి మాత్రం వాటిని వినియోగించుకోలేక పోయాడని తెలుస్తోంది.

## ఇంగ్లండ్ సిరీస్‌లోమూడు టెస్టులకు టీమిండియా



**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో మిగిలిన మూడు టెస్ట్‌మ్యాచ్‌లకు బిసిసిఐ సెల్కక్టర్లు జట్టునుప్రకటించారు. అనుకున్నట్లుగానే విరాట్‌కోహ్లీ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. గాయం కారణంగా రెండోటెస్టుకు దూరం అయిన కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజాలు జట్టులోకి వచ్చారు. సిరాజ్‌కూడా మిగిలిన టెస్టులకు వచ్చేసాడు. కొత్తగా ఆకాశ్‌దీప్ టెస్టుల్లోకి ఎంపికయ్యాడు. రజత్‌సర్ఫరాజ్‌ఖాన్ తమ స్థానాలను నిలబెట్టుకున్నారు. గాయం కారణంగా శ్రేయస్‌ను ఎంపికచేయలేదు. ఇషాన్‌కిషన్,మహ్మద్‌షమీని పరిగణనలోనికి తీసుకోలేదు. రెండో టెస్టు స్క్వాడ్‌లో ఉన్న ఆవేశ్‌ఖాన్, సౌరభ్‌కుమార్‌ను సెలెక్టర్లు పక్కనపెట్టారు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇపుడు భారత్ ఇంగ్లండ్‌లు సమంగా ఉన్నాయి. వ్యక్తిగత కారణాలతో టెస్టుసిరీస్‌కు దూరం అయిన కోహ్లీనిర్ణయాన్ని గౌరవిసానతమని బిసిసిఐ ప్రకటించింది. కెఎల్‌రాహుల్,జడేజాలపరంగా తొందరపాటు నిర్ణయాలు తీసుకోలేమని అన్నారు. మూడో టెస్టునాటికి ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే ఇద్దరిని తుదిజట్టులోఆడించే ఛాన్స్ ఉంటుందని తెలిపింది. బిసిసిఐ వైద్యబృందం నివేదికలు రావాలని చెప్పింది. మూడోటెస్ట్‌మ్యాచ్ రాజ్‌కోట్ వేదికగా 15నుంచి ప్రారంభం అవుతుంది. నాలుగో టెస్టు ఫినరబవరి 23నుంచి రాంచీలెఓ జరగుతుంది. ఐదోమ్యాచ్ మార్చి ఏడున ధర్మశాలలో మొదలవుతుంది. ఇక జట్టుపరంగాచూస్తే కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, వైస్‌గా జస్‌ప్రీత్‌బుమ్రా, యశస్వీజైస్వాల్, శుభమన్‌గిల్, కెఎల్‌రాహుల్, రజత్‌పటీదార్, సర్ఫరాజ్‌ఖాన్, ధ్రువ్ జురేల్, కెఎస్‌భరత్,రవిచంద్రన్ అశ్విన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, వాషింగ్టన్‌సుందర్, కుల్దీప్‌యాదవ్, సిరాజ్, ముకేష్‌కుమార్, ఆకాశ్‌దీప్‌లుంటారు.



## యశస్వితోనే ఇంగ్లండ్‌కు డేంజర్

### మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్

**న్యూఢిల్లీ:** భారతయువ ఓపెనర్ యశస్వీజైస్వాల్‌పై ఇంగ్లండ్ మాజీ కెప్టెన్‌మైఖేల్ వాన్‌ప్రశంసలు కురిపించాడు. భారత్‌లోజరుగుతున్న టెస్టు సిరీస్‌లో ఇంగ్లండ్‌కు జైస్వాల్‌నుంచేప్రమాదం పొంచి ఉందని అన్నాడు. గత ఏడాది ఐపిఎల్ సందర్భంగా ఆతడితో మాట్లాడిన విషయాలు గుర్తుచేసుకున్నాడు. యశస్వితో ఇంగ్లండ్‌కు సమస్య అని చెపుతాను ఆతడినినేను ముంబయిలో కలిసిన మరుసటిరోజు ఐపిఎల్‌లో సెంచరీ సాధించాడు. అద్భుతమైన ఆటగాడు. ప్రపంచంలో అత్యుత్తమ జట్టుపై ఇపుడు డబుల్ సెంచరీ సాధించాడు అని వాన్ అన్నాడు. గత ఏడాది వెస్టిండీస్ గడ్డపై అరంగేట్రమ్యాచ్‌లోసెంచరీ సాధించిన జైస్వాల్ భారత్‌లోనూ అదేజోరు కొనసాగించాడు. ఈనెల 3న జరిగిన రెండో టెస్టులో డబుల్‌సెంచరీచేసి ఈఫీట్‌సాధించిన మూడో అతిచిన్న వయసున్న భారతీయుడిగా నిలిచాడు. బానయటర్లు అందరూ విఫలం అయినా ఇంగ్లండ్ బౌలర్లను తట్టుకుని జైస్వాల్ 19 ఫోర్లు, ఏడు సిక్సర్లతో 209 పరుగులుచేసాడు. మొదటి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ 80 పరుగులుచేసిన జైస్వాల్ నాలుగు ఇన్నింగ్స్‌లోకలిపి 80 సగటుతో 321 పరుగులుసాధించాడు.

### భారత్ వేదికగా నిర్వహణకు

## ప్రత్యేక కారణాలేమీ లేవు

### విమర్శలకు చెక్‌పెట్టిన బిసిసిఐ మాజీ బాస్

**న్యూఢిల్లీ:** అండర్19 ప్రపంచకప్‌ను భారత్ వేదికగా నిర్వహించకపోవడానికిప్రత్యేక కారణాలు ఏమీ లేవని, ఇతర మెగా టోర్నీలన్నీ ఇక్కడ జరిగాయని, నాలుగేళ్లకోసారి వచ్చే సీనియర్ వరల్డ్‌కప్‌లకంటే అండర్19 కప్ జరగకపోతే నష్టమేమిటన్నది అంతుబట్టడంలేదని మాజీ బిసిసిఐచీఫ్ సౌరభ్ గంగూలీ అన్నాడు. మనదేశం కాకపోతే వేరేదేశాలకు నిర్వహించే ఛాన్స్ వస్తోందని, అపుడు క్రికెట్ విస్తరించేందుకు వీలుంటుందని, చాలా మంది ఈటోర్నీని నిర్వహించడం వల్ల బిసిసిఐకి ఆదాయం రాదనే కోణంలో విమర్శలుచేస్తున్నారని, సీనియర్‌జట్లు పాల్గొనే వరల్డ్‌కప్‌లవల్లకూడా కొన్నిసార్లు ఆదాయం ఉండదని, ఆలాగని నిర్వహించకుండా ఉండలేదని గుర్తుచేసారు. భవిష్యత్తులో తప్పకుండా అండర్19 ప్రపంచకప్ భారత్‌లోజరుగుతుందని భావిస్తున్నట్లు గంగూలీ చెప్పాడు. ప్రస్తుతం బెనోనిలో జరుగుతున్న అండర్19 ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య దక్షిణాఫ్రికాలోని బెనోని వేదికగా మ్యాచ్ జరుగుతుంది. అండర్19లో భారత్‌ఇప్పటివరకూ ఐదుసార్లు విజేతగా వచ్చింది. మహ్మద్‌కైఫ్ నాయకత్వంలో 2000వ ఎడిషన్ చాంపియన్‌గా వచ్చింది. 2008లో విరాట్‌కోహ్లీ, 2012లో ఉన్ముక్త్‌చంద్, 2018లో పృథ్వీషా, 2022లో యశ్‌ధుల్‌భారత్‌కు కప్ అందించారు. ఇపుడు డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన టీమిండియా ఫైనల్‌కు చేరింది.

# వాణిజ్యం

## యేడాదిలో 60 కంపెనీలకు రెట్టింపయిన నికరలాభాలు


### ఆర్థిక స్థిరత్వంతో 'బై' రేటింగ్ ఇచ్చిన ఈక్విటీస్

**ముంబై, ఫిబ్రవరి 10:** స్టాక్ ఎక్ఛేంజీల్లో జాబితా అయిన కనీసం 60సంస్థలు వరుసగా నాలుగు త్రైమాసికాల పాటు లాభాలను పెంచుకోగలిగాయి. మూడో త్రైమాసికంలో కూడా ఈ కంపెనీల లాభాలు ఆశాజనకంగా మెరుగయ్యాయి. విభిన్న రంగాలు అంటే ఫైనాన్స్, రైల్వేలు, ఐటి రంగాలకు చెందిన కంపెనీలు ఈజాబితాలో అధికలాభాలు పొందినవాటిలో ఉన్నాయి. దీనితో మార్కెట్‌నిపుణులు జొమాటో, టిటాఘర్ రైల్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్ల పట్ల సానుకూలంగా ఉన్నారు.డిసెంబరు త్రైమాసికం ఈ ఏడాదిలో ఈ కంపెనీలకు మంచి లాభాలను తీసుకువచ్చింది. అందువల్లనే ఈ 60 కంపెనీల లాభాలు భారీస్థాయిలో నమోదయినట్లు ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు. ఫైనాన్స్, ఆయిల్ అండ్ గ్యాస్, రైల్వేలు, ఐటి, ఫార్మా, సిమెంట్, ఫుడ్ డెలివరీ, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన షేర్లు వేగంగా పెరుగుతూ వచ్చాయి. ఈ జాబితాలో ఐసిఐసిఐబ్యాంకు మరింత దూసుకుపోతోంది. కంపెనీ నికరలాభాలు 11,052.60 కోట్లుగా నమోదయ్యాయి. ప్రైవేటురంగంలోని ఈ బ్యాంకు అంతకుముందు త్రైమాసికంలో 10,896.13కోట్లుగా నమోదుచేసింది. అదే గత ఏడాది ఇదే త్రైమాసికంలో 8792 కోట్లుగా ఆర్జించింది. జులియస్‌బేర్ ఈక్విటీరీసెర్చి కంపెనీ ఐసిఐసిఐబ్యాంకు లాభాలు ఆర్థిక పరిపుష్టి దృష్ట్యా టార్గెట్‌ప్రైస్‌ను 1240గా నిర్ణయించింది. అంతకు ముందు 1180 మాత్రమే ఉంది. బ్యాంకు నిరంతరం ఆర్థికపరిపుష్టితో కొనసాగుతున్నట్లు జులియస్ ఈక్విటీ అంచనావేసింది. ఇక బజాజ్ ఫైనాన్స్, యూనియన్ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇండియన్ బ్యాంకు, బజాజ్ హోల్డింగ్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్, ఐడిబిఐబ్యాంకు, బ్యాంక్‌ఆఫ్‌మహారాష్ట్ర, ఎల్‌అండ్‌టిఫైనాన్స్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, ఐఐఎఫ్‌ఎల్ ఫైనాన్స్, కరూర్ వైశ్యాబ్యాంకు, ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్, ఈక్విటాస్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు, ఆప్టస్ వాల్యూ హౌసింగ్‌ఫైనాన్స్ ఇండియా సంస్థలు నికరలాభాల్లో పెరుగుదలను నమోదుచేసాయి. ఇవన్నీ కూడా గత నాలుగు త్రైమాసికాలుగా లాభాల్లోనే కొనసాగుతున్నాయి. ఫైవ్‌స్టార్ బిజినెస్ ఫైనాన్స్ మూడో త్రైమాసికంలో నిర్వహణ పనితీరు ఆరోగ్యకరంగా ఉంది. ఇతర కంపెనీలతో పోలిస్తే కంపెనీ ఆర్థికస్థిరత్వంతో ఉందని, రిటర్నుల తీరు కూడా మరింతగా మెరుగుపడిందని సిస్టెమాటిక్స్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ అంచనావేసింది. ఫైవ్‌స్టార్ బిజినెస్ సుమారుగా 44శాతం వార్షికవృద్ధిని నమోదుచేస్తూ నికరలాభం 216.76కోట్లు ఆర్జించింది. అలాగే ఎల్‌అండ్‌టి మైండ్‌ట్రీ కూడా స్థిరమైన వృద్ధితో ఉంది. రెల్‌అండ్‌టి టెక్నాలజీ సర్వీసెస్, కెపిఐటి టెక్నాలజీస్‌కు సమాంతరంగా వృద్ధి నమోదుచేస్తోంది. నికర లాభాలు 1168.90కోట్లుగా మూడవత్రైమాసికంలో ఆర్జించింది. ఇక హెల్త్ కేర్ రంగంలో లూపిన్, ఫైనాన్స్ పరంగా ఐఐఎఫ్‌ఎల్‌ఫైనాన్స్, జెకెసిమెంట్, బిర్లా సాఫ్ట్, పిసిబిఎల్, జొమాటో, స్పందనస్ఫూర్తి ఫైనాన్షియల్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, హిమాద్రి స్పెషాలిటీ కెమికల్, ఎలెకాన్ ఇంజినీరింగ్‌కంపెనీ, కంప్యూటర్ ఏజ్‌మేనేజ్‌మెంట్ సేవలు, యాక్షన్ కన్‌స్ట్రక్షన్‌ఎక్విప్‌మెంట్‌కంపెనీ, సిఎంఎస్ ఇన్ఫోసిస్టమ్స్, వంటివి చెప్పుకోదగిన వృద్ధితో పని చేస్తున్నాయి.



## చిప్‌ల కోసం 7 లక్షల కోట్ల నిధుల వేట

**వాషింగ్టన్, ఫిబ్రవరి 10:** గ్లోబల్ సెమీ కండక్టర్ పరిశ్రమను పునర్నిర్మించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ సామ్ ఆల్ట్‌మాన్ లక్షల కోట్ల డాలర్ల నిధులను సేకరించే పనిలో ఉన్నారు. దీని కోసం తాజాగా యుఎఇ ప్రభుత్వం, ఇతర పెట్టుబడిదారులతో చర్చలు జరిపినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తుంది. దీనికి ప్రధానంగా చిప్‌ల కొరత ఎక్కువగా ఉంది. చాట్‌జిపిటి వంటి పెద్ద భాషా మోడల్‌లకు శక్తినిచ్చే ఖరీదైన కంప్యూటర్ చిప్‌ల తయారీకి ఓపెన్‌ఏఐ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే చిప్‌ల కొరత వల్ల చాలా దేశాల్లో కంపెనీలు తమ ఉత్పత్తులను నెమ్మదిగా డెలివరీ చేస్తున్నాయి. ఏఐ వినియోగం మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ వేగవంతమైన చిప్‌ల తయారీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాళ్లలో చిప్‌ల కొరత ముఖ్యమైనది. అందుకే ఈ సమస్యను పరిష్కరించడానికి ఓపెన్‌ఏఐ చీఫ్ కొత్త ప్రాజెక్ట్‌ను చేపట్టాలని చూస్తున్నారు. నివేదికల ప్రకారం, ఈ ప్రాజెక్ట్ అంచనా వ్యయం దాదాపు 7 లక్షల కోట్ల డాలర్ల వరకు ఉండవచ్చు. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద కంపెనీలు ఆపిల్, మైక్రోసాఫ్ట్ మార్కెట్ విలువ కంటే దాదాపు లక్షల కోట్ల డాలర్లు ఎక్కువ. ప్రపంచ చిప్ పరిశ్రమలో ప్రస్తుతం తైవాన్ సెమీకండక్టర్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, యుఎస్-ఆధారిత నివేదియాతో సహా కొన్ని సంస్థలు సెమీకండక్టర్ తయారీలో ప్రధానంగా ఉన్నాయి. ఆల్ట్‌మాన్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన సీనియర్ ప్రభుత్వ అధికారులతో పాటు సాఫ్ట్‌బ్యాంకు చీఫ్ ఎగ్జిక్యూటివ్ మసయోషి సన్, టిఎస్‌ఎంసి ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడైంది. ఒకవేళ అతని చర్చలు ఫలించి ఆయన ప్రాజెక్ట్ కోసం నిధులు సమకూరినట్లయితే సెమీకండక్టర్ పరిశ్రమ తిరిగి పుంజుకునే అవకాశం ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు.



## ఎంఆర్‌ఎఫ్ లాభం 191శాతం జంప్





**ముంబై, ఫిబ్రవరి 10:** చెన్నై ప్రధాన కేంద్రంగా ఉన్నటువంటి ప్రముఖ టైర్ల తయారీ కంపెనీ ఎంఆర్‌ఎఫ్ లిమిటెడ్ తన ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. కంపెనీ అక్టోబర్-డిసెంబరు 2023 త్రైమాసికంలో పన్ను తర్వాత లాభం రూ.509.71 కోట్లుగా ఉందని పేర్కొంది. ఇది గత యేడాది ఇదే త్రైమాసికంలో రూ.174.83 కోట్ల లాభాన్ని నమోదు చేయగా, ప్రస్తుతం ఇది 191 శాతంత పెరగడం విశేషం. అలాగే సమీక్ష కాలంలో కార్యకలాపాల ద్వారా మొత్తం ఆదాయం రూ.6,240.08 కోట్లకు పెరగ్గా, ఇది గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ.5,715.91 కోట్లకు చేరుకుంది. సమావేశమైన కంపెనీ డైరెక్టర్ల బోర్డు మార్చి 31, 2024తో ముగిసే ఆర్థిక సంవత్సరానికి ఈక్విటీ షేర్‌కు రూ.3 చొప్పున రెండవ మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. రికార్డు తేదీని ఫిబ్రవరి 21, 2024గా నిర్ణయించారు. డివిడెండ్ చెల్లింపు మార్చి4, 2024 లేదా ఆ తర్వాత ఉంటుంది.

## భారీగా క్షీణించిన విప్రో మార్జిన్స్..

### వందలాది మందికి లేఆఫ్స్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయ టెక్ ఇండస్ట్రీలో మరోసారి కలవరం మొదలైంది. విదేశాల్లోని క్లయింట్స్ ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తుండడం మన కంపెనీల వృద్ధికి విఘాతంగా మారింది. దీంతో మార్జిన్స్ పెంచుకునేందుకు ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించక తప్పని పరిస్థితి ఏర్పడింది. తాజాగా ప్రముఖ దిగ్గజ ప్లేయర్ విప్రో సిబ్బందికి ఉద్వాసన పలికేదిశగా అడుగులు వేస్తోంది. దాదాపు 245 బిలి యన్ డాలర్ల విలువైన భారతీయ ఐటి పరి శ్రమలో తొలగింపుల సీజన్ ప్రారంభమైనట్లు కొన్ని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఐటి మేజర్ విప్రో వందలాదిమంది ఉద్యోగులను ఇంటికి పంపించాలని చూస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్జిన్‌లను మెరుగుపరుచుకోవాలని చూస్తున్నందున ఆన్‌సైట్‌లో పనిచేస్తున్న మిడ్-లెవల్ సిబ్బందిపై ఈ నిర్ణయం ప్రభావం ఎక్కువగా ఉండనున్నట్లు తెలిసింది. విశ్లేషణల ప్రకారం విప్రో ఆఫ్‌షోర్, ఆన్‌సైట్ నిష్పత్తి దాదాపు 80:20గా ఉంది. ఆదాయం విషయానికి వస్తే విభజన 55:45గా చెప్పుకోవచ్చు. స్థానిక ఉద్యోగులతో పోలిస్తే ఆన్‌సైట్ సిబ్బంది జీతం ఖర్చులు గణనీయంగా ఎక్కువగా ఉంటాయి. తద్వారా వారిని తొలగించి ఖర్చులు మిగుల్చుకోవాలని ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మారుతున్న మార్కెట్ వాతావరణానికి అనుగుణంగా తమ వ్యాపారాన్ని, ప్రతిభను సమం చేస్తున్నట్లు కంపెనీ తెలిపింది. దేశంలోని నాలుగు అతి పెద్ద ఐటి సంస్థల్లో విప్రో అతి తక్కువ మార్జిన్‌ను కలిగి ఉంది. డిసెంబర్ త్రైమాసికంలో కేవలం ఇది 16శాతంగా నమోదైంది. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్ కంటే తక్కువగా ఉంది. గతేడాదిగా డిమాండ్ తగ్గుముఖం పట్టడంతో ఐటి కంపెనీలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. ఇదే ధోరణి కొనసాగితే ఖర్చులను మేనేజ్‌చేసేందుకు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. పలు ఉద్యోగాలను ఏఐ భర్తీ చేసే ప్రమాదం కూడా ఉంది. 2024 మొదటి 9 నెలల్లో భారత దేశంలోని టాప్ 4 కంపెనీలు దాదాపు 50,875 మంది సిబ్బందిని తొలగించాయి.




## 12 నుంచి గోల్డ్ బాండ్స్..



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10:** దేశీయంగా ఎంతో ఆదరణ చూరగొన్న పసిడి బాండ్లు మరోసారి సబ్‌స్క్రిప్షన్‌కు రానున్నాయి. ఫిబ్రవరి 12 సోమవారం నుంచి 16వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సబ్‌స్క్రిప్షన్ అందుబాటులో ఉంటుంది. ఒక్కో గ్రాము ధరను రూ.6,263గా ఆర్‌బిఐ నిర్ణయించింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో వస్తున్న నాలుగో సిరీస్ ఇది. ఈయేడాది జూన్, సెప్టెంబర్, డిసెంబర్‌లో మూడు విడతలుగా బాండ్లను విడుదల చేశారు. ఆన్‌లైన్‌లో కొనుగోలు చేసే వారికి గ్రాముకు రూ.50 డిస్కౌంట్ ఇస్తారు. అంటే ఒక్కో గ్రాము రూ.6,213కే లభిస్తుంది. దేశంలో బంగారం కొనుగోళ్లను తగ్గించాలన్న ఉద్దేశంతో 2015నవంబర్‌లో ఈపథకాన్ని తీసుకొచ్చారు. సబ్‌స్క్రిప్షన్ ముందు వారం చివరి మూడు పనిదినాల్లో 999 స్వచ్ఛత కలిగిన బంగారా నికి ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ నిర్ణయించిన సగటు ధర ఆధారంగా గ్రామురేటును నిర్ణయిస్తారు. కనీసం ఒకగ్రాము ఒకయూనిట్ కింద కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో వ్యక్తులు, హిందూ అవిభాజ్య కుటుం బాలు గరిష్టంగా 4 కేజీల వరకు కొనుగోలు చేయొచ్చు. ట్రస్టులైతే 20కేజీల వరకు కొనొచ్చు. ఈ బాండ్ పీరియడ్ 8 యేళ్లు. గడువు ముగిశాక అప్పటి ధరను చెల్లిస్తారు. ఐదేళ్ల తర్వాత కావాలంటే వైదొలగవచ్చు. భౌతికబంగారం కొనుగోలుకు ఉన్న కెవైసి నిబంధనలే దీనికీ వర్తిస్తాయి. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంకులు, పోస్టాఫీసు, స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, క్లియరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, గుర్తింపుపొందిన స్టాక్ ఎక్ఛేంజీల ద్వారా ఎస్‌జిబి కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. దీనిపైవడ్డీ ఇష్యూతేదీ నుంచి ప్రారంభమవుతుంది. బాండ్ నామమాత్రపు విలువపైసంవత్సరానికి 2.50శాతం ఫిక్స్‌డ్ రేటుతో అర్ధ సంవత్సరానికి ఒకసారి వడ్డీ చెల్లిస్తారు. బాండ్ల కాలవ్యవధి 8 యేళ్లు.

## ఇపిఎఫ్‌ఒ వడ్డీరేటు 8.25శాతం

**ముంబై, ఫిబ్రవరి 10:** దేశవ్యాప్తంగాప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లోని ఉద్యోగుల భద్రత కోసం నిర్దేశించబడిన ఇపిఎఫ్ చందాదారులకు ట్రస్ట్ గుడ్‌న్యూస్ అందించింది. ఈక్రమంలో 2023-24ఆర్థిక సంవత్సరానికి ప్రకటించబడిన వడ్డీరేట్లను ఇప్పుడు గమనిద్దాం. ఉద్యోగుల భవిష్య నిది సంస్థ ప్రతి యేటా మాదిరిగానే ఈ సారి కూడా తన వడ్డీరేట్లను ప్రకటించింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగులు దాచుకుంటున్న మొత్తంపై 8.25శాతం వడ్డీని చెల్లించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించిన వివరాలను శనివారం ప్రకటించింది. మార్చి 2023లో ఇపిఎఫ్‌ఒ అంతకుముందు ఉన్న వడ్డీరేటు 8.10 శాతం నుంచి స్వల్పంగా 8.15 శాతానికి పెంచిన విషయం విదితమే. వాస్తవానికి మార్చి 2022లో ఇపిఎఫ్‌ఒ 2021-22కి పిఎఫ్ చందాదారులు దాచుకునే డబ్బుపై వడ్డీని 2020-21లో 8.5శాతం నుంచి ఆరుకోట్ల మంది సబ్‌స్క్రైబర్‌ల కోసం నాలుగు దశాబ్దాల కనిష్టమైన 8.1శాతానికి తగ్గించడం గతంలో చాలా మందిని నిరుత్సాహానికి గురి చేసింది. వాస్తవానికి 1977-78లో 8శాతంగా ఉన్న వడ్డీరేటు తర్వాత అతి తక్కువ రేటు మోడీ ప్రభుత్వ హయాంలో ప్రకటించబడింది. తాజా వడ్డీరేట్లలో మార్పులను ప్రకటించిన 6 నెలల తర్వాత రానున్న కాలంలో 6 కోట్ల మంది లబ్ధిదారుల ఖాతాల్లోకి ఈ సొమ్ము జమకానుంది. మార్చి 2020లో ఇపిఎఫ్‌ఒ ప్రావిడెంట్ ఫండ్ డిపాజిట్లపై వడ్డీరేటును 2018-19కి అందించిన 8.65 శాతం నుంచి 2019-20కి యేడేళ్ల కనిష్ట స్థాయి 8.5 శాతానికి తగ్గించిన విషయం విదితమే.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.